25-4Pg1exHMNWJQE.qxd:25-4Pg1exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-4-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 84 పేజీలు: 16 వెల: 6.50

వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు 2లో

సమయం మించిపోతోంది: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు 5లో

మహిళా బిల్లుపై 'ప్రత్యేక అసెంబ్లీ'



మరో పది రోజుల్లో మూడు రోజుల పాటు సమావేశాల నిర్వహణ

కాంగ్రెస్ కూటమి విధానాలను ఎండగడతాం

విజయవాడ, విశాఖ, తిరుపతిలో బహిరంగసభలు, 'స్త్రీశక్తి' సదస్సులు

పల్లా, మాధవ్, నాదెండ్లతో కమిటీ: ఎన్డీయే పక్షాలతో విసిలో సిఎం చంద్రబాబు

విజయవాడ,ఏప్రిల్ 24,ప్రభాతవార్తప్రతినిధి: మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇండి కూటమి పక్షాల తీరును ప్రజలకు పూర్తి స్థాయిలో అవగతమయ్యే రీతిలో అన్ని విధాలుగా కార్యచరణను చేపట్టాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.ఇందుకు అనుగుణంగా వచ్చే 10రోజుల్లో అసెంబ్లీని దాదాపు 3రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశపరచాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇదే క్రమంలో విశాఖ-విజయవాడ-తిరుపతి బహిరంగ సభల నిర్వహణతో పాటు నియోజకవర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలు సమావేశాలు నిర్వహించి మహిళల్ని చైతన్య పరిచే కార్యక్రమాల పై కార్యాచరణకు త్రిసభ్య కమిటీని నియమించారు. విస్తృత ప్రచారం అవసరం: కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలతో టెలికాన్ఫెరెన్సు నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మహిళా రిజర్వేషన్ బిల్లుపై స్పష్టమైన రాజకీయ దిశా నిర్దేశం ఇచ్చారు. పార్లమెంట్‌లో ఈ బిల్లును అడ్డుకున్న ఇండి కూటమి పక్షాల వైఖరిని ప్రజల ముందుంచాలని ఆయన సూచించారు. మహిళలకు జరిగిన అన్యాయాన్ని ప్రతి ఇంటికి చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని నేతలను ఆదేశించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్‌లు చర్చల్లో పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాలతో పాటు త్వరలో 3 ప్రాంతాల్లో సభలు నిర్వహించాలని సీఎం అన్నారు.విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో కూటమి పక్షాల ఆధ్వర్యంలో బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని చంద్రబాబు విమర్శించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేశారని గుర్తుచేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు మాధవ్, జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్ లతో కమిటీ ఏర్పాటు చేశారు. మహిళా హక్కుల విషయంలో ఎన్డీఏ కట్టుబాటును పునరుద్ఘాటించిన చంద్రబాబు, కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పార్టీలు అడ్డంకులు సృష్టించాయని విమర్శించారు. 1996 నుంచి మహిళా బిల్లును నిలిపివేస్తూ వచ్చిన ధోరణిని ప్రజలకు వివరించాలని కోరారు. ప్రధాని మోదీ నాయకత్వంలో వచ్చిన చట్టాన్ని కూడా అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. డీలిమిటేషన్ పేరుతో తప్పుదారి పట్టించే ప్రయత్నాలను బహిర్గతం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి గ్రామ స్థాయి వరకు నిరసనలతో రాజకీయ వేడి పెంచాలని సీఎం పిలుపునిచ్చారు" స్త్రీ శక్తి" పేరుతో ప్రత్యేక సదస్సులు నిర్వహించి మహి ళల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. >>2



శుక్రవారం సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎపి మంత్రుల బృందం

ప్రజల్లో విశ్వసనీయత పెంచే సమగ్ర అభివృద్ధి బాట

సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై రాష్ట్ర మంత్రుల బృందం అధ్యయనం

పిఎంఒ మాజీ మంత్రి లిమ్ స్వీసేతో భేటీ

విజయవాడ,ఏప్రిల్ 24,ప్రభాతవార్తప్రతినిధి: సింగపూర్ ప్రభుత్వం ఆధునిక ప్రజాస్వామ్యంలో అవలంబిస్తున్న అభివృద్ధి, పారిశ్రామిక, సాంకేతిక, పర్యావరణ అనుకూల విధానాలను మంత్రుల బృందం అధ్యయనం చేస్తోంది. సింగపూర్‌లో మంత్రుల బృందం 4వ రోజు పర్యటన కొనసాగుతోంది. సింగపూర్ ప్రభుత్వం ఆధునిక ప్రజాస్వామ్యంలో అవలంబిస్తున్న అభివృద్ధి, పారిశ్రామిక, సాంకేతిక, పర్యావరణ అనుకూల విధానాలను మంత్రుల బృందం అధ్యయనం చేస్తోంది. సింగపూర్ లోని పరిస్థితులపై సింగపూర్ పీఎంవో మాజీ మంత్రి మిస్టర్ లిమ్ స్వీసే మంత్రులకు సమగ్రంగా వివరించారు.దేశ ప్రయోజనాలే కాకుండా, సమాజంలోని >>2

టిఎంసి గూండాలకు బెంగాల్‌లో చోటివ్వం 5లో

రెండోదశ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

హుగ్లీ నదిలో ప్రధాని మోడీ హుషారుగా పడవ షికారు 2లో

మార్నింగ్ వాకర్లతో ముచ్చట్లు.. ప్రకృతి అందాలు కెమెరాలోకి

'ఆప్'కు భారీ షాక్

రాఘవ్ ఛద్దా, మరో ఆరుగురు ఎంపీలు గుడ్‌బై

బిజెపిలో చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఆప్ రాజ్యసభ సభ్యుడు రాఘవ్‌ఛద్దా పార్టీకి రాజీనామాచేసారు. పార్టీ నాయకత్వంతో నెలకొన్న విభేదాలు, పార్లమెంటులో తనను మాట్లాడనీయకుండా అణగదొక్కిన వైఖరి వంటి వాటితో నొచ్చుకున్న రాఘవ్ పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాకుండా తనతోపాటు మరో ఆరుగురు ఎంపిలతో కలిసి బిజెపిలో చేరేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపి ఆప్‌హైకమాండ్‌కు భారీ షాక్ ఇచ్చారు. ఈమేరకు మీడియా మీట్ నిర్వహించి వివరాలు చెప్పారు. వెనువెంటనే ఏడుగురు సభ్యులతోకూడిన లేఖను బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సింహ్‌కు ఇచ్చి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. అలాగే పార్టీకి రాజీనామా లేఖలు, >>2

గ్రామసభలకు పూర్వవైభవం

రాష్ట్రంలో కొత్త దిశలో సాగుతున్న పంచాయతీరాజ్

పల్లెపండుగ విజయవంతం: డిసిఎం పవన్

విజయవాడ,ఏప్రిల్ 24,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ నూతన దిశగా ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు. గ్రామ స్వరాజ్యం దిశగా ఏపీ వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు.స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగుతోందన్నారు. గ్రామ సభలకు పూర్వవైభవం వచ్చిందని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ సమన్వయంతో గ్రామ సభలు, పల్లె పండుగ 1.0 2.0 విజయవంతం అయ్యాయని అన్నారు.స్వచ్ఛ రథాలు, ఎస్ఎల్ఆర్ఎమ్‌కార్యక్రమాలు, మ్యాజిక్ డ్రైన్స్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ గ్రామ స్వరాజ్యం యాత్రలో భాగస్వాములైన ప్రజలకు, సర్పంచ్‌లకు, వార్డ్ సభ్యులకు, పంచాయతీరాజ్ అధికార యంత్రాంగానికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.గత ఏడాది ఒకే రోజు 13,326 గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్‌శాఖ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ రికార్డు అందుకుంది. ఈ సమావేశాల ద్వారా రూ. 4,500కోట్ల ఉపాధి హామీ పనుల ప్రణాళికకు రూపకల్పన చేశారు. గ్రామీణప్రజల భాగస్వామ్యంతో పల్లెల అభివృద్ధి దశగా అడుగులు వేశారు.ఉద్యోగులకు పదోన్నతుల ఉత్సాహం స్తబ్దతతో కూడిన పాలనా వ్యవస్థలో ఉత్సాహాన్ని నింపేందుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల ప్రక్రియను చేపట్టారు. సుమారు 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. అత్యంత పారదర్శకతతో చేపట్టిన ఆ ఘట్టం రాష్ట్ర పంచాయతీరాజ్ చరిత్రలో మరపురాని ఘట్టంగా మన్ననలు అందుకుంది. ఈ పదోన్నతులు పొందిన వారిలో పీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఎంపీడీఓలు, డీడీఓలు, జెడ్పీ సీఈవోలు ఉన్నారు. దీని ద్వారా ఉద్యోగస్తులు నిర్లిప్తత వీడి సమర్థవంతంగా విధులు నిర్వహించేలా చేశారు.మౌలిక వసతులు, గ్రామీణ అనుసంధానం, గిరి శిఖర గ్రామాలకు బాటలు వేసిన 'అడవి తల్లి బాట',పల్లెపండుగ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల పండుగ జరిగింది. రూ. 3,853 కోట్లు వెచ్చించి 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 1,331 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించారు. రూ. 1,005 కోట్లు వెచ్చించి 625 గిరిజన ఆవాసాలను కలుపుతూ 1,049 కిలోమీటర్ల రహదారులు నిర్మిస్తున్నారు. రోడ్లు రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలు సులభతరంగా >>2

శుక్రవారం వీడ్కోలు సభలో మాట్లాడుతున్న పదవీ విరమణ చేసిన ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్. చిత్రంలో కొత్త సిజె లీసాగిల్ ఉన్నారు.

న్యాయసేవలో మేటి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

వీడ్కోలు సభలో ప్రశంసించిన కొత్త సిజె లీసా గిల్

హైకోర్టు సిజెగా లీసా గిల్ నేడు బాధ్యతలు

విజయవాడ, ఏప్రిల్ 24,ప్రభాతవార్తప్రతినిధి: న్యాయ సేవలో చిరస్మరణీయ సేవాస్ఫూర్తికి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆదర్శంగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తిగా నియమితులై శనివారం బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లిసా గిల్ ప్రసంశించారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం హైకోర్టు మొదటికోర్టు హాల్లో ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లిసా గిల్ మాట్లాడుతూ ప్రతిభావంతమైన న్యాయవేత్తగా, దూరదృష్టి కలిగిన పరిపాలకుడిగా,వినయం మరియు మానవీయ విలువల ప్రతిరూపంగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నిలిచారని కొనియాడారు.వారి సేవలు ఆంధ్రప్రదేశ్ న్యాయ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని ప్రశంసించారు. 1964 ఏప్రిల్ 25న జన్మించిన జస్టిస్ ఠాకూర్ 1989లో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. న్యాయరంగంలో విశేష ప్రతిభకనబరిచి 2011లో సీనియర్ అడ్వకేట్ హోదా >>2

నేడు ముంబయికి సిఎం

ఎకనమిక్ టైమ్స్ అవార్డు స్వీకరించనున్న చంద్రబాబు

పెట్టుబడుల ఆకర్షణలో ఎపికి ప్రశంసలు 2లో

మద్యం కేసు నిందితుల ఇళ్లల్లో

ఇడి సోదాలు

తిరుపతిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటి వద్ద ఇడి అధికారులు

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్ కేశిరెడ్డి, గోవిందప్ప, కృష్ణమోహన్, ధనుంజయరెడ్డి ఇళ్లలో విస్తృతంగా తనిఖీలు

హైదరాబాద్, విజయవాడ, తిరుపతిలో రోజంతా సోదాలు

విజయవాడ,ఏప్రిల్ 24, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ మద్యం కేసు నిందితుల ఇళ్లల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, కృష్ణ మోహన్, ధనుంజయరెడ్డి ఇళ్లల్లో శుక్రవారం ఉదయం నుంచి సోదాలు సిట్ నివేదిక ఆధారంగా హైదరాబాద్, తిరుపతి, విజయవాడల్లోనూ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. మద్యం ద్వారా వచ్చిన ముడుపులను షెల్ కంపెనీలకు మళ్లించి లబ్ధి పొందినట్లు ఈడీ గుర్తించింది. దాదాపు రూ.1000 కోట్ల మేర ముడుపులు అందినట్లు గతంలో చేసిన దర్యాప్తుల్లో ఈడీ ప్రాథమికంగా గుర్తించింది. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న మద్యం కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. మద్యం కేసు నిందితులకు సంబంధించిన వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు జరుపుతోంది. హైదరాబాద్, తిరుపతి, విజయవాడలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. సుమారు రూ. 3,500 కోట్ల వరకు ప్రజాధనం పక్కదారి పట్టినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ నిర్ధారించింది. సిట్ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఈడీ మరికొన్ని కీలక విషయాలను గుర్తించింది. మద్యం కుంభకోణంలోని నిధులను షెల్ కంపెనీల ద్వారా మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు సంచలన విషయాలను బయటపెట్టింది. నిందితులు నెలకు సగటున వంద కోట్ల రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్ప డినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు కీలక సమాచారం.ఈ క్రమంలో మరింత >>2

పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల జిల్లాలు

మలేరియా రహితం

2024-25 నుంచి రాష్ట్రంలో జ్వరాల కేసులు తగ్గుముఖం

క్రిమిసంహారక మందుల పిచికారీకి రూ.10కోట్లు

2030 నాటికి కేసులు మరింతగా తగ్గిస్తాం: మంత్రి సత్యకుమార్

విజయవాడ,ఏప్రిల్ 24, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో మలేరియా జ్వరాల నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా బాపట్ల, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాలను మలేరియా రహిత జిల్లాలుగా ప్రకటించేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపబోతున్నామని ప్రకటించారు. 2024- 25 నుంచి మలేరియా జ్వరాల కేసులు రాష్ట్రంలో తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు. 2024- 25లో 7,871 మలేరియ కేసులు రాగా, 202526లో 7,199 కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు (16 వారాలు) 899 కేసులు నమోదైనట్లు చెప్పారు. కిందటేడాది ఇదే సమయంలో 1,783 కేసులు వచ్చాయన్నారు. 2030 నాటికి మలేరియా కేసులు గణనీయంగా తగ్గించేందుకు పకడ్బందీగా రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా చర్యలు చేడుతున్నామని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం (శనివారంఏప్రిల్ 25) పురస్కరించుకుని మంత్రి నేడొక ప్రకటన జారీచేశారు రాబోయే వర్షాలు దృష్టిలో ఉంచుకుని ఖిఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేఖి కార్యక్రమాన్ని చేబట్టబోతున్నామని మంత్రి తెలిపారు. ఇళ్లల్లోని గోడలు, పైకప్పు భాగంలో క్రిమి సంహార క మందును స్ప్రే చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వీలవుతుందని వెల్లడించారు. క్రిమిసంహారక మందు కొనుగోలు, పిచికారీ, ఇతర ఖర్చుల కింద కలిపి ఏడాదికి రూ.10 కోట్ల వరకు వ్యయం చేస్తున్నామని తెలిపారు. మలేరియా జ్వరాల కేసులు అధికంగా ఉండే ముఖ్యంగా గిరిజన ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం జిల్లాల్లో స్ప్రే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సదరు ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా స్ప్రే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం >>2

25-4pg2exHMNWJQE.qxd:25-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:29 AM Page 1

శుక్రవారం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాల సమీక్షలో సిఎం చంద్రబాబు

365 రోజులూ పంటలే

50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగుకు ప్లాన్ : సిఎం చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో 365 రోజులు పంటలు పండించేలా కార్యచరణ చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు వివిధ రకాల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా... రైతులకు భద్రత, అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటల్ని సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఏది లాభదాయకమో దాని గురించి వివరించి చెప్పాలని సీఎం అన్నారు. అలాగే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రైతులు ప్రకృతి సాగు కింద చేసే ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విక్రయించేలా చర్యలు చేపట్టాలని, దీంతో ఆయా ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని అధికారులతో సీఎం చెప్పారు. రాష్ట్రంలో గతేడాది రబీలో హెక్టారుకు యూరియా వినియోగం తగ్గడం శుభపరిణామమని అన్నారు. రైతు బజార్ల నుంచి డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని, దీని కోసం ఏదైనా ఏజెన్సీ సేవలు వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా చేసేందుకు క్లస్టర్ల వారీగా అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రపంచంలోనే తొలిసారిగా కోకో పంటకు సంబంధించి కోకో సిటీ ఏర్పాటు చేస్తున్నామని... కోకో సిటీ ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు.

గ్రామసభలకు పూర్వవైభవం

>> మారాయి. ఎన్నో గిరిజన గ్రామాలు డోలీ రహితంగా మారాయి.వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ సంకల్పం గ్రామీణ పారిశుధ్య నిర్వహణలో మ్యాజిక్ డ్రెయిన్స్, స్వచ్ఛ రథాల ద్వారా విప్లవాత్మక అడుగులు వేశారు. ఈ రెండు వినూత్న కార్యక్రమాలు గ్రామాల్లో పారిశుధ్యాన్ని మరోస్థాయికి తీసుకువెళ్లాయి. మురుగును మాయం చేసి, భూగర్భ జలాలను పెంపొందించే మ్యాజిక్ డ్రెయిన్ల ద్వారా సాధారణ సిమెంటు డ్రెయిన్లతో పోలిస్తే సుమారు 80 శాతం ఖర్చు ఆదా అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న 625 స్వచ్ఛ రథాలు పొడి చెత్త సేకరణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పిచడంతో పాటు ఆదాయాన్ని అందిస్తోందని పవన్ తెలిపారు.

మద్యం కేసు నిందితుల ఇళ్లల్లో ఇడి సోదాలు

>> లోతుగా దర్యాప్తు జరిపేందుకు ఈడీ సిద్ధమైంది. మద్యం కేసులో కీలక నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో మరోసారి సోదాలు చేపట్టింది. అక్రమంగా సంపాదించిన ముడుపులను నిందితులు కేవలం ఏపీకే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా విస్తరించారు. అక్రమ నగదును వైట్ మనీగా మార్చడానికి హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రధాన అడ్డాగా మార్చుకున్నారుఓల్విస్,అరోయోఖి, ఈజీలోడ్‌వంటి డమ్మీ సంస్థల పేరిట నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి నిధులను మళ్లించారు. తమిళనాడులోని జువెలరీ సంస్థల ద్వారా నగదును బంగారం రూపంలోకి మార్చి భద్రపరిచినట్లు ఈడీ గుర్తించింది. సిట్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి మనీలాండరింగ్ కింద గత ఏడాది ఏప్రిల్ మే నెలల్లో కేసు నమోదు చేసింది. జులై నెలలో సిట్ ప్రాథమిక ఛార్జిషీటు దాఖలు చేసిన దాని ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేసింది.

కీలక నిందితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఏపీ, తెలంగాణ, దిల్లీ సహా ఎనిమిది రాష్ట్రాల్లో గత ఏడాది సెప్టెంబరులో ఈడీ ఏకకాలంలో సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకుంది. ఈ ఏడాది జనవరిలో ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుజయరెడ్డి, కృష్ణమోహనరెడ్డి,

బాలాజీ గోవిందప్ప ఇళ్లల్లో ఈడీ సోదాలు జరిపింది. మార్చి నెలలో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు చెందిన 441 కోట్ల రూపాయల మొత్తాన్ని జప్తు చేసింది. మద్యం కేసులో ఏ1 రాజ్ కేసిరెడ్డి ఒక్కరికే చెందిన 270 కోట్ల రూపాయల ఆస్తులు జప్తు అయ్యాయి. ఇందులో షాబాద్, జనగామ ప్రాంతాల్లోని రూ..184 కోట్ల విలువైన భూములు ఉన్నాయి.

సమగ్ర అభివృద్ధి బాట

>> ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సాగే సమష్టి ప్రయాణ పరిణామం, ప్రజలు, ప్రభుత్వ ,ప్రైవేట్ రంగాలు సమన్వయంతో పనిచేయడం, దీర్ఘకాలిక అభివృద్ధి, నిజాయితీ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను నిర్మించడం, నియోజకవర్గ స్థాయిలో స్పందన, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, స్థానిక సమస్యలను త్వరగా గుర్తించి, పరిష్కరించే వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాల పై చర్చించారు. సింగపూర్ అవలంబిస్తున్న విధానాలు రాష్ట్రంలో అమలులో సాధ్యసాధ్యాలపై మంత్రులు అధ్యయనం చేస్తున్నారు. పరిశీలించారు. డిజిటల్ గవర్నెన్స్, సింగిల్ విండో సేవలు, పారదర్శక పాలనపై ప్రత్యేక సెషన్లు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు సింగపూర్‌తరహా ఫిర్యాదుల పరిష్కార మెకానిజంపై దృష్టి సారించారు. పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్‌లో పీపీపీ మోడల్ అమలుపై మంత్రులు చర్చించారు. ఈ శిక్షణలో సింగపూర్ స్మార్ట్ నేషన్ విధానం, హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు పనితీరు, ప్రజా రవాణా వ్యవస్థ, వ్యర్థాల నిర్వహణ మోడల్స్‌ను మంత్రులు ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, బి.సి. జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్‌లు పాల్గొన్నారు.ఇప్పటికే మంత్రులు సింగపూర్‌లో కీలక ప్రాజెక్టులు జురాంగ్ ఐలాండ్ , వన్‌నార్త్ , చంగీ బిజినెస్ పార్క్, పుంగోల్ డిజిటల్ డిస్ట్రిక్ట్ వంటి భారీ ప్రాజెక్టుల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన జేటీసీ కార్పొరేషన్ పనితీరు, కార్యకలాపాలను అక్కడి అధికారులు వివరించారు. ఏపీలో సైతం ఈ తరహాలో పారిశ్రామిక వాడల అభివృద్ధి, స్మార్ట్ ఎస్టేట్‌ల నిర్మాణం, గ్రీన్ ప్రాజెక్టులను అమలు చేయడం వంటి అంశాలపై మంత్రులు అధ్యయనం చేశారు.

హుగ్లీ నదిలో ప్రధాని మోడీ పడవ షికారు!

కోల్‌కత్తా, ఏప్రిల్ 24: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ఉదయం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో పడవ ప్రయాణం చేశారు. పడవ నడిపేవారితో, మార్నింగ్ వాక్ చేసే వారితో ఆయన కాసేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. హుగ్లీ నదిలో బోట్ రైడ్ చేసిన మోడీ, కెమెరా చేతబట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతిలో ముడిపడి ఉందని మోడీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకువెళ్తున్నాయని పేర్కొన్నారు. ఉదయం కొద్దిసేపు హుగ్లీ నది తీరంలో గడిపినట్లు పేర్కొన్నారు. పడవ నడిపే వారితో, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని మోదీ ప్రశంసించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తమ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని అన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోడీ మరో పోస్టులో పేర్కొన్నారు. చారిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌరా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. బెంగాలీలకు గంగా నది ఓ ప్రత్యేక స్థానం అని, బెంగాలీ ఆత్మలో గంగా నది ప్రవహిస్తుందని అంటారని, ఆ పవిత్ర నది ఈ దేశ నాగరికత స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇవాళ ఉదయం కోల్‌కతాలోని హుగ్లీ నది తీరంలో కొంత సమయం వెచ్చించానని, గంగా నదికి కృతజ్ఞత చెప్పే సందర్భం ఇది అని తన ఎక్స్‌లో రాశారు.

కారుణ్య నియామకాలపై కీలక సూచనలు చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

విజయవాడ,ఏప్రిల్ 24,ప్రభాతవార్తప్రతినిధి: కారుణ్య నియామకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు(సింగిల్‌బెంచ్) ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది.కారుణ్య నియామకాలపై దాఖలైన ఒక పిటిషన్ విచారణ సందర్భంలో సంచలన వ్యాఖ్యలు చేసింది. కారుణ్య నియామకాల సందర్భంలో ఇక పై రెగ్యులర్ ఉద్యోగాలుగా ఇవ్వకూడదని, కేవలం అవుట్ సోర్సింగ్ / తాత్కాలిక ప్రాతిపదికన మాత్రమే ఉండాలని ఏపీ హైకోర్టు వ్యాఖ్యానించింది.చనిపోయిన ఉద్యోగికి వచ్చే బెనిఫిట్స్ కుటుంబానికి సరిపోతాయని ప్రభుత్వం భావిస్తే, ఉద్యోగం ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కేవలం అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ నియామకాలు వర్తింపజేయాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల లోపు ఈ కొత్త నిబంధనలతో మార్గదర్శకాలను సవరించాలని ఆదేశించింది.

నేడు ముంబయికి సిఎం

ఎకనమిక్ టైమ్స్ అవార్డు స్వీకరించనున్న చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్తప్రతినిధి: ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం అందుకోనున్నారు. ముంబైలో శనివారం సాయంత్రం జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం అమరావతి నుంచి బయల్దేరి వెళ్లనున్నారు. శనివారం మధ్యాహ్నం 12.50 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీసు నుంచి బయలుదేరి వెళ్తారు. 2.40 గంటలకు ముంబై విమానాశ్రయం చేరుకుంటారు. అనంతరం సాయంత్రం 5.25 గంటలకు వెన్యూ అయిన జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌కు వెళ్తారు. రాత్రి 9.30 వరకు ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే అవార్డుల కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 9.50 గంటలకు ముంబై నుంచి తిరుగు ప్రయాణం అవుతారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా దిగ్గజ పారిశ్రామిక దిగ్గజాల సమక్షంలో ఎకనమిక్ టైమ్స్ సంస్థ ఈ అవార్డు ను ముఖ్యమంత్రికి ప్రధానం చేయనుంది. ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు లాంటి విప్లవాత్మక విధానాలు అమలుకు గాను ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డుకు సీఎం చంద్రబాబును ఎంపిక చేసింది. గతంలో అరుణ్ జైట్లీ, పీయూష్ గోయల్, నితీష్ కుమార్, అశ్వినీ వైష్ణవ్, జై శంకర్ తదితర ప్రముఖులకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది.

సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి పెట్టుబడులు: రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, పారిశ్రామిక విధానాల్లో విప్లవాత్మక మార్పులుపారిశ్రామిక అనుకూల పాలసీలు తీసుకు రావడంలో చంద్రబాబు పోషిస్తున్న పాత్రను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ కొనియాడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ఏపీకి రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు రావడంలో విజయవంతం కావడం, పారిశ్రామిక అనుమతుల ప్రక్రియను సరళతరం చేస్తూ అమలు చేస్తున్న సంస్కరణలు, టెక్నాలజీ , ఇన్నోవేషన్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషికి గాను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు వరించింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన అనుభవంతో పాటు, ప్రస్తుతం అమరావతి, విశాఖపట్నం వంటి నగరాలను ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు.

న్యాయసేవలో మేటి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

>> పొందారన్నారు. అనంతరం 2013లో జమ్మూ కాశ్మీర్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితుల య్యారన్నారు.2022లో బొంబాయి హైకోర్టుకు బదిలీ అయ్యి అక్కడ కూడా విశిష్ట సేవలు అందించారన్నారు. తదుపరి 2023 జూలై 28న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి న్యాయ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. వారి పదవీకాలంలో న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం లభించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 కోర్టు భవనాల ప్రారంభోత్సవాలు జరిగాయని, 47 కొత్త న్యాయస్థాన భవనాలకు శంకుస్థాపనలు చేపట్టబడ్డాయన్నారు. జడ్జిల నివాస సముదాయాలు, జ్యుడీషియల్ అకాడమీ,అమరావతి మరియు విశాఖపట్నంలో అతిథి గృహాలు వంటి పలు ముఖ్య నిర్మాణాలు ఆయన చొరవతో ప్రారంభమయ్యాయన్నారు. కోర్టు హాళ్లలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా న్యాయసేవల నిర్వహణకు మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించారని జస్టిస్ లిసా గిల్ అన్నారు. 13 మంది జిల్లా న్యాయమూర్తులు,73 మంది సివిల్ జడ్జీలు,3,432 మంది జిల్లా న్యాయవ్యవస్థ సిబ్బంది నియమించబడ్డారన్నారు. హైకోర్టులో 245 కొత్త పోస్టులు మంజూరు చేయబడగా, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించబడ్డాయన్నారు.64 మంది లా క్లర్కులు నియమించబడి,అదనంగా 332 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించబడిందన్నారు. సాంకేతికత ఆధునికీకరణలో జస్టిస్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి నిలిపారని జస్టిస్ లిసా గిల్ పేర్కొన్నారు.పేపర్‌లెస్ కోర్టులు,జడ్జెస్ డ్యాష్‌బోర్డ్,డిజిటల్ కాజ్ లిస్ట్ వ్యవస్థ,ఈషెడ్యూలింగ్, ఆన్‌లైన్ ఆర్టీఐ పోర్టల్, వర్చువల్ జస్టిస్ క్లాక్, ఆధునిక మొబైల్ యాప్, సౌకర్యవంతమైన అధికారిక వెబ్‌సైట్ వంటి అనేక సంస్కరణలు అమలు చేశారన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన సమాజానికి, దేశానికి మరిన్ని ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆరోగ్యం,ఆనందం, విజయాలతో నిండిన జీవితాన్ని కోరుతూ జస్టిస్ లిసా గిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యాయ స్వాతంత్రం ప్రజల హక్కు:చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్:న్యాయ స్వాతంత్రం ప్రజల హక్కు అని ఆహక్కును పరిరక్షించే బాధ్యత న్యాయాన్ని నిష్పాక్షికంగా అందజేసే బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతల నుండి పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. తన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తి బాధ్యతలు అత్యంత క్లిష్టమైనవని, వినడంలో ఓర్పు, వ్యవహారంలో నిష్పాక్షికత, నిర్ణయాలలో ధైర్యం, ప్రవర్తనలో మర్యాద అవసరమని తెలిపారు.ప్రతి తీర్పు ప్రజల జీవితాలు స్వేచ్ఛలు భవిష్యత్తులను ప్రభావితం చేస్తుందనే అవగాహనతో పనిచేయడం న్యాయమూర్తి కర్తవ్యమన్నారు. పెరుగుతున్న కేసుల సంఖ్య న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి నిదర్శ నమని అయితే అదే సమయంలో కోర్టులపై భారాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. న్యాయం ఆలస్యం కాకుండా చూడటంలో న్యాయమూర్తులతోపాటు న్యాయవాదులకూ సమాన బాధ్యత ఉందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ స్పష్టంచేశారు. హైకోర్టు భవిష్యత్తు కోసం మౌలిక వసతులు అత్యంత ముఖ్యమని అందుకు ప్రతిపాదిత 'జస్టిస్ సిటీ' ఎంతో అవసరమనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

'ఆప్'కు భారీ షాక్

>> ఏడుగురు ఎంపిలు తాము పార్టీమారే ప్రణాళికలు, అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను రాజ్యసభ ఛైర్మన్ సిపిరాధాకృష్ణన్‌కు అందచేసినట్లు రాఘవ్‌ఛద్దా తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబీన్‌ను ఐదుగురు ఎంపిలు కలిసారు. జాతీయ అధ్యక్షుడు వారిని సాదరంగా ఆహ్వానించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల మంది సభ్యులుగా ఉన్నామని అందువల్ల రాజ్యాంగంలోని ఉన్న మౌలిక సూత్రాలను అనుసరించి బిజెపిలో విలీనం చేసేందుకు నిర్ణయించామని, దీనివల్ల పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తమకు వర్తించకుండా ఉంటుం దని రాఘవ్ తెలిపారు. పార్లమెంటులో రాఘవ్‌ఛద్దా చేసిన ప్రసంగాలకు మంచి స్పందన వచ్చింది. అయితే పార్టీ హైకమాండ్‌తో ఆయనకు విభేదాలు రావడంతో ఆయనకు మైకు ఇవ్వవద్దని, రాజ్యసభలో ఆప్ డిప్యూటీ నేతగా కూడా తొలగించి వేరొకరికి బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలతో ఛద్దా విసిగిపోయారు. టైగర్ అభీ జిందాహై అన్న వ్యాఖ్యలతో సోషల్‌మీడియా పోస్టులతో ఆయన ఆప్ హైకమాండ్‌ను కూడా ఇరుకున పెట్టారు. అలాగే అప్పుడప్పుడూ పిక్చర్ అభీబాకీహై అంటూ కూడా ఆయన చేసిన సోషల్‌మీడియా పోస్టులు ఆప్ నాయకత్వాన్ని ఇరుకునపెట్టాయనే చెప్పాలి. ఈ పరిణామాలనేపథ్యంలో రాఘవ్ తనతోపాటు మరో ఇద్దరిని కలుపుకుని పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో విలీనం కావాలని నిర్ణయికున్నట్లు ఆయన మీడియా మీట్‌తో వెల్లడి అయింది. ప్రస్తుతం రాజ్యసభలో ఆప్‌కు పదిమంది ఎంపిలున్నారు. ఆరుగురు ఎంపిలు పార్టీ మారటం ప్రస్తావించకుండా తమ గ్రూపును బిజెపిలో విలీనంచేసేందుకు రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదని భావిస్తున్నారు. ఆప్ ఎంపిలు హర్భజన్‌సింగ్; స్వాతి మలివాల్, రాజేందర్‌గుప్తా, విక్రమ్ సాహ్నా, అశోక్ మిట్టల్ సందీప్ పాఠక్‌లు రాఘవ్‌ఛద్దాతో కలిసి బిజెపిలో చేరేందుకు సిద్ధం అయ్యారు. రాఘవ్‌చద్దా మాట్లాడుతూ ఆమ్ ఆద్మీపార్టీకి 15 ఏళ్లపాటు తన జీవితం ఇచ్చానని ఆపార్టీ ఇపుడు నిజాయితీ రాజకీయాలను పక్కనపెట్టిందని, ఆ తప్పుడుపార్టీలో నేన్కొక్కడినే సరైన వ్యక్తిగా నిలిచానన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు తాను ఇపుడు ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడుగురు తర్వాత ఇపుడు రాజ్యసభలో కేవలం ముగ్గురే ఎంపిలుంటారు. సంత్ బల్‌బీర్‌సింగ్ సీచేవాల్, సంజయ్‌సింగ్; ఎన్‌డి గుప్తాలుంటారు. బిజెపిలో చేరిన తర్వాత రాఘవ్‌ఛద్దా బహుశా కేంద్ర మంత్రి అయ్యే అవకాశాలున్నాయి. పంజాబ్‌నుంచే వీరంతా రాజ్యసభ సభ్యులుగా ఎంపికయ్యారు. ఆప్ ఆవిర్భావంనుంచీ పార్టీలో ఉన్నారు. కేజ్రీవాల్‌కు నమ్మకస్తునిగా కొనసాగారు. 2015లో ఢిల్లీలో తుపానుతరహా విజయం సాధించిన తర్వాత పార్టీలోనే కొనసాగారు. గడచిన ఆరేడునెలల నుంచి తాను పార్టీకి రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నట్లు సందీప్‌పాఠక్ సైతం చెప్పారు. ఛద్దా మీడియామీట్‌ను తెలుసుకున్న ఆప్ వెంటనే స్పందించింది. బిజెపి పంజాబ్ ఆప్‌ను ప్రలోభపెట్టిందని, మాజీనేత పార్టీవిద్రోహచర్యలకు పాల్పడుతున్నారని రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ వ్యాఖ్యానిం చారు. పంజాబ్‌లోని భగవంత్‌మాన్ సర్కారు మంచి పనులను బిజెపి అడ్డుకుంటున్నదని, ఇపుడు ఏడుగురు ఎంపిలను లాగేసుకుందని, పంజాబ్‌ప్రజలు వీరిని గుర్తుంచుకుంటారని, ఎప్పటికీ మరిచిపో రన్నారు. పార్టీ అధినేత కేజ్రీవాల్ ఒకే ఒక్క లైన్‌తో బిజెపిని విమర్శించారు. బిజెపి మరోసారి పంజాబీలకు ద్రోహంచేసిందని పోస్టుపెట్టారు. పంజాబ్‌ప్రభుత్వం రాఘవ్‌ఛద్దాకు జడ్‌ప్లస్ సెక్యూరిటీని కూడా ఉపసంహరించింది. వెనువెంటనే కేంద్ర హోంశాఖ స్పందించి రాఘవ్‌ఛద్దాకు సెక్యూరిటీ కవర్ ఏర్పాటు చేసింది.

మహిళా బిల్లుపై 'ప్రత్యేక అసెంబ్లీ'

>> టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టి బలమైన సందేశం ఇవ్వాలని అన్నారు. ఈ నెల 30లోగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఆందోళనలు పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. మహిళల సాధికారతలో ఎన్డీఏ పాత్రను ప్రజలకు స్పష్టంగా తెలియచేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడం నుంచి మహిళా విద్యాభివృద్ధి వరకు తమ ప్రభుత్వాల కృషిని గుర్తు చేయాలని సూచించారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని కేంద్ర హామీలను కూడా వివరించాలని చెప్పారు. చివరగా, మహిళా ఓటును కేంద్రంగా చేసుకుని రాజకీయ సమరానికి సిద్ధమవ్వాలని నేతలకు పిలుపునిచ్చారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్ని పీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

సిఎం చంద్రబాబును కలిసిన మీడియా కో ఆర్డినేటర్ బి వి.వెంకటరాముడు

సిఎం, కిలారి రాజేష్‌లను కలిసిన మీడియా కో ఆర్డినేటర్ బి వి.వెంకటరాముడు

అనంతపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త బ్యూరో తెలుగుదేశం పార్టీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన బీవీ వెంకటరాముడు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం ఆయనను అభినందిస్తూ... పార్టీ వాయిస్, కూటమి ప్రభుత్వ విజయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వేగవంతంగా పార్టీ కార్యక్రమాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలని అన్నారు. ఆ తర్వాత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేష్‌ను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. గతంలో వస్తున్నా మీ కోసం, యువగళం పాదయాత్రకు మీడియా కోఆర్డినేటర్ గా బి వి.వెంకటరాముడు అందించిన సేవలను కిలారి రాజేష్ అభినందించారు. నేటి సోషల్ మీడియా యుగంలో నిజం గడప దాటే లోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తోంది, అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని ఎప్పటికపుడు తిప్పికొట్టాలని రాజేష్ అన్నారు. రాముడు మాట్లాడుతూ... గతంలో తనకున్న అనుభవాన్ని ఉపయోగించి శక్తివంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు.

ప.గో, కోనసీమ, బాపట్ల మలేరియా రహితం

>> మార్గదర్శకాలు అనుసరించి చేపట్టామని తెలిపారు. ఇవి కాకుండా ఎంపికచేసిన మరో 13 జిల్లాల్లోనూ మే 15 నుంచి దశల వారీగా ప్రారంభించి, ఆగస్టు 30 నాటికి స్ప్రే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ 13 జిల్లాల్లో శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, మర్కాపురం, నంద్యాల, అన్నమయ్య, శ్రీసత్యసాయి, విశాఖపట్నం, ఏలూరు, మన్యం, ఎన్టీఆర్, తిరుపతి, చిత్తూరు జిల్లాలున్నాయి. ఈ స్ప్రే కార్యక్రమ నిర్వహణకు రూ.4.5కోట్లు, పిచికారి మందు కొనుగోలు కోసం రూ.4.80 కోట్ల వరకు (అల్ఫా సైపర్ మెత్రిన్, మలాథియాన్‌మందు) ఖర్చు పెడుతున్నా మన్నారు. ఇతర ఖర్చుల కింద కలిపి మొత్తం రూ. 10 కోట్ల వరకు వ్యయం చేస్తున్నామని మంత్రి వివరించారు.

ప్రతి వెయ్యి జనాభాలో రెండు కేసులు నమోదైన గ్రామాల్లో స్ప్రేఖి ప్రతి వెయ్యి జనాభాలో రెండు కేసులు నమోదైన గ్రామాల్లో ఈ స్ప్రే కార్యక్రమాన్ని చేబడుతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే బాపట్ల, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలను మలేరియా రహిత జిల్లాలుగా ప్రకటించేందుకు అవసరమైన ప్రతిపాదనలను కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ జిల్లాల్లో వరుసగా మూడేళ్ల నుంచి కేసులు నమోదుకాలేదని, బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారి ద్వారా మలేరియా కేసులు బయటప

25-4Pg3exHMNWJQERKTP.qxd:25-4Pg3exHMNWJQERKTP.qxd 1/1/02 6:41 AM Page 1

తిరుమల సమాచారం

బంగారుదేవుడి కంఠాన అలరించనున్న ఏడు పతకాలు

- రూ.94.80లక్షలు విలువైన బంగారు పతకాలు విరాళం

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో భక్తులు, దాతలు తమవంతుగా విరాళాలందిస్తుండటం పరిపాటి. బెంగళూరుకు చెందిన టిటిడి మాజీ సభ్యుడు శశిధర్ సతీమణి డాక్టర్ ఎం.మహదేవమ్మ శుక్రవారం 753 గ్రాములున్న రూ.94.80 లక్షలు విలువైన 7బంగారు పతకాలను తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి విరాళంగా అందించారు. దాత శ్రీవారి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి బంగారు పతకాలను అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు. కాగా ఇప్పటికే బంగారుదేవుడు తిరుమలేశుడికి దాదాపు 11 టన్నుల ఆభరణాల చెంతకు మరో ఏడు పతకాలు జత కలిశాయి. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రాజుల కాలంలో సమర్పించిన కానుకలు ఉన్నాయి. వాటిని విశేష పర్వదినాల్లో అలంకరణ చేస్తున్నారు.

భక్తజనసంద్రంగా తిరుమల

- సర్వదర్శనానికి 26గంటలుపైగానే

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: వేసవి సెలవులు మొదలవడం... దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు రావడంతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. వారాంతం శుక్రవారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 26గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జులై 15వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. కాగా నేడు టిటిడి బోర్డు సమావేశం కానుంది. ఈ సమావేశంలో వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు దర్శనాలు, సౌకర్యాలు కల్పన, విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, లడ్డూల తయారీ వంటి అంశాలపై చర్చించనున్నారు. శుక్రవారం సాయంత్రానికి 43వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 20వేల మంది భక్తులు అర్ధరాత్రి వరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. అయితే వేసవి ెలవులు కూడా కావడంతో కిటకిటలాడుతోంది.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.20 లక్షలు

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్టుకు దాతలు తమవంతగా విరాళాలం దిస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ గీతిక సాయి వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116 లక్షలు విరాళంగా అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన ఎసిఎస్ టెక్నాలజీస్ సంస్థ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116 లక్షలు విరాళంగా అందించారు. దాతల తరఫున టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి డిడిని అందజేశారు.

శ్రీవారి దర్శనంతో సకల శుభాలు

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడంతో సకల శుభాలు కలుగుతాయని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజిత్ చంద్రకాంత్ సేఠ్ స్వామివారి అభిషేకసేవలో పాల్గొనగా, చిత్ర పరిశ్రమ దర్శకుడు బాబి తదితరులు విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం, శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

నేటి నుండి పద్మావతి పరిణయోత్సవాలు

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్స వాలు నేటి నుండి 27 తేదీ వరకు మూడురోజులు తిరుమలలో జరుగ నున్నాయి. నారాయణ గిరి ఉద్యానవనాల్లోని పరిణ యోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వేడుకల్లో తొలిరోజు మలయప్పస్వామి గజవాహనం, రెండవరోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడవాహనంపై నారాయణ ఉద్యానవనానికి వేంచేపు చేస్తారు. మరోపక్క ఉభయ నాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి చేరుతారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం ఘట్టం కన్నుల పండుగగా నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు: పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా నేటి నుండి 27వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టిటిడి నిర్వహిస్తోంది.

వైసిపి ఒక కిల్లర్ పార్టీ

- వారి ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేయాలి
- సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేరగాళ్లతో ఏనాడు పోరాడలేదు
- టిడిపి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కాఫీ కబుర్లు

టిడిపి కార్యకర్తలతో కాఫీ కబుర్లులో చంద్రబాబు

విజయవాడ. ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో పొలిటికల్ వార్స్ ఎన్నో చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం తనకు కొత్తగానే ఉంది" అని చంద్రబాబు ఆసక్తికర చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన కాఫీ కబుర్లు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక కిల్లర్ పార్టీగా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు. అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. "రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019- 24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. "నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. టిడిపిలో కార్యకర్తలే అధినేతలు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతాం. రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని మీరు ఎదగాలి" అని ఆయన పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని గుర్తుంచుకుంటారని చంద్రబాబు హితవు పలికారు.

పెట్రోల్, డీజిల్ కొరత

- బంకుల ముందు నో స్టాక్ బోర్డులు
- కృత్రిమ కొరత ఒక కారణమే
- ఆయిల్ కంపెనీల సరఫరా తక్కువే
- రబీ కోతల సమయంలో యంత్రాలు నిలిచిపోవడం
- రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు

కర్నూలు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: పెట్రోల్ డీజిల్ కొరత తీవ్ర ప్రభావం చూపుతోంది. వాహన దారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కారణం ఏమిటి అనే విషయంపై పూర్తి స్పష్టత లేదు. ఆయిల్ కంపెనీలు పూర్తిస్థాయిలో సరఫరా చేయడం లేదని పెట్రోల్ బంకుల యజమానులు అంటున్నారు. బ్లాక్లో అమ్ముకునేది కుట్ర పన్నుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా పరిస్థితి రెండు రోజుల్లో చక్కబడు తుందని అధికారులు చెబుతున్నారు. మరి ఈ పెట్రోల్ డీజిల్ కొరత సమస్యకు యుద్ధం కారణం కాదా.. అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. ప్రస్తుత పరిస్థితులు ప్రారంభమే నని కాలక్రమంగా ఈ కొరత తీవ్రమవుతుందా అన్న అను మానాలు ప్రజల్లో నెలకొన్నాయి.

ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చి వ్యవసాయ రంగంతో పాటు రవాణా వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రబీ సీజన్ లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న ఈ సమయంలో డీజిల్ లభించకపోవడం రైతులకు పెద్ద సవాలుగా మారింది. వరి కోత యంత్రాలు నిలిచిపోవడంతో కోతలు ఆలస్యమవుతున్నాయి. సాధారణంగా 10 ఎకరాల వరి కోయడానికి యంత్రం 10 నుంచి 15 గంటలు పనిచేయాల్సి ఉండగా, రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం అవుతుంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో సరిపడా డీజిల్ స్టాక్ లేకపోవడంతో యంత్రాలు షెడ్లకే పరిమిత మవుతున్నాయి. కొన్ని బంకుల్లో పరిమితంగా సరఫరా ఉన్నప్పటికీ ఒక్కొక్కరికి 50 లీటర్లకు మించి ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక రవాణా రంగంలో కూడా ఈ కొరత ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. నగరాలు, పట్టణాల్లోని అనేక బంకుల్లో "నో స్టాక్" బోర్డులు కనిపిస్తున్నాయి. స్టాక్ ఉన్న కొన్ని బంకుల వద్ద వాహనదారులు భారీగా బారులు తీరుతున్నారు. గంటల తరబడి వేచి చూసినా ఇంధనం దొరకక నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవీడి) వంటి చమురు సంస్థలు గతంలో ఒక్కో బంకుకు పూర్తి ట్యాంకర్ సరఫరా చేయగా, ప్రస్తుతం 4 వేల లీటర్ల ట్యాంకర్‌ను నాలుగు బంకులకు పంచు తున్నట్లు బంకు యజమానులు వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా గతంలో అమలులో ఉన్న వారం రోజుల క్రెడిట్ సౌకర్యాన్ని నిలిపివేసి, కేవలం నగదు చెల్లింపులకే సరఫరా పరిమితం చేయడం వల్ల చిన్న బంకుల యజమానులు ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పెట్రోల్ బంకు యజమానులు రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశమై సమస్యలను వివరించారు. సరఫరా సక్రమంగా లేకపోవడం, డిమాండ్ ఒక్కసారిగా పెరగడం ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. ఇటీవల ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల అనంతరం డీజిల్ ధరలు పెరుగుతాయనే వదంతులు వ్యాపించడంతో ప్రజలు ముందస్తుగా ఇంధనం నిల్వ చేసుకునేందుకు పరుగులు పెట్టడం కూడా కొరతకు ఒక కారణంగా భావిస్తున్నారు. దీంతో డిమాండ్ ఒక్కసారిగా పెరిగి సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరిగింది.

కొంతమంది బంకు యజమానులు డీజిల్ నిల్వ ఉంచుకుని విక్రయించకుండా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సరఫరాను పెంచి, బంకుల్లో సమృద్ధిగా ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని రైతులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే వ్యవసాయ పనులు, రవాణా సేవలు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరణ: పెట్రోల్ డీజిల్ కొరతపై డిఎస్ఓ రాజా రఘువీర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా.. ఆయిల్ కంపెనీల సరఫరాలో కొంత ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఆ విషయాలపై రాష్ట్రస్థాయిలో వ్యాపారులకు ఆయిల్ కంపెనీల యజమాలతో అధికారులు చర్చలు జరిపారన్నారు. ఒకటి రెండు రోజులలో పరిస్థితి చక్కబడుతుందన్నారు ఎప్పటిలాగే పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వస్తాయని రాజా రఘువీర్ వివరణ ఇచ్చారు.

ఘనంగా సత్యసాయి ఆరాధన మహోత్సవం

పుట్టపర్తి రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ప్రపంచానికి నిస్వార్థమైన సేవనందించిన భగవాన్ సత్యసాయి బాబా 15వ ఆరాధన మహోత్సవం శుక్రవారం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ప్రశాంతి నిలయంలో పంచరత్న కృతి అను అద్భుతమైన సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో 45 వేల మందికి పైగా సాయి భక్తులకు మహా నారాయణ సేవ ద్వారా అన్నదానము, వస్త్రదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ, సత్యసాయి చూపిన బాటలోని ట్రస్ట్ ఎప్పుడు పనిచేస్తుందని, అన్ని సేవలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. తిరిగి సాయంత్రం ప్రముఖ గాయకులైన కిరణ్, విని బృందం అద్భుతమైన సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి, నాగానంద్, జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండ్యా, ఆంధ్ర అధ్యక్షుడు లక్ష్మణరావు వందలాదిమంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

స్వయం ఆధార్‌కార్డు భక్తులకు రెండు లడ్డూలు

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: గ్యాస్ ప్రభావం టిటిడిపై మెల్లగా చూపుతోంది. ఇప్పటికే తిరుమల లడ్డూ ప్రసాదాల తయారీకి సంబంధించి కొంత తక్కువమేరకు తయారవు తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో లడ్డూ వితరణ శాల వద్ద ఆదివారం భక్తులు స్వయంగా వస్తే వారి ఆధార్‌కార్డు ఆధారంగా కేవలం రెండు లడ్డూలు మాత్రమే అందుకోవచ్చని వెల్లడి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటిపవిత్రంగా భావించే దేవుని ప్రసాదం లడ్డూలకు కొన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందనేది భక్తుల్లో అసహనం. దేవుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక లడ్డూ ఉచితంగా అందిస్తున్నారు. ఇలా ఒక కుటుంబంలో ఐదారుమంది వస్తే ఐదు లడ్డూల వరకు ఉచితంగానే అందుకుంటున్నారు. ఇంకా అదనంగా లడ్డూలు కావాల్సిన భక్తులు ఎటువంటి ఆధారాలు లేకుంటే అదనపు లడ్డూలు పొందడం కష్టమైంది. ఆధార్‌కార్డు ఆధారంగా ఒక భక్తునికి 2లడ్డూలు 100 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఇలా ఒక భక్తుడు 5,10లడ్డూలు పొందాలంటే మాత్రం అవకాశం లేకపోతోందని కొందరు భక్తులు అసహనం చెందుతున్నారు. దేవుని లడ్డూల నాణ్యత పెరగడంతో 50 రూపాయలు "ప్రోక్త(సాధారణ) లడ్డు"ల కోసం భక్తులు ఆసక్తిచూపుతున్నారు. ఒక్కోభక్తుడు కనీసం ఐదునుండి 10లడ్డూలు తమవెంట తీసుకునేందుకు చూస్తున్నాడు. అయితే ఇప్పటికీ లడ్డూ వితరణశాల వద్ద ఆ అవకాశం లేకపోతోంది. రోజుకు సరాసరి 80వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటుండగా 80వేల లడ్డూలు ఉచితంగా అందిస్తే మరో 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలకు ఉంటున్నాయి. ఒక్కో భక్తుడు కనీసం నాలుగు నుండి ఐదు లడ్డూలు కొనుగోలుచేసినా 4లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. 3.50లక్షల వరకు మాత్రమే లడ్డూలు తయారవుతున్నట్లు ఆలయ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో రద్దీ సమయాల్లో భక్తులు అదనపు లడ్డూలకోసం మాత్రం తంటాలుపడుతున్నారు. లడ్డూకౌంటర్లలో సిబ్బంది కూడా భక్తులు కోరిన లడ్డూలు విక్రయించే పరిస్థితి లేదు. లడ్డూలు సులభంగా పొందడానికి కియోస్క్‌లు ఏర్పాటు చేసినా మూడు యంత్రాలు పనిచేయడం లేదు. శ్రీవారి ప్రసాదాల్లో లడ్డూకు ప్రాధాన్యత ఉంది. లడ్డూల తయారీలో అధికమొత్తంలో నెయ్యి, సారపప్పు, ముంతమామిడి, ఎండుద్రాక్ష, యాలకులు, కుంకుమపువ్వుతో తయారు చేస్తుండటంతో మరింత రుచిగా ఉన్నాయని భక్తులు చెబుతున్నారు. వరుసగా వేసవి సెలవులు రావడం, వారాంతం కావడంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. దేవదేవుని దర్శనం చేసుకుని కోరినన్ని లడ్డూలు అందుకోవాలని చూస్తున్నారు.

సేవకుల పనితీరుకు రేటింగ్

- కేంద్రీకృత గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు ఇతోధికంగా సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల పనితీరుకు సమర్థత ఆధారంగా రేటింగ్ చేసే విధానం పారదర్శకంగా అమలు చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. సేవకుల ఫిర్యాదుల పరిష్కారం కోసం కేంద్రీకృత గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫిర్యాదు నంబర్ ద్వారా తక్షణ పరిష్కార వ్యవస్థ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

శ్రీవారి సేవ కార్యకలాపాలపై అదనపు ఇఒ వెంకయ్య చౌదరి శుక్రవారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. శ్రీవారి సేవకులకు సేవల కేటాయింపు, భక్తులకు సేవలు అందించే విధానంపై ముందస్తు శిక్షణ, సంబంధిత విభాగాల సిబ్బంది సేవకులతో నడుచుకోవాల్సిన విధానం, సేవకుల నుండి ఫిర్యాదులు అందితే తక్షణ పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించారు. శ్రీవారి సేవకుల సేవలు భక్తులకు అందించడంలో భాగంగా సేవ అనంతరం సంబంధిత సేవకుల అభిప్రాయాలను, అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశ్రాంత సీనియర్ అధికారులను శ్రీవారి సేవ పర్యవేక్షకులుగా వినియోగించే అంశంపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలులోకనాథం, భాస్కర్, సోమన్నారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రమాకాంత్, పిఆర్వో (ఎఫ్ఎసీ) నీలిమ, ఐటీ డిప్యూటీ జీఎం వెంకటేశ్ నాయుడు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయానికి పూర్వ వైభవం

- చోళుల కాలపు చరిత్రాత్మక ఆలయం అభివృద్ధికి భారీ ప్రణాళికలు: మంత్రి ఆనం సంకల్పం

ముత్తుకూరు, (నెల్లూరు), ఏప్రిల్ 24 ప్రభాతవార్త: కృష్ణపట్నంలో దేవతలు నిర్మించిన చారిత్రాత్మక సిద్ధేశ్వరాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని సంకల్పించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. వెయ్యేళ్ల క్రితం చోళులు నిర్మించిన ఈ ఆలయాన్ని నెల్లూరు జిల్లాకే తలమానికంగా నిలిచేలా పునర్నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామంలో ఉన్న అత్యంత ప్రాచీన శ్రీ కామాక్షిదేవి సమేత సిద్ధేశ్వరాలయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ పురావస్తుశాఖ చీఫ్ మునిరాజారెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు, దేవాదాయశాఖ అధికారులు, స్థానిక నేతలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో కలిసి ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన మ్యాపులను కూడా పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాపునర్నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో మంత్రి సమీక్షించారు. తొలుత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అనంతరం రూ. 35 లక్షలతో ప్రహరీ, రూ.55 లక్షలతో అర్చక వసతి గహం, రూ. 1.05 కోట్లతో కళ్యాణ వేదిక, రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి శంకుస్థాపన చేసారు. అనంతరం సమీక్ష సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వెయ్యేళ్లకు పైగా ఘన చరిత్ర గల ఈ అపురూప ఆలయాన్ని పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సంకల్పబలం, కార్యసిద్ధితో పనులు పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. అలాగే 706 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.832 కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేంద్ర పురావస్తుశాఖ చీఫ్ మునిరత్నం రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణాపట్నం ఆలయాల ఛైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఈఒ గిరికృష్ణ, మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, సొసైటీ ఛైర్మన్ పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈదూరు రామ్ ప్రతిప్ కుమార్ రెడ్డి, సర్వేపల్లి ఐటిడిపి నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు, స్థానిక నాయకులు కోదండయ్య, రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం
(కేంద్రీయ విశ్వవిద్యాలయం)
B-4 కుతుబ్ ఇన్‌స్టిట్యూట్ ఏరియా, న్యూఢిల్లీ-110016

ఈ విశ్వవిద్యాలయం, నాన్-టీచింగ్ స్థానాల వివిధ కేటగిరీల రెగ్యులర్ నియామకానికి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది. వివరాలకు దయచేసి యూనివర్శిటీ వెబ్‌సైట్ https://www.slbsrsv.ac.in వీక్షించండి.

ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: 21.05.2026

సం/- రిజిస్ట్రార్

CBC 21371/11/0001/2627

నోటీస్

దీనికి సంబంధించిన వారికి

ఆగ్మాంట్ గోల్డ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, డి. నెం. 13-1-190, వవుల కొండయ్య వీధి, 1వ అంతస్తు, బలరామ్ కాంప్లెక్స్, వెంకట సాయి బుక్ స్టాల్ ఎదురుగా, జంగారెడ్డిగూడెం, జిల్లా- ఏలూరు, ఆంధ్రప్రదేశ్ 534447 వద్ద ఉన్న మా జంగారెడ్డిగూడెం బ్రాంచ్ 23/07/2026 నుండి సమీపంలోని కొత్

25-4Pg7exHMNWJQET.qxd:25-4Pg7exHMNWJQET.qxd 1/1/02 6:18 AM Page 1

తిరుమలలో సప్తగిరి విశ్రాంతి భవనాలకు దారెటు?: భక్తుల అయోమయం

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలకు నిత్యం దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు. వీరిలో అత్యధిక శాతం మంది భక్తులు సామాన్యులే. తిరుమలకు వస్తున్న భక్తుల్లో యాభైశాతానికిపైగా ఒకరాత్రి కొండప నిద్రించాలనే విశ్వాసంతో ఉంటారు. ఇలా సామాన్యభక్తులకు కేటాయించే కాటేజీలు, విశ్రాంతి గృహాల్లో ఆలయానికి కొంత దూరంలో, లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రానికి సమీపంలోనే సప్తగిరి విశ్రాంతి భవనాలు ఉన్నాయి. ఇందులో రెండువందల వరకు గదులు ఉంటాయి. లేపాక్షి కూడలికి, ఫిల్టర్‌హౌస్‌కు ఆనుకునే ఉన్న సప్తగిరి విశ్రాంతి భవనాలకు ఎటు వెళ్ళాలనేది దారికోసం యాత్రికులు తంటాల పడుతుంటారు. రోడ్డుపై కనిపించిన వారందరినీ అడగటం పరిపాటిగా మారింది. యాత్రికులు. గదులు పొందిన వాళ్ళు దర్శనానంతరం శ్రీవారి ఆలయం వద్ద బయలుదేరి బేడి ఆంజనేయస్వామి, ఆస్థాన మండపం, పిఏసి -4, లగేజీ సెంటర్ నుండి సప్తగిరి గదులు వద్దకు చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. తిరుమలలో యాత్రికుల సౌకర్యార్థం అనేకరకాలుగా పలుచోట్ల సూచికల బోర్డులు ఏర్పాటు చేశారు. కానీ మూడు వేలమంది వసతి నిలయంగా ఉన్న సప్తగిరి భవనాలకు సమీపం లగేజీ, ఫోన్ సెంటర్ జంక్షన్ వద్ద సూచిక బోర్డు లేకపోయింది. దీంతో యాత్రికులు కొంత ఇబ్బందిపడుతూన్నారు. టిటిడి అధికారులు వేసవిసెలవులకు ముందే అవసరమైనన్ని సూచికబోర్డులు భక్తులకు తెలిసేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మే 5 నుంచి తాళ్ళపాక పెద్దగంగమ్మ జాతర

● ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి విద్య, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తాళ్ళపాక పెద్దగంగమ్మ జాతర మే 5వ తేదీ నుంచి ప్రారంభమై మే 13వ తేదీ తెల్లవారుజామున విశ్వరూప దర్శనంతో ముగుస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జాతర ఆహ్వాన పత్రికలు, కరపత్రాలు, గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. మే 5న రాత్రి చాటింపుతో జాతర ప్రారంభమవుతుందని, మే 12న అంగరంగ వైభవంగా ప్రధాన జాతర కార్యక్రమాలు జరుగుతాయని ఆయన వివరించారు. తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర, ఆమె సోదరిగా పూజలు అందుకునే తాళ్ళపాక పెద్దగంగమ్మ జాతర ఒకే రోజు ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ పాలకమండలి చైర్‌పర్సన్ వేదవతి రాయల్, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ గంగమ్మ జాతరలు తిరుపతి సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్, డాక్టర్ శ్రీహరి రావు, దేవాదాయ శాఖ అధికారులు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

తిరుచానూరులో ప్రోటో (ఫోన్) కాల్‌కే పెద్దపీట

తిరుచానూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నందు భక్తుల సంఖ్య దిన జనాభివృద్ధి చెందుతుంది. ఒకవైపు ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు దర్శనం మరియు భోజన సౌకర్యాల కోసం జరిగే ఏర్పాటును పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కింది స్థాయి ఆలయ ఉద్యోగులు మాత్రం ఎప్పుడు ఫోన్‌లో వచ్చే కాల్స్‌ని ప్రోటోకాల్‌గా చెప్పుకుంటూ తమదైన శైలిలో దర్శనాలు చేయిస్తూ ముందుకెళ్తున్నారు. ఇటీవల పెరిగిన రద్దీ దృశ్య విజిలెన్స్ అధికారులు కుంకుమార్చన టికెట్ కౌంటర్ నందు 200 రూపాయల టికెట్లను క్రమబద్ధీకరించారు. అయినా కూడా వీరు కౌంటర్ ను తెరిపించి మరి వారి సొంత ప్రోటోకాల్ కోసం టికెట్లను విక్రయించమని ఒత్తిడి చేస్తున్నారు. ఇదిలా ఉండగా వీరి వలన సామాన్య భక్తులు ఇక్కట్ల పాలవుతున్నారు. ఆలయ సిబ్బంది కావడంతో విజిలెన్స్ మరియు టిటిడి ఉన్నతాధికారుల సైతం భక్తులు ఫిర్యాదులు మందలించి వదిలేస్తున్నారు. ఇలాగే కొనసాగితే తిరుచానూరు శ్రీ పద్మావతి ఆలయం ప్రోటోకాల్యాలయంగా పేరు మారే అవకాశం ఉందని భక్తులు వాపోతున్నారు.

మానవ అక్రమ రవాణా నేరం

● ఎపి మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ రాయపాటి శైలజ

విజయవాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: మానవ అక్రమ రవాణా అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చు కుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యం గా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్)పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడు తున్నారు. విజయవాడ స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాల్‌లో శుక్రవారం మహిళల రక్షణపై ట్రాఫికింగ్‌ను అరికట్టండి రక్షణను బలోపేతం చేయండి అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, పిల్లలను లైంగిక దోపిడీ కోసం అక్రమ రవాణా (ట్రాఫికింగ్) చేయడం ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందన్నారు. యాంటీహ్యూమన్ ట్రాఫికింగ్ చర్యల ద్వారా ఈ సమస్యను అరికట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. బాధితులకు భరోసా కల్పించడం, వారికి రక్షణ కల్పించడం ఈ సమావేశం ముఖ్య లక్ష్యమని తెలిపారు. బాధితులతో, ముఖ్యంగా ట్రామాలో ఉన్న వారితో ఎలా మాట్లాడాలి, కేసులను ఎలా విచారిం చాలి, వారి నుంచి కీలక సమాచారాన్ని ఎలా సేకరిం చాలి వంటి అంశాలపై సమగ్రంగా ఈ కార్యక్రమంలో అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు.

బాధితులు మానసి కంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయో గిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమా నాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగు తున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవా లని పిలుపు నిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచిం చారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని, సోషల్ మీడియాలో అపరిచితు లతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 126 ట్రాఫికింగ్ కేసులు నమోదయ్యాయని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పరిస్థితులు మెరుగ్గా ఉన్నప్పటికీ కేసుల సంఖ్యను తగ్గించడంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఆర్పీఎఫ్ ఎస్పీ షణ్ముఖం మాట్లాడుతూ స్త్రీ అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు వివరించారు. మాజీ ఐపీఎస్ అధికారి పి.ఎం. నాయర్ శిక్షకుడిగా వ్యవహరించి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో రైల్వే డివిజనల్ మేనేజర్, ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ, మహిళా అభివృద్ధి శాఖ (జూడిడీ), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టికెట్ల తనిఖీల ద్వారా రూ.10 కోట్ల ఆదాయం

విజయవాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో టికెట్ల తనిఖీల ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం లభించింది. 22 రోజుల వ్యవధిలో రూ.10 కోట్ల ఆదాయాన్ని సాధించి దక్షిణ మధ్య రైల్వే చరిత్రలోనే జోనల్ స్థాయిలో రికార్డు నెలకొల్పినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది అక్టోబరులో సాధించిన నెలవారీ ఆదాయం రూ.8.59 కోట్లను ఇప్పుడు అధిగమించింది. సీనియర్ డీసీఎం బి.ప్రశాంత్‌కుమార్ పర్యవేక్షణలో తనిఖీ సిబ్బంది విజయవాడ డివిజన్ వ్యాప్తంగా రైళ్లు, స్టేషన్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి టికెట్లు లేకుండా ప్రయాణించిన వారికి భారీగా జరిమానాలు విధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవాడ డివిజన్‌కు రూ.76.34 కోట్ల ఆదాయం లభించింది. సీనియర్ డీసీఎం ప్రశాంత్ కుమార్ ను డీఆర్ఎం మోహిత్ సొనాకియా, ఇతర అధికారులు అభినందించారు.

ఎపి పట్టణ, నగర ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో రూ.2354 కోటు ఆస్తి పన్ను వసూళ్లు

విజయవాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది రూ.2354.13 కోట్ల ఆస్తి పన్ను ఇప్పటికి వరకు వసూలైందని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ వెల్లడించారు. అంతకు ముందుతో పోల్చితే 16.57% వృద్ధి నమోదైందన్నారు. కొత్త ఆర్థిక సంవత్సరంలోనూ పన్ను వసూళ్లపై కమిషనర్లుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఘనవ్యర్థాల నిర్వహణ, వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా తీసుకోవలసిన చర్యలు, వార్డుల పునర్విభజ తదితర అంశాలపై ఆయన సమీక్షించి, పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఘన వ్యర్థాల నియమాలు-2026 అనే అంశంపై విజయవాడలో గురువారం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ల సదస్సులో 2025-26లో ఆస్తి పన్ను వసూళ్లలో ఉత్తమ పనితీరు కనబరిచిన పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల వివరాలను ప్రకటించారు. సంబంధిత కమిషనర్లకు పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి సురేశ్‌కుమార్, కమిషనర్ సంపత్‌కుమార్ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. ప్రతిభ చూపిన పుర, నగరపాలక సంస్థలివీ.. గత ఏడాది అత్యధికంగా ఆస్తి పన్ను వసూలు చేసిన కార్పొరేషన్లుల్లో గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజ మహేంద్రవరం ద్వితీయ శ్రేణి నగరపాలక సంస్థల విభాగంలో గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి మొదటి స్థానంలో నిలిచింది. కర్నూలు, విజయనగరం, నెల్లూరు రెండు, మూడు, నాలుగు స్థానాలు సాధించాయి.

సెలక్షన్, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీల విభాగం: మొదటినాలుగు స్థానాల్లో తాడిపత్రి, తాడేపల్లి గూడెం, కదిరి, మదనపల్లె నిలిచాయి.

గ్రేడ్-1, 2, 3 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల విభాగం: వినుకొండ, తాడిగడప, అద్దంకి, రాజాం, గొల్లప్రోలు మొదటి ఐదు స్థానాలు సాధించాయని వివరించారు.

ఇక నుంచి హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తాం

● నెల్లూరులో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ అజితా వేజెండ్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: నగరంలోని హోటళ్ళను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం నగరం లోని పలు హోటళ్లను ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ రియాజ్, బసోటో హోటళ్లను తనిఖీ చేసి ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రియాజ్ హోటల్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బిర్యానీని స్వయంగా పరిశీలించారు. కిచెన్‌లో ఉన్న చికెన్‌ను ప్లాస్టిక్ కవర్లలో ఉంచకూడదని, పెరుగు ప్యాకెట్ ఎక్స్పైరీ డేట్ గడువు ఒక్కరోజుతో ముగుస్తుంటే ఇంకా ఎందుకు వాడకుండా ఉంచారని నిర్వాహకులను ప్రశ్నించారు. పెరుగును ఉదయాన్నే తీసుకొచ్చామని సాయంత్రం వంటకానికి వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్ళ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన తాజా ఆహార పదార్థాలను అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా నిల్వ ఉంచకూడదని సూచించారు. ప్రధానంగా హోటల్లో పరికరాలు, వంటగది, భోజన శాల అత్యంత పరి శుభ్రంగా ఉండాలని, తాజా నాణ్యమైన ఆహార పదా ర్థాలను వినియోగదారులకు అందించాలని ఆదేశిం చారు. మాంసాన్ని నిల్వ ఉంచినా, వినియోగదారుల నుంచి హోటళ్ళపై ఏ ఒక్క ఫిర్యాదు అందినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటల్ రియాజ్, బసట హోటళ్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంప్రూవ్మెంట్ నోటీసులను జారీ చేశారు. రెండు వారాల్లోగా హోటల్‌లను పరిశుభ్రంగా, పరిసరాలను, వంటగదిని అత్యంత పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్ళ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావు, తూనికల కొలతల అధికారి ఐజాక్, ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఈ-చల్లాన కేసు... డేటా ఎవాల్వ్‌కు సుప్రీం నోటీసులు

విజయవాడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ ఈ-చలాన్ల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజియాత్ర యాప్‌ను రూపొందించిన డేటా ఎవాల్వ్ ఆర్బిట్రేషన్ ఆదేశాలపై స్టే విధించింది. అక్రమంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేశారని డేటా ఎవాల్వ్ సంస్థపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. మూడేళ్లకే పరిమితమైన కాంట్రాక్టును అడ్డు పెట్టుకొని చలాన్లు వసూలు చేశారని రూ.37 కోట్లను సొంత ఖాతాలకు మళ్లించారని పిటిషన్ దాఖలు చేసింది. 2018-2021 మధ్య ఒప్పందం ఉందని కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఒప్పందం ముగిసినా అక్రమంగా చలాన్ల నిధులు మళ్లించారని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో డేటా ఎవాల్వ్ సంస్థకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది .తదుపరి విచారణను మే 25కు వాయిదా వేసింది.

హనీ ట్రాప్ విచారణలో ట్విస్ట్ మీద ట్విస్ట్

● కస్టడీలో కింగ్ పిన్ నరేంద్రరెడ్డి ● క్యూలో మరో 40 మంది ఇంటి దొంగలు

● ఆ సిఐలకు వీఆర్‌తోనే సరిపెడతారా?

నిందితులను కోర్టుకు తీసుకు వెళ్తున్న పోలీసులు

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త: సంచలనం సృష్టించిన హానీ ట్రాప్ కేసు పూటకో ట్విస్ట్ మీద ట్విస్ట్‌గా నిలుస్తోంది. ఓ ట్రైనీ ఐపీఎస్ అధికారితో రహస్య విచారణకు శ్రీకారం చుట్టారు. వందలమంది బాధితులు ఈ ఉచ్చులో పడి సర్వం కోల్పోయారు. ధైర్యం చేసి 20 మంది ముందుకు రాగా కేసులు, కోర్టు వివాదాల్లో ఎందుకని చాలా మంది వెనుకడుగు వేశారు. వీరంతా తెరపైకి వస్తే కోట్లాది రూపాయలు దోచుకున్న బాగోతం బయటకు వస్తుంది. ఇప్పటికే రూ.1.4 కోట్ల దాకా లావాదేవీలు జరిగాయని అనంతపురం రూరల్ డీ ఎస్పీ శ్రీనివాసులు స్పష్టం చేసారు. రుద్రంపేట మాజీ ఉపసర్పంచ్ నరేంద్ర రెడ్డి కింగ్ పిన్‌గా చెలామణి అయ్యాడు. చిన్ని అలియాస్ రంగమ్మ నాయుడుతో విభేదాలు ఏర్పడ్డాయి. ఆర్థిక లావాదేవీలు వీరి మధ్య బెడిసి కొట్టాయి. దీంతో ఆమె నుండి విడిపోయి కొత్తగా హనీ ట్రాప్ ను ఇద్దరు యువతులతో కలిసి షురూ చేసాడు. ఈ వ్యవహారంలో పోలీసుల విచారణ మరింతగా స్పీడ్ అందుకుంది. ఈ గలీజ్ దందాలో ముందుగా తెరపైకి హనీ ట్రాప్ ముఠానే అని భావించారు. కానీ తెర వెనుక వీరితో కీలక సంబంధాలు పెట్టుకున్న ఇంటి దొంగలు కూడా ముందు వరుసలో ఉన్నారు. 30 నుండి 40మంది దాకా వీరితో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో బహిర్గ తమైనట్లు తెలిసింది. ఈ హనీ క్రీడలో ఇప్పటికే ఇద్దరు సిఐలు ఔట్ అయ్యారు. 3 టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, రాప్తాడు సీఐ శ్రీహర్షకు కర్నూలు రేంజ్ డీఐజీ ఎదుట హాజరు కావాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ కేసులో ఇంకా కొందరు సిఐలు, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పదుల సంఖ్యలో కానిస్టేబుళ్ళు ఉన్నట్లు అధికారులు ఆధారాలు సేకరించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కొందరు లేడి డాన్ చిన్ని అలియాస్ రంగమ్మ నాయుడుతో కలిసి పంచాయతీలు, సెటిల్మెంట్లు చేయడం, మరికొందరు ఆంటీలు అమ్మాయిలతో కలిసి విలాసాల కోసం టూర్‌లకు వెళ్లడం జరిగినట్లు బహితమైంది. అనంతపురంరూరల్, రాప్తాడు ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది ముఠా సభ్యులతో మాట్లాడిన ఫోన్ సంభాషణ ఆడియో బయటకు పొక్కింది. వీటిని ఆధారంగా చేసుకుని అధికారులు విచారణ వేగవంతం చేశారు. దీంతో పోలీసు వర్గాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. హనీ ఉచ్చు ఎవరెవరి మెడకు చుట్టుకుం టుందోనని ఖాకీలు కలవరపాటుకు గురవుతున్నారు. తమ పేర్లు ఎక్కడ బయటకు వస్తాయోననే చర్చ పోలీస్ శాఖలో హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ కేసులో సంబంధాలు ఉన్న వారికి పోలీస్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనన్న భయాందోళ నలు వారిలో వెంటాడుతూనే ఉన్నాయి. ఈ అంశం ప్రస్తుతం అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో రుద్రంపేట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా పనిచేసిన నరేంద్ర రెడ్డి పేరు కొత్తగా తెరపైకి వచ్చింది. దీంతో హనీ దందా కేసు రాజకీయ రంగు పులుముకోవడంతో కొత్త మలుపులు తిరిగింది. ఈ పాపంలో కింగ్ పిన్ గా వ్యవహరించిన నరేంద్ర రెడ్డి వారితో సన్నిహితంగా ఉండి వారి కార్యకలాపాల్లో ఈయన హస్తం ఉన్నట్లు అంచనాకు వచ్చారు. ప్రస్తుతం వున్న హనీ గ్యాంగ్ విభేదాలొచ్చాయి. దీంతో చీలిక ఏర్పడి ఇద్దరు యువతులతో కలిసి సొంతంగా కొత్త దందాకు తెర లేపారు. సంపన్న వర్గాల నుండి లక్షల రూపాయలు దోచుకున్నారు. దీంతో పోలీసులు ఈయనను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. నరేంద్ర రెడ్డి పాత్ర ముఠా సభ్యులకు ఏ స్థాయిలో ఉందో, సంపన్నుల నుండి నేరుగా ముఠాతో చేతులు కలిపి లక్షణాలు లక్షలు గుంజినట్లు సాగుతున్న ప్రచారం కూడా లేకపోలేదు.

ఇదిలా ఉండగా హనీ ట్రాక్ కేసులో మరో నలుగురు నిందితులైన దబ్బర రాజేష్ నాయుడు, చంద్రకళ, జయమ్మ, అనంత కుమారిలను పోలీసులు శుక్రవారం జిల్లా కోర్టు ఎదుట హాజరు పరిచారు. న్యాయమూర్తి వీరికి 14 రోజులపాటు రిమాండ్ విధించారు. అయితే ఈ నేరాల్లో కీలక పాత్ర పోషించిన ఆ ఇద్దరు సీఐలను కేవలం వేకెన్సీ రిజర్వ్ తోనే సరిపెట్టి చేతులు దులుపుకున్నారనే అపవాదులు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేరాలు చేసిన నిందితులకు భారతీయ శిక్షాస్మృతి సమానంగా ఉంటుందని, మరి పోలీసు అధికారులకు ఈ చట్టాలు వర్తించవా? అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. దీన్నిబట్టి చూస్తే చట్టాలను తమ చుట్టాలు లాగా మార్చుకోవడం పోలీసు శాఖకి చెల్లుబాటు అవుతుందని ప్రచారం జోరుగా సాగుతోంది. తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందే నిన్న భయంతో భవిష్యత్తులో ఎలాంటి నేరాలు జోలికి వెళ్లకుండా ఉండేందుకు శిక్షలు పౌరులతో సమానంగా అందరికీ ఒకేలా వర్తించేలా చర్యలు తీసుకోవాలని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా పోలీసులు అదుపులో ఉన్న రుద్రంపేట మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి గురించి భిన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నగర మాజీ మేయర్ వసీం, వైసిపి నగర అధ్యక్షునితో మీడియా సమావేశం నిర్వహించారు. నరేందర్ రెడ్డికి గత నాలుగేళ్ల కిందటే వైసిపి దూరం పెట్టిందని చెప్పారు. మీడియాలో వైసిపి నాయకుడని పదేపదే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నరేందర్ రెడ్డి కి వైసీపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆయన దగ్గరికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పాడని, అతను టిడిపి పార్టీకి చెందిన వాడుగా వ్యాఖ్యానించారు. అయితే నరేందర్ రెడ్డిని పార్టీకి దూరం పెట్టామంటూ టిడిపి నాయకులు ఖండించారు. ఇలా ఇరు పార్టీల వారు నరేందర్ రెడ్డి తమ పార్టీకి చెందిన వాడు కాదంటూ పరస్పర వ్యాఖ్యానాలు చేయడంతో పొలిటికల్ హీట్ ఎక్కింది.

భారీగా అదనపు జిల్లా జడ్జీల బదలీ

● విజయవాడ ఎసిబి కోర్టు జడ్జి పి.భాస్కరరావును పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జిగా బదలీ

● విజయవాడ ఎసిబి కోర్టు మూడో అదనపు జిల్లా కోర్టు జడ్జిగా తేజోవతి

విజయవాడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా పలువురు జిల్లా అదనపు న్యాయమూర్తులను హైకోర్టు బదిలీ చేసింది. సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) లుగా పనిచేస్తూ జిల్లా, సెషన్స్ జడ్జిలుగా ఇటీవల పదోన్నతి పొందిన పలువురికి కొత్త స్థానాల్లో పోస్టింగ్ ఇచ్చింది. మొత్తం 72 మందిని బదిలీ చేసి, వారికి కొత్త స్థానాలు ప్రకటించింది. వీరందరూ కొత్త స్థానాల్లో మే 7 లోపు బాధ్యతలు తీసుకోవాలని పేర్కొంది. హైకోర్టు రిజిస్ట్రార్ ఇప్పటికే ఈమేరకు నోటిఫికేషన్ జారీ చేశారు. విజయ వాడ రెండో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న న్యాయాధికారి ఎ.సత్యానంద్‌ను ప్రకాశం జిల్లా (ఒంగోలు) ప్రధాన న్యాయమూర్తి(పీడీజే)గా నియమించారు. విజయ వాడ ఏసీబీ కోర్టు న్యాయాధికారి పి.భాస్కరరావును పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు మూడో అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న ఎల్.తేజోవతిని విజయవాడ ఏసీబీ కోర్టు/మూడో అదనపు జిల్లా కోర్టు న్యాయాధికారిగా నియమించారు. తిరుపతి 10వ అదనపు జిల్లా టి.రామచంద్రుడిని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా నియమించారు. గుంటూరు 12వ అదనపు జిల్లా జడ్జిగా ఉన్న న్యాయాధికారి జి.చక్రపాణిని విశాఖల

25-4Pg5.qxd:25-4Pg5.qxd 1/1/02 5:57 AM Page 1

ఆర్థిక రంగానికి 'క్లౌడ్ మిథోస్' ముప్పు!

పలువురు బ్యాంక్ అధికారులతో భేటీ అయిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: క్లౌడ్ మిథోస్ అనే అత్యంత శక్తిమంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ వల్ల భారత బ్యాంకింగ్ రంగానికి ముప్పు పొంచి ఉందని కేంద్ర ఐటి శాఖ గుర్తించింది. వెంటనే అప్రమత్తం అయిన ఆర్థికశాఖరంగంలోకి దిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివిధ బ్యాంకుల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. ఆంత్రోపిక్ అనే ఎఐ స్టార్టప్ అభివృద్ధి చేసిన క్లౌడ్ మిథోస్ సైబర్ భద్రత విషయంలో అత్యంత అధునాతనమైనదిగా పేరుపొందింది. మనుషులు గుర్తించడంలో విఫలమైన వేలాది సైబర్ భద్రతా లోపాలను ఇది గుర్తించినట్లు సమాచారం. కొన్ని ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో 27 ఏళ్లుగా ఉన్న లోపాలను కూడా ఇది బయటపెట్టింది. అందుకే దీన్ని సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు. ఒకవేళ ఇది చెడు ఉద్దేశాలున్న వారి చేతికి చిక్కితే, అధునాతన హ్యాకింగ్ సామర్థ్యాలు పొందినట్లేనని ఆంత్రోపిక్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కొందరు అనధికారికంగా ఈ తిని యాక్సెస్ చేశారన్న వార్తలు ఆందోళన రేపుతున్నాయి. ఈ ముప్పు అసాధారణమైనదని, బ్యాంకులు, ఆర్థిక సంస్థల మధ్య అత్యంత జాగరూకత, సమన్వయం అవసరమని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా పేర్కొంది. బ్యాంకులు తమ ఐటీ వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని, వినియోగదారుల డేటాను కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ ఆదేశించారు. ముప్పును నిజ సమయంలో గుర్తించి, దాని వివరాలను బ్యాంకులు, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వంటి సంస్థల మధ్య పంచుకోవడానికి ఒక బలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. తక్షణమే స్పందించేందుకు వీలుగా ఒక సమన్వయ సంస్థాగత యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఐబిఎకు మంత్రి సూచించారు. కేవలం భారత్‌లోనే కాకుండా, అమెరికా ప్రభుత్వం కూడా మిథోస్ ముప్పుపై వాల్‌స్ట్రీట్ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. మరోవైపు, ఈ కొత్త ఎఐ వల్ల భారత ఆర్థిక రంగానికి ఎంత మేరకు ప్రమాదం ఉందనే అంశంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లుఅధ్యయనం చేస్తున్నాయి.

టీఎంసి గూండాలకు బెంగాల్‌లో చోటివ్వం

రెండోదశ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

కోల్‌కత్తా, ఏప్రిల్ 24: బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ గూండాలకు దాక్కోవడానికి బెంగాల్‌లో ఎక్కడా చోటు దొరకదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ తొలి దశ పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారని, ఇది ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు. ఈ ఓటింగ్ శాతాన్ని చూసి టీఎంసీకి భయం పట్టుకుందని, ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్ర ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయానికి, దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్‌ను బయటకు తీస్తామని హెచ్చరించారు. ఈ రాష్ట్రం విప్లవాల గడ్డ అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత టీఎంసీ గూండాలను ఎవరూ కాపాడలేరని అన్నారు. మమతా బెనర్జీ సాగిస్తున్న అటవిక పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. మొదటి దశలో పోలింగ్ రికార్డు స్థాయిలో నమోదు కావడం పట్ల మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మహిళా వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. బెంగాల్‌లో మహిళలకు గౌరవం, భద్రత, సాధికారత కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. బెంగాల్‌లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మహిళలకు భద్రత కల్పిస్తాం. తప్పు చేసిన వారు శిక్షకు గురవుతారని, మే 4న బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి అన్యాయం, ప్రతి అక్రమత్యంపై ఫైళ్లు తెరుస్తాం. ఇది మోదీ గ్యారెంటీ అని ప్రధాని అన్నారు. బెంగాల్‌లోని ప్రతి సోదరి, కుమార్తె కలలను నెరవేర్చడానికి, వారి జీవితాలను సులభతరం చేయడానికి బీజేపీ కట్టుబడి ఉంది. బీజేపీ మీకు భద్రత ఇస్తుంది. గౌరవం ఇస్తుంది. బీజేపీతోనే మీకు ఐశ్వర్యం లభిస్తుందని మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ప్రతి మహిళ జీవితంలో సంతోషం వస్తుంది. పేద సోదరీమణులకు ఉచిత రేషన్ అందిస్తుంది. ఏ సిండికేట్ కూడా మీ హక్కులను లాక్కోలేదని మోదీపేర్కొన్నారు మహిళా శక్తిపై తనకు పూర్తి నమ్మకం ఉందని, వారు 21వ శతాబ్దపు బెంగాల్‌లో కొత్త చరిత్రను రాస్తారనిఅన్నారు.

ఇకపై మేము టీఎంసీ ప్రభుత్వాన్ని మార్చితీరుతాం, ఇకపై మేము సహించమని బెంగాల్‌లోని ప్రతి మహిళ చెబుతోంది. రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు హామీ ఇస్తున్నామని బీజేపీ మీ కలలను కల్లలు కానీయబోదనిని ప్రధాని మోడీ పేర్కొన్నారు. మహిళలు రాత్రిపూట బయటకు రావద్దని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను కూడా ప్రధాని మోడీ తప్పుబట్టారు. దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ హత్యాచారం ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ఆ ఘోరమైన నేరానికి టీఎంసీ పార్టీయే బాధ్యత వహించాలని అన్నారు. బాధితురాలి తల్లిని తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినట్లు ఆయన గుర్తుచేసారు.

బెంగాల్ తొలివిడతలో 110 సీట్లు మావే: అమిత్ షా

కోల్‌కతా, ఏప్రిల్ 24: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని కేంద్రమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మొదటి దశలో 152 స్థానాలకు పోలింగ్ జరిగిందని, ఇందులో 110కి పైగా స్థానాలను తాము గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొదటి దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైందని, ఇది మోదీ నాయకత్వంలోని అభివృద్ధికి వేసిన ఓటు అన్నారు. అధిక ఓటింగ్ శాతం నమోదు కావడం చూస్తుంటే బెంగాల్ ప్రజలు భయాన్ని వీడి విశ్వాసం వైపు మొగ్గు చూపుతున్నట్లు అర్థమవుతోందని అన్నారు. బెంగాల్ ప్రజలు తమ భవిష్యత్తును తొలి దశలోనే నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని అభివృద్ధి వైపు వారు మొగ్గు చూపారని అన్నారు. దీదీ దిగిపోయే సమయం వచ్చిందని, బీజేపీ అధికారం చేపట్టబోతోందని అన్నారు. బెంగాల్‌లో చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరిస్తామని అమిత్ షా అన్నారు. చొరబాటు రహిత బెంగాల్‌గా మార్చడమే పెద్ద మార్పు అన్నారు. అవినీతి, బుజ్జగింపులు, దోపిడీ నుంచి స్వేచ్ఛ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పాలన బయటి నుంచి ఉంటుందని మమతా బెనర్జీ చేసిన విమర్శలపై అమిత్ షా స్పందించారు. బెంగాల్‌లోనే పుట్టి, బెంగాలీలో చదువుకుని, ఆ భాషను మాట్లాడగలిగేవారే బెంగాల్ తర్వాత ముఖ్యమంత్రిగా అవుతారని అన్నారు. కానీ ఆ అవకాశం మమతా బెనర్జీ మేనల్లుడికి రాదని, బీజేపీ కార్యకర్తకు వస్తుందని అన్నారు.

కోర్టు కాంప్లెక్స్ ఐదో అంతస్తు నుంచి దూకి

న్యాయవాది ఆత్మహత్య

తండ్రి అనుసరించిన కఠిన విధానాలే కారణమని సూసైడ్‌నోట్

కాన్పూర్, ఏప్రిల్ 24 యువ న్యాయవాది కోర్టు భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాల్యంలో తండ్రి అకృత్యాలే కారణమని సూసైడ్ నోట్‌లో ఆరోపించాడు. తన మృతదేహాన్ని తండ్రి తాకకూడదని అందులో పేర్కొన్నాడు. కాన్పూర్‌కు చెందిన 25 ఏళ్ల లాయర్ అయిన ప్రియాన్షు శ్రీవాస్తవ కాన్పూర్‌లోని కోర్టు భవనం ఐదో అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆత్మహత్యకు ముందు శ్రీవాస్తవ వివరణాత్మక సూసైడ్ నోట్‌ను వాట్సాప్‌లో పోస్ట్ చేశాడు. మితిమీరిన తండ్రి కఠినత్వం, బాధాకరమైన బాల్యం అనుభవాలు, ఇష్టం లేని చదువు వంటివి తన ఆత్మహత్యకు కారణాలని పేర్కొన్నాడు. ఆరేళ్ల వయసులో అనుమతి లేకుండా మామిడి రసం తాగినందుకు తండ్రి తన బట్టలు విప్పి ఇంటి నుండి బలవంతంగా బయటకు గెంటేశాడని ఆరోపించాడు. మరోవైపు 2025లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసినప్పటికీ న్యాయ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడంలో ఇబ్బందులు, ఆర్థిక ఒత్తిడి, తండ్రి అనారోగ్యం వల్ల తలెత్తిన బాధ్యతలతో సహా, తన జీవిత పోరాటాన్ని సూసైడ్ నోట్‌లో శ్రీవాస్తవ ప్రస్తావించాడు. తనకంటూ సొంత, వృత్తిపరమైన గుర్తింపు లేకపోవడం, తండ్రి కింద పనిచేయడం పట్ల తీవ్ర నిరాశను వ్యక్తం చేశాడు. మా నాన్న నా శరీరాన్ని కనీసం తాకకూడదని పేర్కొన్నాడు. శ్రీవాస్తవ ఆత్మహత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీస్ అధికారి తెలిపారు. సూసైడ్ నోట్ అంశాలతో పాటు సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాది అయిన శ్రీవాస్తవ తండ్రి తీవ్ర దుఃఖంలో ఉన్నారని మరిన్ని వివరాలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ఇరాన్ బహిష్కృత యువరాజు పహ్లావీపై బెర్లిన్‌లో దాడి!

బెర్లిన్, ఏప్రిల్ 24: ఇరాన్ బహిష్కృత యువరాజు (క్రౌన్ ప్రిన్స్) రెజా పహ్లావీపై జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఓ వ్యక్తి ఎరుపు రంగా ద్రావణం చల్లడం కలకలం సృష్టించింది. దాదాపు 50 యేళ్లుగా స్వదేశం వెలుపలే నివసిస్తున్న పహ్లావీ.. బెర్లిన్‌లోని ఫెడరల్ న్యూస్ కాన్ఫరెన్స్ భవనంలో గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా- ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని విమర్శించారు. టెహ్రాన్ ప్రభుత్వ ప్రవర్తన మారుతుందన్న భ్రమతో కాల్పులల విరమణను పొడిగించినట్లు కనిపిస్తోందని, అది సాధ్యమయ్యే పని కాదని పేర్కొన్నారు. అనంతరం ఆయన భవనం వెలుపలకు రాగానే.. ఓ వ్యక్తి ఎరుపు రంగు ద్రావణాన్ని చల్లాడు. అది పహ్లావీ కోటు, మెడ భాగంపై పడింది. ఈ ఘటనలో ఆయనకేమీ గాయాలు కాలేదు. ద్రావణం చల్లిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అది టమాటా రసం అయ్యుంటుందని భావిస్తున్నారు. పహ్లావీ వయసు 65 యేళ్లు. ఇరాన్ మాజీ షా అయిన మహమ్మద్ రెజా పహ్లావీ కుమారుడు ఈయన. 1979 నాటి ఇస్లామిక్ విప్లవంతో ఇరాన్‌లో మహమ్మద్ రెజా పహ్లావీ పదవీచ్యుతుడయ్యారు. తర్వాత ఆయన కుమారుడు పహ్లావీ దేశ బహిష్కారానికి గురయ్యారు. ఇరాన్‌లో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలని పహ్లావీ ప్రయత్నిస్తున్నారు. ఆ దేశంపై అమెరికా-ఇజ్రాయెల్ మిలిటరీ చర్యను సమర్థిస్తున్నారు. పహ్లావీపై ఎరుపు ద్రావణంతో జరిగిన దాడిని నిరసిస్తూ.. ఆయన మద్దతుదారులు వందల మంది జర్మనీ పార్లమెంట్ భవనం సమీపంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.

ట్రంప్ 'నరకకూపాలు' వ్యాఖ్యలకు ఇరాన్ ఘాటైన కౌంటర్

ముంబయి, ఏప్రిల్ 24: భారత్, చైనాలను నరకకూపాలుగా అభివర్ణిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రీషేర్ చేయడంపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. ట్రంప్‌నకు కొంత సాంస్కృతిక ప్రక్షాళన అవసరమని చెబుతూనే ఓసారి ఇండియా వచ్చి చూడంటూ ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ సోషల్‌మీడియాలో పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతూ అంతర్జాతీయంగా చర్చనీయాంశం అయింది. ముంబైలోని ఇరాన్ రాయబార కార్యాలయం తన అధికారిక ఎక్స్ ఖాతాలో మహారాష్ట్రలోని అద్భుతమైన సంస్కృతిని, భౌగోళిక అందాలను ప్రతిబింబించే ఒక వీడియోను షేర్ చేసింది. ఈ సందర్భంగానే ట్రంప్‌నకు చురకలు అంటిస్తూ ఎవరైనా మిస్టర్ ట్రంప్‌నకు భారత్‌లో అభివృద్ధి, సాంస్కృతిక విలువలు తెలిసేలా ఆయన్ను ఇక్కడకు తీసుకు వస్తే బాగుంటుంది. బహుశా అది ఆయన చేసే పనికిమాలిన వ్యాఖ్యలను తగ్గిస్తుందేమోనని పేర్కొంది. కభీ ఇండియా ఆకే దేఖో.. ఫిర్ బోల్నా (ఒక్కసారి భారత్ వచ్చి చూడు.. ఆప్పుడు మాట్లాడు) అంటూ హిందీలో సమాధానం ఇచ్చింది. అమెరికన్ రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ తన పాడ్‌కాస్ట్‌లో భారత్, చైనాల నుంచి వచ్చే వలసదారులను ఉద్దేశించి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. వీరు తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి పిల్లలనుకంటారు.

పాకిస్థాన్‌లో చిన్నారులకు హెచ్ఐవి బిబిసి స్టింగ్ ఆపరేషన్‌లో చేదునిజాలు

ఇస్లామాబాద్,ఏప్రిల్ 24: పాకిస్థాన్‌లో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంకారణంగా పసిపిల్లలు హెచ్ఐవీ బారిన పడుతున్నారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కనీస నిబంధనలు పాటించకుండా వాడిన సిరంజీలు, కలుషితమైన మందులతో చికిత్స అందిస్తున్న వైనాన్ని ఒక అంతర్జాతీయ మీడియా సంస్థ రహస్యంగా చిత్రీకరించిన డాక్యుమెంటరీ బయటపెట్టింది. బీబీసీ ఇన్వెస్టిగేషన్స్ చేపట్టిన ఈ స్టింగ్ ఆపరేషన్‌లో తౌన్సాలోని తహసీల్ హెడ్ క్వార్టర్స్ (టీహెచ్‌క్యూ) ఆసుపత్రిలో నర్సులు, ఇతర సిబ్బంది పిల్లలకు బట్టల పైనుంచే ఇంజెక్షన్లు ఇవ్వడం, వాడిన సిరంజీలనే మళ్లీ వినియోగించడం, రక్తంతో కలుషితమైన మందుల సీసా నుంచి పలువురు పిల్లలకు మందు ఇవ్వడం వంటి దారుణాలు రికార్డయ్యాయి. సిబ్బంది కొరత, మందుల కొరత కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలుస్తోంది. 2024 నవంబర్ నుంచి 2025 అక్టోబర్ మధ్య కాలంలో తౌన్సాలోనే కనీసం 331 మంది చిన్నారులకు హెచ్ఐవీ సోకినట్లు బీబీసీ తన నివేదికలో పేర్కొంది. గతంలో ఈ ఆసుపత్రిపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం చర్యలు చేపడతామని ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఈ డాక్యుమెంటరీ స్పష్టం చేసింది. మరోవైపు పాకిస్థాన్ వ్యాప్తంగా హెచ్ఐవీ కేసుల సంఖ్య పెరగడంపై వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2025 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు 189 కొత్త హెచ్ఐవీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, ఏప్రిల్ మొదటి 20 రోజుల్లోనే 11 కొత్త కేసులు వచ్చాయని జాతీయ ఆరోగ్య సేవల మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించాయి. బాధితుల్లో పురుషులతో పాటు చిన్నారులు కూడా ఉండటం ఆందోళనను రెట్టింపు చేస్తోంది. ప్రజల్లో అవగాహన పెరిగి పరీక్షల కోసం ముందుకు రావడం వల్లే కేసుల సంఖ్య పెరిగినట్లు కనిపిస్తోందని ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ మేనేజర్ జుబైర్ అబ్దుల్లా తెలిపారు. బీబీసీ విడుదల చేసిన వీడియో ఫుటేజ్‌పై ఆసుపత్రి అధికారులు స్పందిస్తూ ఆ ఆరోపణలను ఖండించారు. తాను బాధ్యతలు చేపట్టక ముందు ఈ ఫుటేజ్ తీసి ఉండవచ్చని లేదా దీన్ని ఎవరో కావాలనే సృష్టించి ఉండవచ్చని ప్రస్తుత మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఖాసిం బుజ్దార్ అన్నారు.

ఇరాన్‌తో యుద్ధంలో 1,200 పేట్రియాట్ క్షిపణులు, వెయ్యి తోమాహాక్స్ వాడిన అగ్రరాజ్యం అమెరికా

వాషింగ్టన్, ఏప్రిల్ 24: ఇరాన్‌తో జరిగిన యుద్ధంలో అమెరికా భారీగా ఖర్చు చేసింది. వైట్‌హౌస్ అంచనాల ప్రకారం ఆ ఖర్చు సుమారు 28 బిలియన్ల డాలర్ల నుంచి 35 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రతిరోజూ అమెరికా ఆ యుద్ధం కోసం సుమారు వంద కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. అయితే యుద్ధం ప్రారంభమైన మొదటి రెండు రోజుల్లోనే అమెరికా దాదాపు 5.6 బిలియన్ల డాలర్ల ఖరీదైన ఆయుధాలను వినియోగించినట్లు తెలుస్తోంది. డిఫెన్స్ డిపార్ట్‌మెంటన అంచనాల ప్రకారం అమెరికా సుమారు 1100 జాయింట్ ఎయిర్ టు సర్ఫేస్ క్షిపణులను ఇరాన్ మీదకు వదలినట్లు తెలుస్తోంది. అమెరికా వద్ద సుమారు 1500 జెఎఎస్ఎస్ఎం-ఇఆర్ క్షిపణులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మిస్సైల్ రేంజ్ దాదాపు 600 కి.మీ., శత్రువుల స్థావరాల్లోకి ఇది దూసుకెళ్తుంది. జెఎఎస్ఎస్ఎం మిస్సైల్ ధర ఒక్కటి సుమారు 11 లక్షల డాలర్లు ఉంటుంది. ఇరాన్‌పై సమరంలో అమెరికా సుమారు 1,000 తోమాహాక్ క్రూయిజ్ క్షిపణులు వాడినట్లు తెలుస్తోంది. ప్రతి యేడాది అమెరికా ఖరీదు చేసే వాటి కంటే పది రెట్లు ఎక్కువగా వాటిని వినియోగించినట్లు అంచనా వేస్తున్నారు. ఒక్కొక్క తోమాహాక్ క్షిపణి ఖరీదు 3.6 మిలియన్ల డాలర్లు ఉంటుంది. తోమాహాక్‌లు లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్లు. 1991లో జరిగిన పర్షియన్ గల్ఫ్ వార్ నుంచి అమెరికా వాటిని వాడుతోంది. అమెరికాకు చెందిన సిఎస్ఐసి ప్రకారం.. ఆ దేశం వద్ద సుమారు 3000 తోమాహాక్ క్షిపణులు ఉన్నట్లు నిల్వల ద్వారా తెలుస్తోంది. ఈ యుద్ధంలో 1200 పేట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను అమెరికా వినియోగించినట్లు ఓ కథనం ద్వారా తెలిసింది. ఒక్కొక్క పేట్రియాట్ మిస్సైల్ ఖర్చు సుమారు 4 మిలియన్ల డాలర్లు ఉంటుంది. 2025 సంవత్సరంలో అమెరికా దాదాపు 600 పేట్రియాల్ క్షిపణులను ఉత్పత్తి చేసింది. ఈ వార్‌లో మరో 1000 ప్రిసిషన్ స్ట్రయిక్ క్షిపణులను కూడా అమెరికా వాడింది. వీటిల్లో ఎటిఎసిఎంఎస్ గ్రౌండ్ బేస్డ్ మిస్సైల్స్ కూడా ఉన్నాయి. సీజ్‌ఫైర్ ఒప్పందం జరగకముందే.. యుద్ధం 38 రోజులపాటు సాగింది. ఈ వార్‌లో అమెరికా 13,000 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.

మంటల్లో పశ్చిమాసియా

సమయం మించిపోతోంది: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

వాషింగ్టన్, ఏప్రిల్ 24: ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అణ్వాయుధాలు వాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమతో ఒప్పందానికి రావాలని.. సమయం మించిపోతోందని టెహ్రాన్‌కు ఆయన హెచ్చరికలు చేశారు. వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్‌తో యుద్ధంలో అణ్వాయుధాలు వాడే ప్రణాళిక తనకు లేదని ట్రంప్ పేర్కొన్నారు. 'నేను ఎందుకు అణ్వాయుధాన్ని ఉపయోగిస్తాను? అది లేకుండానే సంప్రదాయ యుద్ధ పద్ధతుల్ల మేము వారిని ఇప్పటికే నాశనం చేశాం. నేను దాన్ని ఉపయోగించను. అణ్వాయుధాన్ని ఉపయోగించడానికి ఎవరినీ, ఎప్పటికీ అనుమతించకూడదు' అని ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా టెహ్రాన్‌తో ఒప్పందానికి తాను తొందరపడటం లేదని ట్రంప్ పేర్కొన్నారు. త్వరిత పరిష్కారం కంటే స్థిరమైన, దీర్ఘకాలిక ఒప్పందంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. ఇటీవల ముగిసిన రెండు వారాల కాల్పుల విరమణలో ఇరాన్ తన ఆయుధ వ్యవస్థలను పునరుద్ధరించుకొని ఉండవచ్చన్నారు. ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్‌కు సమయం మించిపోతోందని హెచ్చరిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'నాకు చాలా సమయం ఉంది. కానీ ఇరాన్‌కు లేదు, సమయం మించిపోతోంది. ఇరాన్ సైన్యం కుప్పకూలిపోయింది. వారి నాయకులు ఇక మనతో లేరు. దిగ్బంధనం పటిష్ఠంగా ఉంది. ఇకనుంచి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది' అని ఆయన ట్రూత్‌లో రాసుకొచ్చారు.

మొజ్తబా ముఖం, పెదాలకు తీవ్రగాయాలు

ఇప్పటికే మూడు శస్త్రచికిత్సలు :అమెరికా పత్రికల్లో ప్రత్యేక కథనాలు

టెహ్రాన్, ఏప్రిల్ 24: ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, స్పృహలోనే ఉన్నారని చెపుతున్న ఇరాన్ పాలకులు ఆయన తీవ్రంగా గాయపడిన వైనం మాత్రం దాచిపెడుతునానరు. ఒకానొక దాడిలో తీవ్రంగా గాయపడటంతో ఇప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లారు. బయటి ప్రపంచానికి కనిపించకుండా, వినిపించకుండా పాలనలో చురుగ్గా ఉన్నప్పటికీ, దేశంలో అధికారం ఆయన చేతుల్లో నుంచి సైనిక జనరల్స్ వైపు మళ్లింది. ఈ సంచలన విషయాలనుఅమెరికా పత్రిక ఒకటి తన ప్రత్యేక కథనంలో వెల్లడించింది. మొజ్తబా ఖమేనీకి తీవ్ర గాయాలైనప్పటికీ, ఆయన మానసికంగా చాలా చురుగ్గా ఉన్నారు. ఆయన శరీరం తీవ్రంగా దెబ్బతింది. ఆయన కాలికి మూడుసార్లు ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం కృత్రిమ కాలు కోసం ఎదురుచూస్తున్నారని రిపోర్ట్ పేర్కొంది. ఒక చేతికి కూడా శస్త్రచికిత్స జరగ్గా, అది నెమ్మదిగా కోలుకుంటోంది. అన్నింటికంటే ముఖ్యంగా ముఖం, పెదవులు తీవ్రంగా కాలిపోవడంతో మాట్లాడటం కష్టంగా మారిందని, భవిష్యత్తులో ప్లాస్టిక్ సర్జరీ అవసరమని అమెరికా పత్రిక వివరించింది. ఈ గాయాల వల్లే ఆయన ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. బలహీనంగా కనిపించడం ఇష్టం లేకే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఆయనకు సందేశాలు చేరవేయడానికి, ఆయన నుంచి ఆదేశాలు స్వీకరించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. చేతితో రాసిన లేఖలను సీల్డ్ కవర్లలో ఉంచి, కార్లు, మోటార్‌సైకిళ్లపై మానవహారంలా ఒకరి నుంచి ఒకరికి అందిస్తూ ఆయన రహస్య స్థావరానికి చేరవేస్తున్నారు. ఇజ్రాయెల్ తమను గుర్తించి దాడి చేయొచ్చనే భయంతో సీనియర్ అధికారులు కూడా ఆయన్ను కలవడం లేదని రిపోర్ట్ తెలిపింది.

ఇరాక్ మిలీషియా లీడర్ ఆచూకీ ఇస్తే రూ.94 కోట్లు!

నజరానా ప్రకటించిన అమెరికా

బాగ్దాద్, ఏప్రిల్ 24: ఇరాక్‌లో ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న ఓ కీలక మిలీషియా నాయకుడిని పట్టిచ్చేందుకు అమెరికా భారీ నజరానా ప్రకటించింది. కతాయెబ్ సయ్యద్ అల్ షుహాదా అనే ఉగ్రవాద సంస్థకు నాయకుడైన హషీమ్ ఫిన్యాన్ రహీమ్ అల్‌సరాజీ అలియాస్ అబూ వాలా అల్ వాయెలీని అరెస్ట్ చేయడానికి దారితీసే సమాచారం అందిస్తే 10 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ. 94 కోట్లు రివార్డుగా ఇస్తామని ప్రకటించింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన రివార్డ్స్ ఫర్ జస్టిస్ కార్యక్రమం కింద ఈ ప్రకటన వెలువడింది. ఇరాక్, సిరియాలలో అమెరికా దళాలు, దౌత్య కార్యాలయాలపై దాడులకు, ఇరాకీ పౌరుల మరణాలకు వాయెలీ నేతృత్వంలోని గ్రూప్ బాధ్యత వహించాలని అమెరికా ఆరోపించింది. సమాచారం అందించిన వారికి పూర్తి రక్షణతో పాటు, అవసరమైతే పునరావాసం కూడా కల్పిస్తామని స్పష్టం చేసింది. ఇరాక్‌లో ఇరాన్ అనుకూల మిలీషియాలపై ఒత్తిడి పెంచి, వాటిని కట్టడి చేసే కొత్త ప్రధానమంత్రి నియామకాన్ని ప్రోత్సహించే వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అబూ వాలా అల్ వాయెలీ కేఎస్ఎస్ గ్రూప్‌లో చేరకముందు కతాయెబ్ హిజ్బుల్లా కెహెచ్ అనే మరో అమెరికా వ్యతిరేక షియా మిలీషియాలో సభ్యుడిగా ఉండేవాడు. ఆ సమయంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినందుకు అమెరికా దళాలకు పట్టుబడి 2010లో విడుదలయ్యాడు. సిరియా అంతర్యుద్ధం సమయంలో కేఎస్ఎస్ గ్రూప్‌లో చేరాడు. వాయెలీ నాయకత్వం వహిస్తున్న కేఎస్ఎస్ సంస్థ, ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషన

25-4Pg6exHMNWJQE.qxd:25-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:01 AM Page 1

'వార్త' ప్రభావం

టిటిడిలో ఇంజనీరింగ్ పోస్టుల భర్తీలో పారదర్శకత

● మే 10, 11 తేదీలలో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ కోసం మే నెల 10, 11 తేదీలలో ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ పరీక్షల ద్వారా ఎఇఇ (సివిల్), ఎఇఇ (ఎలక్ట్రికల్), ఎఇ (సివిల్), ఎటిఒ (సివిల్) పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడతాయి. పరీక్షల షెడ్యూల్‌ను టిటిడి ప్రకటించింది. ఎఇఇ(సివిల్) మేనెల 10వతేదీ ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు, ఎఇఇ(ఎలక్ట్రికల్) - మధ్యాహ్నం 2.00 గంటల నుండిసాయంత్రం 5.00 వరకు ఎఇ (సివిల్) - 11 వతేదీ ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు, ఎటిఒ (సివిల్) - 11 వతేదీ మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 వరకు నిర్వహిస్తారు.

అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలను ఏప్రిల్ 24 నుండి 29వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ఆన్ లైన్ లో ఎంపిక చేసుకోవాలి. తదుపరి అభ్యర్థులు హాల్ టికెట్లను మే నెల 02 తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అలాగే పరీక్ష షిఫ్ట్ వివరాలను పరిశీలించి, అవసరమైన అభ్యర్థి నిర్ధారణ (కాండిడేట్ కన్ఫర్మేషన్) ప్రక్రియను పూర్తి చేసుకోవాలని టిటిడి కోరింది. హాల్ టికెట్లు, పరీక్షా కేంద్రాలు తదుపరి వివరాలకు టిటిడి వెబ్ సైట్ "హెచ్‌టిటిపిఎస్://టిటిడి-రిక్రూట్‌మెంట్.ఎపిటిఆన్‌లైన్.ఇన్/ టిటిడి రిక్రూట్‌మెంట్/వ్యూస్/టిటిడి ఎగ్జామ్ ప్రిపరెన్షప్. ఎఎస్‌పిఎక్స్‌ను, కాల్ సెంటర్ 155257ను సంప్రదించాలని టిటిడి తెలిపింది. కాగా ఈవిషయంగా "గురువారం" వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం వెలువడింది. దీనిపై టిటిడి స్పందిస్తూ మరో అవకాశం కల్పించడంపై ఇంజనీరింగ్ నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

హథీరాంజీమఠం ఆస్తుల పరిరక్షణకు మానిటరింగ్ వ్యవస్థ రావాలి

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు

తిరుపతి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: వేల కోట్ల విలువజేసే హథీరాంజీ మఠం భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ కళ్లప్పగించి చూస్తూన్నాయని, ఫిర్యాదు చేయాల్సిన హథీరాంజీ మఠం సిబ్బంది, కస్టోడియన్ అర్జునదాస్ మిన్నకుండి పోయారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుపతి యశోదానగర్లోని వేమన విజ్ఞాన కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, ఎ.పుల్లయ్య, ఎస్.జయచంద్రలు పాల్గొన్నారు. ఇటీవల ఆక్రమణకు గురై, నిర్మాణాలు సాగిస్తున్న గాంధీపురంలోని మఠం భూములలో హథీరాంజీ ఉద్యోగులు మఠం భూములలో ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు నాటితే, కబ్జాదారులు మఠం భూములలో బోర్డును తొలగించినా పోలీసులకు ఫిర్యాదు చేయలేని దుస్థితిలో హథీరాంజీ మఠం ఉందని విమర్శించారు. మఠం ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ఉన్నతాధికారులతో మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి నగర నడిబొడ్డున తీర్థకట్ట వీధిలో వందలకోట్లు విలువ చేసే పుష్పతోట అన్యాక్రాంతం కాకుండా సిపిఎం కాపాడిందన్నారు. ఆ తరువాతి కాలంలో సిపిఎం పోరాట ఫలితంగా మహారాష్ట్రలో 296 ఎకరాలు, తమిళనాడులో 162 ఎకరాలు, ఎపిలో 1634 ఎకరాలు ఆస్తులు, ఇతర అనేక ప్రాంతాలలో ఉన్న ఆస్తులకు రికార్డును తయారు చేశారు. నాడు నియమితులైన ఉన్నతాధికారి ముత్తేశ్వరరావు కృషి కారణంగా వేలకోట్ల విలువ చేసే హథీరాంజీ ఆస్తులు పరిరక్షి ంచబడ్డాయని తెలిపారు. మఠం భూములు ప్రజలకు, ప్రభుత్వానికి, మఠానికి, టిటిడికి ఉపయోగపడకుండా ఆక్రమణ దారులు వందల కోట్లు సంపాదించుకోవటానికి వనరుగా మారిపోయిందని అన్నారు. మఠం భూములను రాష్ట్ర ప్రభుత్వం కాపాడి ప్రజోపయోగంగా మార్చాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

29న ఐఓసిఎల్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్‌డ్రిల్

విజయవాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: పరిశ్రమల్లో ప్రమాదాలపై కార్మికులు, ప్రజల్ని అప్రమత్తం చేసే కార్యక్రమంలో భాగంగా ఈనెల 29వతేదీ జి.కొండూరు మండలం కట్టుబడిపాలెంలోని ఐఓసిఎల్ టెర్మినల్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్‌జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. శుక్రవారం రెవెన్యూ, అగ్నిమాపక, కర్మాగారాలు, పరిశ్రమలు, విద్యుత్, కాలుష్య నియంత్రణ, వైద్యఆరోగ్య, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో మాక్‌డ్రిల్ ముందస్తు ఏర్పాట్లపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ రసాయన ప్రమాదాలు సంభవించినపుడు తక్షణ స్పందన, సమన్వయం, ప్రజల రక్షణ చర్యలు అత్యంత కీలకమన్నారు. మాక్‌డ్రిల్ ద్వారా విపత్తులు ఎదురైనపుడు చేపట్టాల్సిన చర్యలను ప్రాక్టికల్‌గా అమలు చేసి లోపాలను గుర్తించి సరిదిద్దుకోవటం సాధ్యమవుతుందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అత్యవసర సమయంలో తమ బాధ్యతలు నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సంఘటనస్థలిలో రక్షణ చర్యలు, బాధితుల తరలింపు, వైద్యసేవలు, అగ్నిమాపకచర్యలు, విద్యుత్ సరఫరా నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా ప్రదర్శించనున్నట్లు జెసి వివరించారు. అధికారులు అందరూ పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

మలేరియా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ: ప్రపంచ మలేరియా దినోత్సవ పోస్టర్‌ను శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ యం. సుహాసిని ఆవిష్కరించారు. జిల్లావైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుహాసిని మాట్లాడుతూ 25వ తేదీ ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యఆరోగ్యసిబ్బంది మలేరియా నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డి.రాజునాయక్, డాక్టర్ ఇందుమతి, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అఫీసర్ డాక్టర్ మాధవినాయుడు, డిపియంఒ డాక్టర్ నవీన్, డాక్టర్‌లు సునీల్, కార్తీక్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలకు హైకోర్టులో ఎదురుదెబ్బ రెగ్యులర్ బెయిల్ పిటిషన్లు డిస్మిస్

విజయవాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలకు విజయవాడ ఏసీబీ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వీరు దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం, ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం వాటిని డిస్మిస్ చేసింది. ఈ కేసు విచారణ కీలక దశలో ఉన్నందున, నిందితులకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్న ప్రాసిక్యూషన్ వాదనతో కోర్టు ఏకీభవించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు నిందితులు రెగ్యులర్ బెయిల్ పొందినప్పటికీ, ఈ ముగ్గురికి మాత్రం న్యాయస్థానం నుంచి ఆశించిన ఫలితం దక్కలేదు. దీంతో వీరు తదుపరి హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ఒకవైపు వీరి నివాసాల్లో ఈడీ సోదాలు జరుగుతుండగానే, మరోవైపు న్యాయస్థానంలో కూడా వారికి ఊరట లభించలేదు.

గజరాజుల విధ్వంసం

● గజగజలాడుతున్న రైతాంగం ● ప్రాణాలు పోయినా పట్టించుకోని అటవీశాఖ అధికారులు ● శాశ్వత పరిష్కారానికి చర్యలు శూన్యం

చంద్రగిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: మదపుటేనుగుల మంద సృష్టిస్తున్న విధ్వంసాన్ని నియంత్రించే శాశ్వత చర్యలు చేపట్టడంలో అటవీశాఖ అధికారులు చేష్టలుడిగి శూన్యవైపు చూస్తున్నట్లు సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నది. తిరుపతి జిల్లా, చారిత్రాత్మక చంద్రగిరి నియోజకవర్గం, సాక్షాత్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ సొంతూరు నారావారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ ఏడాది క్రితం ఏనుగుల దాడిలో ప్రాణాలు కోల్పోయినప్పటికీ సమర్థవంతమైన చర్యలు చేపట్టడంతో అటవీశాఖ అధికారులు విఫలమయ్యారు. గురువారం రాత్రి రామిరెడ్డిపల్లి పంచాయతీ, కూచివారిపల్లిలో సురేంద్ర నాయుడు మామిడితోటలో ఏనుగుల గుంపు ప్రవేశించి బోరు పైపులు, మామిడి చెట్లు, పంటను ధ్వంసం చేశాయి. రాకేష్ మరణించిన నాటి నుండి నేటి వరకు తరచూ గజరాజుల గుంపు లేదా ఒంటరి ఏనుగు గ్రామాలపై పడి పంట పొలాలను నాశనం చేస్తున్నప్పటికీ కట్టడి చర్యలు చేపట్టడంలో, పరిహారం చెల్లించడంలోనూ కంటితుడుపు చర్యలకే పరిమితమవు తున్నారు. రైతన్నలు అప్పులు చేసి, శ్రమకోర్చి పండించిన పంటలతో పాటు వృక్ష సంపదను ధ్వంసం చేస్తున్న ఏనుగుల మందను నిలువరించలేని నిస్సహాయ స్థితిలో రైతన్నలు కొట్టుమిట్టాడు తున్నారు. మానవ తప్పిదాలతో అటవీ ప్రాంతంలో ఆహార కొరతలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో ఏనుగులు, చిరుతలు, ఇతర వన్యప్రాణులు ఆహారం కోసం గ్రామాలపై పడుతున్నాయి. గోవా నుండి తిరుపతి వరకు ఏనుగుల కారిడార్‌గా పరిగణిస్తారు. తమిళనాడులోని ముదిమల, పెరియార్ అభయారణ్యాలతో పాటు పొల్లాచ్చి, కర్ణాటకలోని కౌడన్య, బంతూరు గట్ట, దండేలి, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శేషాచల అడవులు కుప్పం, పలమనేరు చంద్రగిరి నియోజక వర్గంలోని చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళ్యం, చంద్రగిరి మండలాల్లోకి ఏనుగుల రాకపోకలు సీజన్‌ను అనుసరించి సాగిస్తుంటాయి. ఈనేపథ్యంలో 10 ఏళ్ళ క్రితం అటవీశాఖ అధికారులు తలకోన నుండి మూలపల్లి వరకు గల శేషాచల అడవిలో సుమారు 60 కిలోమీటర్లు కందకాలు త్రవ్వించారు. అయితే ప్రస్తుతం ఈకందకాలు పూడిపోయివున్నాయి. దీంతో ఏనుగుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకపోయింది. ఏనుగుల రాకను కట్టడి చేయడానికి చేసిన సోలార్ కంచె ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు, అటవీశాఖ అధికారులు ఏనుగుల రాకను గమనించి భాణాసంఛా పేళుళ్ళు, దివిటీ కాగడాలతో పాటు పెద్ద పెద్ద శబ్దాలతో తరిమికొట్టే స్థితినుండి ఏనుగుల తిరుగుబాటును ఎదుర్కొనే భయానక పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రైతులు కరెంట్ తీగలను ఏర్పాటు చేయగా మూగజీవాలు మరణిస్తుండటంతో కేసులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. అటవీశాఖ, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ ఉమ్మడి సమన్వయంతో రైతులకు పంట మార్పిడిపై ప్రోత్సాహకాలను అందజేసి ప్రోత్సహించగలిగితే కొంత ప్రయోజనం వుండవచ్చనే అభిప్రాయం వుంది. తద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కాగలరని అంటున్నారు. అటవీశాఖ అధికారులు దేశవ్యాప్తంగా ఏనుగుల కట్టడికితీసుకున్న చర్యలను పరిశీలించి ప్రయోగాత్మకంగా అమలు చేయాల్సివున్నది. అదే విధంగా కుంకీ ఏనుగులతో ఏనుగుల మందను అటవీ ప్రాంతంలోకి మళ్ళించే చర్యలను సమర్థవంతంగా నిర్వహించాల్సి వున్నది. ఇందుకు ముందుగా అడవుల్లో వన్యప్రాణులకు ఆహార కొరత లేకుండా చేయాల్సిన బాధ్యతను కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యల ద్వారా ప్రారంభించాల్సి వున్నది. ఆ మేరకు రైతులను పంట నష్టాల నుండి ఆదుకునే దిశగా చర్యలు కుంటారని ఆశిద్దాం.!

శ్వేత డైరెక్టర్ నియామకంలో పారదర్శకత అవసరం

● టిటిడి ఇఒకు డాక్టర్ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ టిటిడి ఉద్యోగుల శిక్షణా సంస్థ (శ్వేత) డైరెక్టర్ నియామకంలో పారదర్శకత పాటించాలని ఎపి చైతన్య వేదిక కన్వీనర్ డాక్టర్ ఎన్.బి. సుధాకర్‌రెడ్డి టిటిడికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిటిడి కార్యనిర్వహణా ధికారికి రాసిన లేఖలో 2024 జులై నుంచి ఖాళీగా ఉన్న శ్వేత డైరెక్టర్ పదవి ఖాళీగా అందని పేర్కొన్నారు. డైరెక్టర్ నియామకం కోసం ఇప్పటివరకు రెండుసార్లు నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ ఎంపిక ప్రక్రియలో అనవసర ఆలస్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలలో చదివిన, ఎంబీఏ, పీహెచ్‌డీ అర్హతలు కలిగి, జాతీయ స్థాయిలో శిక్షణ అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసినప్పటికీ, గతంలో ఇదే తరహా సంస్థలో పనిచేసి ఉండాలి" అనే కారణంతో వారిని పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోందనే సమాచారం ఉందని తెలిపారు. ఇది న్యాయసమ్మత ఎంపిక ప్రక్రియకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సామర్థ్యాలు, నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పడిన శ్వేత సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులతో పాటు విద్యార్థులకు శిక్షణ, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలను విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కాబట్టి, దరఖాస్తు చేసిన అభ్యర్థులలో పారదర్శకంగా షార్ట్‌లిస్ట్ తయారు చేసి, నిష్పక్షపాతంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వ్యక్తిని డైరెక్టర్‌గా నియమించాలని ఆయన కోరారు. శ్వేత సంస్థ ప్రారంభం నుంచి గెస్ట్ ఫ్యాకల్టీగా సేవలందిస్తూ, శిక్షణా కార్యక్రమాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్న తాను, సంస్థ అభివృద్ధి దృష్ట్యా ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

కుటుంబాన్ని మింగేసిన ఆన్‌లైన్ రమ్మీ

అప్పులభారంతో అవమానంతో పైలోకానికి

తిరుపతి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: అనుకున్నరీతిలో సాగిపోయే వ్యాపారం వదలి ఏకంగా మితిమీరిన వ్యసనం ఆన్‌లైన్ రమ్మీకి అలవాటుపడిన వ్యసనపరుడు కుటుంబాన్ని బలిచేసి తానూ ప్రాణాలు తీసుకున్న ఘటనలో పోలీసులు నిజాలు వెలికితీశారు. ఎక్కడా అప్పులు లేకపోవడం..ఉన్నంతలో కుటుంబం సాఫీగా సాగిపోతున్న సమయంలో ఆన్‌లైన్ రమ్మీకి బానిసై కుటుంబాన్ని బలితీసుకున్నాడు. తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గం నారాయణవనం మండలం వెంకటకృష్ణపాలెంలో విషాద ఘటన వెనుక వాస్తవాలను పోలీసులు రాబట్టారు. నెలకొన్న మిస్టరీని వీడించారు. ఆన్‌లైన్ రమ్మీ వ్యసనంతో అప్పులపాలై ఈ ఘాతుకానికి మోహన్‌పాల్పడినట్లు తేల్చారు. ఇంట్లో ఉన్న తల్లి, భార్యను తొలుత బుధవారం మధ్యాహ్నం హత్య చేసి ఆపై ఇద్దరి బిడ్డల ప్రాణాలు బలితీశాడు. చివరకు తానూ రైలుక్రిందపడి ప్రాణాలో కోల్పోయాడు. ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి కేసు మిస్టరీ వీడించారు. ఆన్‌లైన్ రమ్మీ వ్యసనం, అప్పుల భారంతోనే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కొంతకాలంగా ఆన్‌లైన్ రమ్మీకి బానిసైన మృతుడు మోహన్ చివరకు 40 లక్షల వరకు అప్పులు చేసినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఉన్న ఆస్తులు, బంగారం అమ్మి అప్పులు తీర్చినా, ఇంకా అప్పుల ఊబిలోనే కూరుకుపోయాడు. ఈ ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని సమాచారం. ఈ క్రమంలోనే ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో ఆయన మరణానంతరం వచ్చిన ఉద్యోగాన్ని కూడా మోహన్ వదిలేశాడు. అతని భార్య హరిత బ్యూటీపార్లర్, టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఐదు మృతదేహాలకు గురువారమే పోస్ట్‌మార్టమ్ నిర్వహించి, స్వగ్రామంలో అంత్యక్రియలు జరిపారు.

ఆసియా వర్సిటీ ర్యాంకింగ్స్‌లో సెంచూరియన్ యూనివర్సిటీ అద్భుత ప్రవేశం

శ్రీకాకుళం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఒడిశాకు చెందిన ప్రముఖ విద్యా సంస్థ 'సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్' అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. ప్రతిష్టాత్మకమైన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026'లో ఈ విద్యాసంస్థ తొలిసారిగా చోటు సంపాదించుకుంది. ఈ ఏడాది ఆసియాలోని 36 దేశాల నుండి సుమారు 1,405 విశ్వవిద్యాలయాలు పోటీ పడగా, సెంచూరియన్ యూనివర్సిటీ తన అద్భుత ప్రదర్శనతో ఆసియా స్థాయిలో 601-800 బ్యాండ్‌లో నిలిచింది. అలాగే జాతీయ స్థాయిలో (భారతదేశంలో) 94వ ర్యాంకును కైవసం చేసుకుంది.

ఈ ఘనతపై సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుప్రియా పట్నాయక్ స్పందిస్తూ, 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోవడం మా విద్యాసంస్థ ప్రయాణంలో ఒక కీలక ఘట్టం. నాణ్యమైన విద్య, పరిశ్రమలతో అనుసంధానం మరియు సామాజిక ప్రయోజనం చేకూర్చే పరిశోధనల పట్ల మాకు ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. భవిష్యత్తులో గ్లోబల్ పార్టనర్‌షిప్స్, అకాడమిక్ ఎక్సలెన్స్‌ను మరింత బలోపేతం చేస్తాం' అని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి: జాస్తి

విజయవాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: గ్రామపంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా వెలగపూడి సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరుపున ఆయన ఓఎస్‌డి వెంకట కృష్ణను శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా జాస్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామపంచాయతీల్లో పలు సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. పవన్‌కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించటంతోపాటు గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వేగవంతంగా పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. కేంద్రప్రభుత్వ అవార్డులకు ఎంపికయిన స్థానికసంస్థల ప్రజాప్రతినిధులను ఈసందర్భంగా జాస్తి వీరాంజనేయులు అభినందించారు. ఈకార్యక్రమంలో తోకల మురళీమోహన్ స్వామీజీ, యెమినేడి కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో ఇడి అధికారుల సోదాలు

- మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంట్లో విస్తృత తనిఖీలు

తిరుపతిరూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి ప్రారంభమైన తనిఖీలు రాత్రి వరకు కొనసాగాయి. చెవిరెడ్డి కుటుంబ సభ్యులో ఎవరు అందుబాటులో లేనందు ఈడి అధికారులు నిరీక్షించారు. మధ్యాహ్నం చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందుబాటులోకి వచ్చి ఈడి అధికారులకు సహకరించారు. సిట్ నివేదిక ఆధారంగా చర్యలు గత ప్రభుత్వ హయాంలో మద్యం వ్యాపారంలో జరిగిన అక్రమాలపై సిట్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈడి రంగంలోకి దిగినట్లు తెలిసింది. మద్యం తయారీ సంస్థల నుంచి భారీగా నగదు వసూలు చేసి, దారి మళ్లించినట్లు ఆరోఫణలు నేపథ్యంలో ఈ కేసు నమోదైంది.

భారీ బందోబస్త్ మధ్య సోదాలు: చెవిరెడ్డి నివాసం వద్ద భారీ పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఎవరూ లోపలికి వెళ్లకుండా బయటకు రాకుండా ఈడి అధికారి బి.ఎన్.రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పలు రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది.

రికార్డుల పరిశీలన... స్వాధీనం చేసుకునే అవకాశం ఇప్పటికే సిట్ అధికారులు నిర్వహించిన సోదాల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈడి బృందం అదే కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించి రికార్డులను సవిరంగా పరిశీలిస్తుంది. ఏకకాలంలో పలు చోట్ల దాడులు ఈ కేసులో ఆరోఫణలు ఎదుర్కొంటున్న ఇతర వ్యక్తులైన రాజ్ కసిరెడ్డి, ధనంజయరెడ్డి, బాలాజీ గొవిందప్ప, విజయసాయిరెడ్డి నివాసాల్లో కూడా ఏక కాలంలో ఈడి సోదాలు నిర్వహించినట్లు సమాచారం. మరింత సమాచారం వెల్లడి కావాలి సోదాల్లో ఏమేమి స్వాధీనం చేసుకున్నారు. కేసు పురోగతి ఎలా ఉంటుందన్న దానిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం విచారణ కొనసాగుతుంది.

అంగప్రదక్షిణ భక్తులకు అవస్థలు!

● అర్ధరాత్రి గేట్లకు తాళాలు... తెల్లవారుజామున తెరచుకోని గేట్లు ● శనివారం వేకువజామున భక్తులకు తప్పని కష్టాలు

తిరుమల ఆలయం ముందు మూసివేసిన గేట్, దక్షిణమాధవీధిలో మూతబడిన గేట్

శ్రీవారి పుష్కరిణి దక్షిణవైపు గేట్ తాళాలేసిన విజిలెన్స్ సిబ్బంది

తిరుమల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిలువుదోపిడీ సమర్పించుకునే భక్తుల తరువాత అంగ్రపదక్షిణ భక్తులంటే ఎంతో అభిమానమనేది అర్చకులు విశ్వాసం వెలిబుస్తుంటారు.ఎంతో భక్తివిశ్వాసాలతో అంగ్రపదక్షిణ చేసే భక్తులకు కొండపై కొందరు ఆలయ అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అవగాహన రాహిత్యంతో మనోభావాలు దెబ్బతీసేలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని భక్తుల ఆవేదన. వేకువజామున 2.30 గంటలకు శ్రీవారి ఆలయంలో అంగ్రపదక్షిణ చేసే మొక్కుబడుల భక్తులకు అడుగడుగునా అవస్థలు తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ టికెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయడం నుండి పూర్తిగా ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండటంతో ఎక్కడెక్కడ నుంచో సుదూర ప్రాంతాల నుండి ఎన్నో వ్యయప్రయాసల కోర్చి అంగ్రపదక్షిణ దర్శనానికి వస్తున్న భక్తులు కొండకు చేరుకుంటే వారికి కనీస సౌకార్యలు లేకపోగా ఏకంగా ఆలయం ముందు, పరిసరాల్లో గేట్లన్నీ పూర్తిగా మూసి వేస్తుండటంతో మరింతగా జఠిలంగా మారింది. ప్రతిరోజూ 750మంది పురుష, మహిళ భక్తులకు (శుక్రవారం మినహాయించి)వేకువజామున 2గంటలకు అంగ్రపదక్షిణ చేసుకునేలా మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో టిటిడి టోకెన్లు విడుదల చేస్తుంది. ఈ టోకెన్లను తెలుగురాష్ట్రాల వారేగాక కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ ప్రాంతాల భక్తులు కూడా ఆన్‌లైన్‌లో అందుకుని ఆయా రోజుల్లో అంగ్రపదక్షిణకు తిరుమలకు చేరుకొంటారు. ఈ టోకెన్ కలిగిన భక్తులకు కనీసం తలదాచుకునేందుకు గదులు కేటాయించకపోగా యాత్రికుల వసతి సముదాయాల్లో లాకర్లు వసతి కూడా లేకపోతోంది. దీనికంటే మరీ అంగ్రపదక్షిణ భక్తులు వేకువజామున 1గంట ప్రాంతంలో ఆలయానికి పక్కనే ఉన్న స్వామివార

-7_-7.qxd 4/25/2026 12:23 AM Page 1

ఉక్కు వీఆర్ఎస్ చెల్లింపుల్లో తీవ్ర వివక్ష!

- నిధులున్నా బకాయిలు ఆపిన ఆర్ఐఎన్ఎల్
- యాజమాన్యానికి 130 మంది ఉద్యోగుల లీగల్ నోటీసు
- వారంలోగా చెల్లించకుంటే న్యాయపోరాటం

గాజువాక,ఏప్రిల్ 24,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమ (ఆర్ఐఎన్ఎల్)లో స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) పొందిన ఉద్యోగుల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరణ ప్యాకేజీ కింద నిధులు కేటాయించినప్పటికీ, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల్లో తీవ్ర వివక్ష చూపుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు 130 మంది ఉద్యోగులు శుక్రవారం యాజమాన్యానికి లీగల్ నోటీసులు జారీ చేశారు.దశల వారీగా కోత....కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.11,400 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీలో వీఆర్ఎస్ కోసం సుమారు రూ.500 కోట్లు కేటాయించారు. అయితే, దీని అమలులో యాజమాన్యం మూడు రకాల విధానాలను అవలంబించడం గమనార్హం. మార్చి 2025లో విరమణ పొందిన 1,137 మందికి 100 శాతం ప్యాకేజీ చెల్లించగా,సెప్టెంబర్ 2025లో విరమణ చేసిన



464 మందికి కేవలం 50 శాతమే అందజేశారు. తాజాగా మార్చి 2026లో విరమణ చేసిన వారికి కేవలం 25 శాతమే ఇచ్చినట్లు సమాచారం. నిధుల మళ్లింపు ఆరోపణలు వీఆర్ఎస్ కోసం కేటాయించిన నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఇతర అవసరాలకు మళ్లించారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సెప్టెంబర్ బ్యాచ్ మిగతా 8..లో

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా

ఆనందపురం, ఏప్రిల్ 24: ప్రభాతవార్త

ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడారు. సరైన సేవలందుతున్నాయా అని ఆరాతీశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలు పని తీరును సమీక్షించారు. ప్రభుత్వ ఇస్తున్న మందులు, వాటి గడువు తేదీలను చూశారు. రోగులకు ఇస్తున్న మందుల రికార్డును తనిఖీ చేశారు. రూ. 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి మిగతా 8..లో

విద్యార్థులంతా వేడుకలకు సులభంగా చేరుకునేలా ప్రణాళికలు..

- కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తాతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏయూ శతాబ్ది వేడుకలకు విద్యార్థులంతా సులభంగా, నిర్ణీత సమయానికి చేరుకునేలా అధికారులు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తాతో కలిసి శుక్రవారం ఉదయం ఏయూ సమీపంలోని ఎస్.బి.ఐ. వద్ద కోదండరామ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్షించారు. విద్యార్థుల రాక, పార్కింగ్, బస్సు సదుపాయం, రూట్ మ్యాప్, పాసుల జారీ తదితర అంశాలపై వారు చర్చించారు. ఎలాంటి విధానాలు అవలంబించాలో అధికారులకు సూచనలు చేశారు. ఏయూ మిగతా 8..లో

మహిళా విద్యార్థినులకు సైబర్ సెక్యూరిటీ, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నగరంలో వున్న ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల, ఆల్వార్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా విద్యార్థినుల కోసం సైబర్ సెక్యూరిటీ, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను సీమా సిక్రి నిర్వహించారు. ఆమె సురక్షితమైన ఆన్‌లైన్ వినియోగం, సైబర్ ముప్పులను గుర్తించడం, పోక్సో చట్టంలోని రక్షణలు, మరియు ఏ విధమైన దుర్వినియోగానికి గురైనప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాల్సిన అవసరం గురించి వివరించారు. కార్యక్రమాలు ఇంటరాక్టివ్‌గా నిర్వహించబడగా, విద్యార్థినులు చురుకుగా పాల్గొని చర్చల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు మా జాయింట్ సెక్రటరీలు మిగతా 8..లో

విశాఖ పర్యాటకానికి రెక్కలు

- గ్లోబల్ డెస్టినేషన్‌గా ఎదుగుతున్న మహా నగరం బీచ్‌లు, హిల్ స్టేట్స్ సుందరీకరణ పనులు వేగవంతం అడ్వెంచర్, ఈకో, క్రూయిజ్ టూరిజంపై దృష్టి

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సహజ సౌందర్యం, సముద్ర తీరాలు, కొండలు, వారసత్వ ప్రదేశాలతో ప్రసిద్ధి చెందిన విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు వేగవంతమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల అమలు, ప్రైవేట్ భాగస్వామ్యానికి ప్రాధాన్యం మిగతా 8..లో

వార్డుల పునర్విభజనపై హైకోర్టు విచారణ

- కేంద్ర సూచనలు కోరాలని ఆదేశం

(ప్రభాతవార్త విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వార్డుల డిలిమిటేషన్ అంశంపై దాఖలైన వ్యాజ్యాలపై విచారణ కొనసాగింది. 2026కు సంబంధించిన పిటిషన్లలో పలు న్యాయవాదుల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వ లిఖితపూర్వక సూచనలు అవసరమని అభిప్రాయపడింది. అదనపు సొలిసిటర్ జనరల్ ద్వారా పూర్తి సమాచారం సేకరించాలని కోర్టు ఆదేశించింది. జనాభా లెక్కల నిబంధనల ప్రకారం 2025 డిసెంబర్ 31 నాటికి ఉన్న పరిపాలనా యూనిట్లను ఫ్రీజ్ చేయాలన్న అంశంపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మున్సిపల్ వార్డుల పునర్విభజన చర్యలు జనగణన నియమావళికి లోబడవని, అందువల్ల ఈ ప్రక్రియకు ఎలాంటి నిషేధం లేదని అడ్వకేట్ జనరల్ వాదించారు. ఈ అంశంపై తదుపరి విచారణను ఏప్రిల్ 27కు వాయిదా వేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది

సీఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన.. శాంక్టమ్ రిసార్ట్‌ని కూల్చేయండి

- జీవీఎంసీకి హైకోర్టు ఆదేశాలు
- జీవీఎంసీ కమిషనర్ నోటీసులిచ్చినా అడ్డుకున్న ఏపీటీడీసీ
- నిబంధనల ఉల్లంఘనపై స్థానిక సొసైటీ పిల్

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

ఏపీ పర్యాటక శా ఖఅనుమతులిచ్చిన భవన నిర్మాణాల్ని కూల్చేయాలంటూ హైకోర్టు ఆదేశాలివ్వడం సంచలనమైంది. ఇందులో రాజకీయ పెద్దలకు వత్తాసు పలికిన ఏపీటీడీసీకీ కోర్టు అక్షింతలు వేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు మిగతా 8..లో

యువత కష్టం.. అవకాశం కలిసినప్పుడే విజయం సాధ్యం..

- గోపాలపట్నంలో నిర్వహించిన జాబ్‌మేళాలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి అవకాశాలు, ఉపాధి

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నిరుద్యోగ యువత కష్టం.. దానికి తగ్గ అవకాశాలు కలిసి వచ్చినప్పుడే విజయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమవడం అభినందనీయమన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి కనీసం నాలుగు జాబ్ మేళాలు నిర్వహించి, మిగతా 8..లో

ప్రతిభతో మహిళలు రాణిస్తున్నారు..

- బీచ్ రోడ్ మహిళా స్ఫూర్తిని చాటిచెప్పిన వుమెన్ వాక్థాన్..
- నాయకత్వంలో మహిళలను మరింత ప్రోత్సహించాలి..
- విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్..

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బీచ్ రోడ్డులో నిర్వహించిన "వనితా వేవ్ 100" ఉమెన్స్ వాక్థాన్ మహిళా శక్తిని ప్రతిబింబిస్తూ విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ, మహిళలు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా మిగతా 8..లో

విశాఖ నుంచి అంతర్జాతీయ క్రూయిజ్ ప్రారంభం

- ఆంధ్రప్రదేశ్ టూరిజానికి కొత్త దిశ
- ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. వినయ్ మోహన్

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ టూరిజం రంగంలో కీలక మైలురాయిగా నిలిచే విధంగా విశాఖపట్నం నుంచి అంతర్జాతీయ క్రూయిజ్ ప్రయాణం ప్రారంభమైంది. "సిటీ ఆఫ్ డెస్టినీ"గా పేరుగాంచిన విశాఖను అంతర్జాతీయ క్రూయిజ్ మ్యాప్‌పై నిలిపే ఈ ప్రయత్నం రాష్ట్రానికి గర్వ కారణంగా నిలుస్తోందని ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏపీ టూరిజం అధ్యక్షులు కె. వినయ్ మోహన్ వివరించారు. ఈ క్రూయిజ్ 14 రోజుల పాటు

సాగుతూ పర్యాటకులకు విశిష్ట అనుభవాన్ని అందించనుందని పేర్కొన్నారు. ప్రయాణం విశాఖపట్నం నుంచి ప్రారంభమై చెన్నై, ఫుకెట్, లాంగ్కావి, సింగపూర్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మిగతా 8..లో

ప్రత్యర్థులతో వ్యాపార సంబంధాలే ముద్దు.. వైసీపీ బలోపేతంపై శ్రద్ధ లేదాయే..!

- పార్టీపై దృష్టిసారించింది ముగ్గురు మాత్రమే..
- మిగిలిన నేతలకు పట్టడం లేదు
- సమీపిస్తున్న స్థానిక సమరం అయినా పార్టీ బలోపేతంను పట్టించుకోని జిల్లా నాయకత్వం

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ప్రతిపక్షంలో వుంటూ.. అధికార కూటమ్మిని ఎండగొట్టాల్సిన వైసీపీ నేతలు స్వంత వ్యాపారాలపైనే దృష్టిసారించినట్టు తెలుస్తోంది. అదీ కూడా కొంతమంది వైసీపీ నేతలు అధికారపక్షంలో వున్న తమ్ముళ్ళతో వ్యాపార సంబంధాలు కొనసాగించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూటమ్మి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్ళు అవుతోంది. ఈ రెండేళ్ళ కాలంలో అమలు చేసిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో పాటు అమలు చెయ్యని ఎన్నికల్లో హామీ ఇచ్చిన వివిధ పథకాలపై నిలదీయాల్సిన సమన్వయం చేయాల్సినకొంత మంది నేతలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ.. తూతూ మంత్రంగానే వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. వైసీపీ అధినాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిస్తేనే ఏదో తూతూ మంత్రంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు తప్ప.. స్థానిక సమస్యలపైన కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కూటమ్మి ప్రభుత్వం చేపడతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్వంతంగా ఆందోళన మిగతా 8..లో

8 వ పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పోషణ ప్రాముఖ్యత, ప్రధాన ఉద్దేశ్యాలపై సమావేశం.. జీవిన విధానంలో మార్పుల కొరకు ప్రభుత్వం అవగాహన పై చేపడుతున్న కృషిని వివరించిన ఎమ్మెల్యేఈరోజు అంబికా బాగ్ కళ్యాణ మండపంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహార పక్వాడా ముగింపు కార్యక్రమం లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న కూటమి ప్రభుత్వ ఆశయాలు కనుగంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. చిన్నారుల్లో పోషకాహారులు, చిరుధాన్యాల ప్రయోజనం వినియోగంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోషక ఆహారాలు లో చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల విటమిన్లు, ప్రోటీన్లు లభిస్తాయని ,రక్త అభివృద్ధి, రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు జీవక్రియ మెరుగుపరచడంతో శరీరం సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎసిడిపిఓ నీలిమ గారు, అడిషనల్ సిడిపిఓ శ్రీ లత, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

బృహత్ ప్రణాళిక రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష

- పాల్గొన్న వియంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ యన్ తేజ్ భరత్

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

వియంఆర్‌డిఎ సమావేశ మందిరంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దారితీసే ప్రాధాన్యత బృహత్ ప్రణాళిక రహదారి పనుల ప్రగతిపై మెట్రోపాలిటన్ కమిషనర్ యన్ తేజ్ భరత్ అంశాల వారీగా జరిపిన సమీక్షలో ప్రస్తుత పరిస్థితుల్లో తీగి కొరత ఉన్న సరే ఇతర ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించి అనుకున్న నిర్దిష్ట సమయానికే రహదారులను పూర్తి చేయాలని, అడవివరం శొంఠ్యాం మరియు నేరేళ్ళవలస కొత్తవలస రహదారుల్లో అర్హులైన మిగిలిన యజమానులందరికీ సమన్వయంతో 1మే నాటికి పంపిణీలు పూర్తిచేయాలని, అదేవిధంగా మే 15 నాటికి అడవివరంశొంఠ్యాం రహదారిలో అసంపూర్తిగా ఉన్న కల్వర్ట్స్ నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. బోయ పాలెం కాపులుప్పాడ రహదారి చివరి బిటుమినస్ కాంక్రీట్ లేయర్ పనులను మే మొదటి వారంలో, అదేవిధంగా అడవివరం శొంఠ్యాం రహదారి చివరి బిటుమినస్ కాంక్రీట్ లేయర్ పనులను మే రెండవ వారంలో ప్రారంభించాలని, అన్ని రహదారుల్లో మిగిలి ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా సంస్థ ఆదేశించారు. వేపగుంట పినగాడి రహదారి నిర్మాణంలో భాగంగా మిగిలిఉన్న కట్టడాలకు పరిహారాన్ని పంపిణీ పూర్తి చేయాలని, ప్రార్థన మందిరాలు మరియు ఆలయ సంబంధ సమస్యలను రెవెన్యూ శాఖ సహాయంతో పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారిణి శిల్పా, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు దుర్గా ప్రసాద్, సుధీర్, ప్లానింగ్ అధికారులు కిషోర్, మోనిక సిబ్బంది, ప్రతినిధులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి..

- ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఈ నెల 28న తర్లువాడలో జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. గూగుల్ డేటా సెంటర్ ఏఐ హబ్ కు శంకుస్థాపన చేసేందుకు విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలన్నారు. గూగుల్ ప్రతినిధులతో, అధికార యంత్రాంగం సమన్వయం చేసుకొని పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత డ్యూటీ అధికారులంతా గూగుల్ డేటా సెంటర్ ప్రాంతాన్ని పరిశీలించాలని, అక్కడి అవసరాలకు తగ్గట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సుమారు వెయ్యి మంది కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నారని, దానికి తగ్గట్లు పార్కింగ్ వసతి, తాగునీరు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నిర్ణీత సమయంలోగా హెలిప్యాడ్‌ను నిర్మించాలని, తాత్కాలిక రోడ్ పనులను పూర్తి చేయాలని చెప్పారు. దుమ్మూధూళి రేగకుండా నీటిని పిచికారీ చేయాలని, ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ చూసుకోవాలని సూచించారు. డేటా సెంటర్ ప్రాంతానికి చేరుకునే వారికి, పార్కింగ్ చేసుకునే వారికి తెలిసేలా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా వచ్చే అవకాశం ఉన్నందున

గ్రీన్ రూమ్‌ల ఏర్పాటు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్యూటీ పాసులు, వెహికల్ పాసుల గురించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని జేసీకి సూచించారు.27వ తేదీ సాయంత్రం వీఈఆర్ సమావేశంశతాబ్ది వేడుకల అనంతరం 27వ తేదీ సాయంత్రం మిగతా 8..లో

ong-8_ong-8.qxd 4/25/2026 12:24 AM Page 1

మొదటిపేజీ తరువాయిలు

ప్రతిభతో మహిళలు రాణిస్తున్నారు..

విద్యా రంగంలో మహిళల భాగస్వామ్యం, నాయకత్వ పాత్రలు పెరుగుతుండటం సంతోషకరమని అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 30 శాతానికి పైగా మహిళలు కీలక నాయకత్వ స్థానాల్లో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంకా ఎక్కువ మంది మహిళలు వర్క్‌ఫోర్స్‌లోకి రావడమే కాకుండా ఉన్నత స్థాయి నాయకత్వ స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ, మహిళా సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల్లో మహిళల పాత్రకు ఈ వనితా వేవ్ నిదర్శనమని అన్నారు. విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, వార్డెన్స్, విభాగాధిపతులు వంటి కీలక బాధ్యతల్లో మహిళలు సమర్థంగా సేవలందిస్తున్నారని వివరించారు. కాళీమాత ఆలయం నుండి ఆంధ్రవిశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వరకు సాగిన ఈ వాక్‌థాన్‌లో పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను శ్రీభరత్ వీక్షించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా జుంబా నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు, యోగా ఆసనాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం నగరంలో మహిళా సాధికారతకు, యువతలో స్ఫూర్తి నింపేలా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య పి. కింగ్, సమన్వయకర్త ఆచార్య ఏ. పల్లవి, ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత కష్టం... అవకాశం కలిసినప్పుడే విజయం సాధ్యం..

ఒక్కో మేళాలో సుమారు 1500 మంది యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ప్రత్యేక చర్యలు తీసుఉంటున్నారని, యువతను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. యువత జీవితంలో విజయాన్ని సాధించాలంటే కష్టం మాత్రమే కాకుండా, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ అన్నారు. కష్టం.. అవకాశం కలిసినప్పుడే ఫలితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "సిట్యుయేషనల్ అవేర్నెస్"తో ప్రతి యువకుడు అప్రమత్తంగా ఉండి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. చిన్న వయస్సు నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని ప్రేరణనిచ్చారు. ఈ జాబ్ మేళాకు ఉత్తరాంధ్రతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువత హాజరై, పలు కంపెనీల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ అవకాశాలు: గణబాబుప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. గత సంవత్సరం ఇదే వేదికపై నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా సుమారు 70 మంది విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయడం గర్వకారణమన్నారు. సాధారణంగా ఇంజినీరింగ్ కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో జరిగే నియామకాలను ప్రభుత్వ పాఠశాల స్థాయికి తీసుకురావడం విశేషమన్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన జాబ్ మేళాలకు విశేష స్పందన లభించిందని తెలిపారు. గోపాలపట్నంలో తొలి మేళాకు సుమారు 3,000 మంది హాజరయ్యారని, 50కి పైగా కంపెనీలు పాల్గొన్నాయని చెప్పారు. ఐటీఐ జంక్షన్‌లో జరిగిన మేళాలో 2,108 మంది హాజరై 839 మంది ఎంపిక కాగా, తదుపరి మేళాలో 605 మందిలో 227 మంది ఎంపికయ్యారని వివరించారు. మల్కాపురంలో నిర్వహించిన మేళాలో 1,035 మంది హాజరై 419 మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, హెచ్ఆర్ బృందాల సహకారం వల్లే ఈ అవకాశాలు సాధ్యమవుతున్నాయని, వారికి, కార్యక్రమంలో భాగమైన మున్సిపల్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కష్టపడి ప్రయత్నిస్తే ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు లభిస్తాయని గణబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఛాముండేశ్వరరావు, జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి అరుణ, ఇతర అధికారులు, కంపెనీల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యర్థులతో వ్యాపార సంబంధాలే ముద్దు.. వైసీపీ బలోపేతంపై శ్రద్ధ లేదాయే..!

చేయలేని దిక్కులేని స్థితిలో ఇక్కడున్న నాయకత్వం వున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. "కూటమి నేతల నుంచి కక్షసాధింపు చర్యలు ఎదుర్కొంటున్న ద్వితీయ శ్రేణి నేతలకు కూడా ధైర్యం చెప్పాల్సిన "స్థానిక నాయకత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ.. నాటకీయంగా ఫోటోలకు మాత్రమే ఫోజులిస్తున్నట్టు తెలుస్తోంది. 2029లో అధికారంలోకి తెచ్చేందుకు.. ప్రజల మధ్య వుండేందుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ... కార్యక్రమాలను చేపట్టాలని ఆ పార్టీ రాష్ట్ర అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నప్పటికీ.. పార్టీలో వున్న కొందరు నేతలు మాత్రం ప్రత్యర్థి పార్టీల్లో వుండే నేతలతో కలిసి వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమైనట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ద్వితీయ శ్రేణి నేతలను ప్రోత్సహిస్తూ.. పార్టీని బలోపేతం చేయాల్సిన ఇక్కడున్న నాయకత్వం.. అవేమీ పట్టించుకోవడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది. కాగా, రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపునకు మాత్రం మొక్కుబడిగా కార్యక్రమాలు చేపడుతూ ఆ కార్యక్రమాల్లో మాత్రమే భాగస్వామ్యమవుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐదారు నెలల్లో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశముంది. "స్థానిక సమరాన్ని వైసీపీ సత్తా చాటాలంటే.. అందర్నీ కలుపుకొని పోవాల్సిన అవసరముంది. దీంతో పాటు స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవశ్యకత కూడా వున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఇక్కడ నాయకత్వానికి మాత్రం అవేమీ పట్టడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇదే విధంగా వ్యవహరిస్తే.."స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదంటూ పలువురు చెబుతున్నారు.బలోపేతంపై దృష్టిసారించేది కొందరు మాత్రమే..వైసీపీని బలోపేతంపై దృష్టిసారిస్తూ.. ఆయా నియోజకవర్గాల్లో అత్యధికంగా కార్యక్రమాలను చేపడుతున్నది కొందరు నేతలు మాత్రమే అన్నది తెలుస్తోంది. గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్‌లు ఆయా నియోజకవర్గాలు, పార్టీ ఇచ్చే బాధ్యతలు పరంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అధికార పార్టీని ఎండగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. గాజువాకలో"స్థానిక సమస్యలపై ఆందోళన కార్యక్రమాలను చేపడుతూ.. ప్రజలకు మరింత దగ్గరవుతున్నారు తిప్పల దేవన్‌రెడ్డి. ప్రజలతో భాగస్వామ్యమవుతూ.. పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆ పార్టీలో వున్న కొందరు నేతలు వివరిస్తున్నారు.

విశాఖ నుంచి అంతర్జాతీయ క్రూయిజ్ ప్రారంభం

గమ్యస్థానాలను కలుపుతుందని తెలిపారు.ప్రయాణ వివరాలు..జూలై 15న విశాఖపట్నం నుంచి ఘనంగా ప్రారంభమైన ఈ ప్రయాణం మొదట సముద్ర మార్గంలో చెన్నై చేరుకుంటుంది. అక్కడి నుంచి ప్రయాణికులు మూడు రోజుల పాటు హైసీస్‌లో నౌకలో వినోదం, విశ్రాంతి, స్పా, డెక్ స్పోర్ట్స్ వంటి సౌకర్యాలను ఆస్వాదించే అవకాశం ఉంటుంది. జూలై 22న ఫుకెట్ చేరుకున్న క్రూయిజ్, అక్కడ ఒకరోజు అదనపు నిలయం కల్పించడం ద్వారా పర్యాటకులకు ద్వీప సౌందర్యాన్ని పూర్తిగా అనుభవించే అవకాశం ఇస్తుంది. అనంతరం లాంగ్కావి, కౌలాలంపూర్ సమీపంలోని పోర్ట్ క్లాంగ్ ద్వారా ప్రయాణించి చివరగా జూలై 27న సింగపూర్ చేరుకుంటుంది. జూలై 28న తుది దిగ్విజయం (డిసెంబార్కేషన్) జరుగుతుందని ఏపీ టూర్స్ అండ్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె వినయ్ మోహన్ వివరించారు.ముఖ్య ఆకర్షణలు..చెన్నై-ఫుకెట్ మధ్య మూడు రోజుల సముద్ర ప్రయాణం ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని వినయ్ మోహన్ తెలిపారు. ఫుకెట్‌లో రెండు రోజుల విస్తృత విహారం ఉంటుందని, వీటితో పాటు నౌకలో లగ్జరీ సదుపాయాలు, వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. దక్షిణాసియాలోని ప్రధాన పర్యాటక కేంద్రాలను ఒకే ప్రయాణంలో దర్శించే అవకాశం ఉందని తెలిపారు. పర్యాటక రంగానికి ఊతం ఈ అంతర్జాతీయ క్రూయిజ్ ప్రారంభమని, విశాఖపట్నం స్థానాన్ని దక్షిణాసియాలో ప్రముఖ సముద్ర పర్యాటక కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగు. ముఖ్యంగా సీఐఐ సమావేశం తర్వాత ప్రారంభమైన ఈ ప్రయత్నం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడనుందని వినయ్ మోహన్ వివరించారు.ప్రయాణికులకు సూచనలు..ఈ ప్రయాణంలో థాయిలాండ్, మలేషియా, సింగపూర్ దేశాలను సందర్శించే క్రమంలో పాస్‌పోర్ట్‌కు కనీసం 6 నెలల గడువు ఉండటం అవసరం. వీసా నిబంధనలు ముందుగానే తెలుసుకోవడం మంచిది. ఈ క్రూయిజ్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్ టూరిజానికి ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించగా, విశాఖపట్నం అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రాముఖ్యతను సంతరించుకుందని వినయ్ మోహన్ వివరించారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి..

నోవాటెల్ వేదికగా నిర్వహించనున్నవీఈఆర్(విశాఖ ఎకనామిక్ రీజియన్) ద్వితీయ సమావేశానికి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లను ఆదేశించారు. సంబంధిత ప్రాజెక్టులు, ఇతర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించుకోవాలని, వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖులతో జరిగే డిన్నర్ కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వీఈఆర్ లో భాగస్వామ్యమయ్యే అధికారులు, ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలన్నారు.సమావేశంలో జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లు కేతన్ గార్గ్, తేజ్ భరత్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీ విజయ్ మణికంఠ, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు శేషశైలజ, సంగీత్ మాధుర్ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన..

శాంక్టమ్ రిసార్ట్‌ని కూల్చేయండి

జరిపారంటూ స్థానికుల ఆరోపణలపై జీవీఎంసీ కమిషనర్ వాటిని తొలగించాలంటూ ఇచ్చిన ఆదేశాల్ని ఏపీటీడీసీ తక్షణమే అమలు చేయాలని న్యాయస్థానం తాజాగా ఆదేశించింది. తొట్లకొండలో ప్రాంతంలో కోస్తా నియంత్రణ మండలి (సీఆర్ జెడ్) నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన శాంక్టమ్ రిసా ర్టును తక్షణమే కూల్చేయాలంటే స్థానిక మహిళ వేసిన పిటిషన్ ను కోర్టు తీవ్రంగా పరిగణించి నిర్మాణాల్ని తొలగించాలని కోర్టు ఆదేశించింది. కాపులుప్పా డనర్వే నంబర్ 314లోని 24ఎకరాల విస్తీర్ణంలో ఏపీటీడీసీ చాలా కాలం క్రితం తొట్లకొండకు వచ్చే పర్యాటకుల కోసం చిన్న రెస్టారెంట్ ఏర్పాటు చేసింది. ఆ ప్రాంతం సీఆర్ జెడ్ పరిధిలో ఉండడంతో పక్కా నిర్మాణాలు చేపట్టడానికి అవకాశం లేదు. దానిని ఏపీ టీడీసీ లీజుకిచ్చింది. లీజుదారుడి నుంచి రాజకీయ నేతలు ముగ్గురు సబ్ లీజుకు తీసుకున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం. ఈ విషయం తెలిసినా ఏపీటీడీసీ అధికారులు లీజు రద్దు చేయలేదు. ఆ

చి న్నరెస్టారెంట్ ను సబ్ లీజుదారులు త మఇష్టారాజ్యంగా మార్చేశారు. స్విమ్మింగ్ పూల్, ఏసీ గదులు, రెస్టారెంట్ వంటివి నిర్మించి, సీఆర్ జెడ్ నిబంధనలు ఉల్లంఘించారు. ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించారు. అక్కడ మద్యం విక్రయించడానికి ఏపీటీడీసీ రాయితీ ధ ర(పర్యాటకుల కోసం)పై లైసెన్స్ తీసుకుంటే దానిని కూడా నేతలు తమ చేతుల్లో పెట్టుకుని ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయించారు.అడుగడుగునా ఉల్లంఘనే..ఆయా నిబంధనల ఉల్లంఘనల్ని విశాఖ ఫిషర్ విమెన్ డ్రై పిష్ కోఆపరేటివ్ సొసైటీ 2018లోనే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లింది. వారు చర్యలు తీసుకోకపోవ డంతో ఆ సంఘం హైకోర్టులో కేసు వేసింది. ఆ తరు వా తదీంతో పాటు మరికొన్ని బీచ్ రెస్టారెంట్ల నిబంధనల ఉల్లంఘనలపై జనసేన నే తపేతల మూర్తి యాదవ్ కేసులు వేశారు. తప్పులు సరిచేసుకోవాలని జీవీఎంసీ అధికారులు అనేక అవకాశాలిచ్చారు. కానీ ఏపీటీడీసీ అధికారులు పట్టించుకోలేదు. ఆయా నిర్మాణాలకు ఎవరి నుంచి అనుమతులు తీసుకున్నారో చూపించా లని కోరినా ఎటువంటి పత్రాలూ సమర్పించ లేకపో యారు. పైగా తమది ప్రభుత్వ కార్పొరేషన్ అని, నిబంధనలు తమకు వర్తించవని ఏపీటీడీసీ అధికారులు వాదించారు. ఇవన్నీ పరిశీలించిన హైకోర్టు చట్టం ముందు అంతా సమానమేనని, దానికి ఎవరూ అతీతులు కారని ప్రత్యేకంగా పేర్కొంటూ శాంక్టమ్ రెస్టారెంట్ లో అక్రమ నిర్మాణాలన్నీ తొలగించాలని గురువారం తీర్పునిచ్చింది. మూడు వారాల్లో తొలగింపు పూర్తి కావాలని జీవీఎంసీని ఆదేశించింది. ఏపీటీడీసీ ఇ కపైనైనా ఇలాంటి రుబాబు పనులు చేయకుండా, బీచ్ మార్గంలో నిబంధనలకనుగుణంగా జీవీఎంసీ వ్యవహరించాల్సిందే.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా

తెలుసుకున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో విశాలమైన స్థలం ఉన్నందున భవిష్యత్ లో అధునాతన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురా వచ్చని గంటా పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా పరిష్కారం కావాల్సిన అంశాలుంటే తన దృష్టికి తేవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సబీనా, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, కె.శ్రీకాంత్ రాజు, మీసాల సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, కాకర రమణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులంతా వేడుకలకు సులభంగా చేరుకునేలా ప్రణాళికలు..

వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు వేదిక వద్దకు ఎలా చేరుకోవాలని, డే స్కాలర్స్, అఫిలియేటెడ్ కాలేజీల విద్యార్థులు ఎలా రావాలి అనే అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. బస్సుల రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రాంతానికి ఎలా చేరుకోవాలని, విద్యార్థులు వేదిక వద్దకు ఎలా వెళ్లాలి, వారు ఎక్కడ కూర్చువాలి అనే అంశాలపై అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందరికీ రిజిస్ట్రేషన్ చేసి పాసులు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏయూ, పోలీసు, రెవెన్యూ, డ్యూటీ అధికారులు సమన్వయం వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. జేసీ గొబ్బిళ్ల విద్యాధరి, ట్రాఫిక్ ఏడీసీపీ ప్రవీణ్ కుమార్, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, ఏయూ అధికారులు పాల్గొన్నారు.

మహిళా విద్యార్థినులకు సైబర్ సెక్యూరిటీ, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు

కిశోర్ దాసరి, లక్ష్మి ముక్కావిల్లి మార్గదర్శకత్వంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్స్ డా. ఎం. కసులమ్మ మరియు డా. జగదీశ్వర్ రావు గార్లకు వారి సహకారం కోసం మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే కార్యక్రమాల విజయవంత నిర్వహణలో సహకరించిన వాలంటీర్లు కరణ్, జీవన్, రవి కిరణ్, కళ్యాణ్ తదితరుల సేవలను అభినందించారు.

విశాఖ పర్యాటకానికి రెక్కలు

ఇస్తోంది.కొనసాగుతున్న పనులు..ఆర్‌కే బీచ్, కైలాసగిరి, యారాడ బీచ్, అరకు లోయ వంటి ప్రదేశాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. పర్యాటకులకు మెరుగైన అనుభవం అందించేందుకు రోప్‌వేలు, వ్యూయింగ్ డెక్కులు, రిసార్ట్‌లు, వాటర్ స్పోర్ట్స్ సౌకర్యాలు అభివృద్ధి చేస్తున్నారు. క్రూయిజ్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం, ఈకో టూరిజం రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విశాఖను గ్లోబల్ టూరిజం మ్యాప్‌పై నిలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రహదారులు, పార్కింగ్, శుభ్రత, భద్రత వంటి అంశాలపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పర్యాటకుల రాక పెరగడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్తరించి నగర ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని అధికారులు తెలిపారు. విశాఖను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ఉక్కు వీఆర్ఎస్ చెల్లింపుల్లో తీవ్ర వివక్ష!

వారికి రావాల్సిన మిగిలిన 50 శాతం మొత్తంతో పాటు, ఆర్జిత సెలవుల నగదు, బకాయి వేతనాలు కలిపి ఒక్కొక్కరికి రూ. 20 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు రావాల్సి ఉంది. ఆర్థిక పరిస్థితి బాగుపడ్డాక ఇస్తామంటూ యాజమాన్యం దాటవేత ధోరణి ప్రదర్శించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తప్పిదాలతో పెరుగుతున్న భారం.....కోక్ ఓవెన్ మరమ్మత్తులు చేయకుండానే మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడం వల్ల ముడి సరుకు వ్యయం 10 శాతం పెరిగిందని, దీనివల్ల పరిశ్రమ మరింత ఆర్థిక ఊబిలోకి వెళ్తోందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పదవీ విరమణ సొమ్ముతో అప్పులు తీర్చుకుందామని, పిల్లల చదువులు, పెళ్లిళ్లు చేద్దామని ఆశించిన తమను ఈ నిర్ణయం తీరని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని వారు వాపోతున్నారు. వారం రోజుల్లోగా 12 శాతం వడ్డీతో కలిపి తమ బకాయిలు చెల్లించకపోతే చట్టపరంగా ముందుకెళ్తామని లీగల్ నోటీసులో హెచ్చరించారు.

మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌పై సీపీ ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

విశాఖపట్నం నగరంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై దృష్టి సారించిన పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను సమీ క్షించారు. స్టేషన్ పరిసరాలు, మరుగుదొడ్ల శుభ్రతను పరిశీలించి, సంబంధిత అధికా రులకు తగిన సూచనలు ఇచ్చారు.నగరంలో శాంతి భద్రతలు కాపాడే దిశగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

అపాయంలో ఆశాకిరణం..

- గాయపడిన వారికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

ఒక్క క్షణంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల జీవితాలను తారుమారు చేసింది. నీళ్ల కుండీల జంక్షన్ వద్ద శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో, బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి ప్రాణాలతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పద్మనాభం మండలం కృష్ణాపురానికి చెందిన జగదీష్, రమేష్ తమ పనుల కోసం బయలుదేరిన సమయంలో, వారి రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌ను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో రోడ్డుపై పడిపోయి బాధతో విలవిలలాడారు. అదే సమయంలో అక్కడుగా వెళ్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ ఘటనను గమనించి వెంటనే స్పందించారు. క్షణం ఆలస్యం చేయకుండా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించేలా ఏర్పాట్లు చేసి, వారికి తక్షణ వైద్య సహాయం అందేలా చూసారు."ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదు" అన్న భావనతో స్పందించిన ఆయన, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన స్థానికంగా మానవీయ స్పందనకు ఉదాహరణగా నిలిచింది. ఈ ప్రమాదం మరోసారి రోడ్డు భద్రతపై అవగాహన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

విశ్వవిద్యాలయానికి వెలుగుల పండు శనివారం నగరవాసులకు అవకాశం

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి వెలుగుల పండుగ వచ్చింది. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూలోని ప్రతీ విభాగాన్ని, రహదారులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాత్రివేళల్లో ఏయూ రహదారులు విద్యుత్ దీప కాంతులతో శోభలీనుతున్నాయి. ఈ నెల 27న శతాబ్ది ఉత్సవాల వేడుకలు సైతం ఘనంగా నిర్వహించడానిక అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వర్సిటీలో ప్రత్యేక నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరవాసులు

సైతం పాల్గొనవచ్చునన్నారు. నగరవాసులు సందర్శనార్థం ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. శనివారం నిర్వహించే కార్యక్రమంలో ఏయూ అధికారులు, విద్యార్థులు పాల్గొంటామన్నారు.

వందేళ్లు గుర్తుండే విధంగా వేడుకల నిర్వహణ

- ఆకట్టుకున్న బోధనేతర సిబ్బంది వేడుక - ఉత్సాహాన్ని నింపిన ఉద్యోగ ఉత్సవం

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశ్వవిద్యాలయం ఉద్యోగాలను అందించే కేంద్రంగా నిలచేదని జిల్ల ట్రెజరీఅకౌంట్స్ కార్యాలయం డిప్యూటి డైరెక్టర్ కవిటి మోహన రావు అన్నారు. తాము ఇక్కడ విద్యార్థులుగా ఉంటూ ఉపాధి అవకాశాలను సాధించడానికి నాటి అధికారులు, గ్రంథాలయం అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. ఏయూ ప్రాశస్తం, నాటికీ, నేటికీ పెరుగుతూ వస్తోందన్నారు.జి.వి.ఎం.సి డిప్యూటి ప్రోజక్ట్ ఆఫీసర్ జి.నాగార్జున రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తమకు విద్యను అందించడంతో పాటు, తమ జీవితాలను తీర్చిదిద్దిందన్నారు.విద్యసంబంధ అంశాలతో పాటు, క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలను శతాబ్ధి ఉత్సవాలలో నిర్వహిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ అన్నారు. బోధనేతర ఉద్యోగులను గౌరవించడం, సత్కరించుకునే వేదికగా ఈ

కార్యక్రమం నిలుస్తోంది. తమ పరిధిలో ఉన్న ఉద్యోగులు సమస్యలు కొన్ని పరిష్కరిం చడం జరిగిందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఉద్యోగాల సంక్షేమానికి కృషి చేస్తామ న్నారు. శతాబ్ధి ఉత్సవాల నిర్వహణలో బోధనేతర సిబ్బంది సహకారం ఎంతో ఉంది. వారికి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. డిప్యూటి రిజిస్ట్రార్ సాంబమూర్తి స్వాగతోపన్యాసం తో అతిథులకు స్వాగతం పలికారు. సజీవ వారసత్వం గా, పరివర్తనాత్మక వ్యవస్థగా ఏయూ నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఏయూ అధికారులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక , వినోద కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి .

CLASSIFIEDS

CHANGE OF NAME

★ VEERA ANUSHA mother of VASA ANNAPURNA D/O VASA SUDHIR KUMAR previously called DANGETI ANNAPURNA R/O D.NO. 39-33-104/6/2, FLAT NO. 102, SRI SAI VILLA, MADHAVADHARA VUDA COLONY, VISAKHAPATNAM now changed my daughter surname from DANGETI ANNAPURNA to VASA ANNAPURNA. Henceforth my daughter will be called as VASA ANNAPURNA for all purposes. (Ro.No.3157)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసి

'గ్రేటర్' సౌత్ జోన్‌లో నేటి నుంచి ప్రత్యేక ట్యాక్స్ మేళాలు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జీవీఎంసీ సౌత్ జోన్ పరిధిలో ఆస్తి పన్ను సేవలను ప్రజలకు మరింత సులభంగా, వేగవంతంగా అందించేందుకు ప్రత్యేక రెవెన్యూ (ట్యాక్స్) మేళాలు నిర్వహించను న్నారు. ఈ మేళాలు శనివారం నుంచి 30 వరకు కొనసాగనున్నట్లు జీవీఎంసీ సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు తెలిపారు. ఈ మేళాల్లో కొత్త ఆస్తి పన్ను అసెస్‌మెంట్, యాజమాన్య మార్పిడి (మ్యూటేషన్), భవన మార్పులు లేదా అదనపు నిర్మాణాల నమోదు, ఆస్తి విభజన, రివిజన్ పిటిషన్లు వంటి సేవలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబడతాయి. ప్రజల సౌకర్యార్థం సౌత్ జోన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (ఈసీ), ఆధార్ ప్రతులు, లింక్ డాక్యుమెంట్లు మరియు అవసరమైన ఇతర ధృవపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఈ మేళాల నిర్వహణలో జోనల్ కమిషనర్ అధ్యక్షతన రెవెన్యూ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆస్తి పన్ను సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

ఆనందపురం ఎంపిడీవోకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

ఆనందపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఆనందపురం ఎంపిడీవో వి. జానకి సేవలను గుర్తిస్తూ ఉత్తమ ఉద్యోగి అవార్డుని జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో శుక్రవారం జిల్లా అధికారులు, జెడ్పీ చైర్ పర్సన్ చేతులు మీదుగా అవార్డుని బహుకరించారు. ఉపాధి కల్పన, 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం, వివిధ ప్రభుత్వ పథకాలను అమలు చెయ్యడంలో ముఖ్యపాత్ర వహించిన అధికారినిగా గుర్తించి ఉత్తమ అవార్డు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జానకి మాట్లాడుతూ సహచర ఉద్యోగుల సహకారం లేకపోతే ఈ అవార్డు వచ్చి ఉండేది కాదని, దీంతో తనపై పై మరింత భాధ్యత పెరిగిందన్నారు. ఇకపై మరింత జాగ్రత్తగా ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తానని ఎంపీడీవో జానకి చెప్పారు.

పెద్దిపాలెంలో పంచాయతీరాజ్ దినోత్సవం

ఆనందపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని పెద్ది పాలెంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మరిపిల్ల చిన్నయ్య పాత్రుడు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యానికి పునాది అయిన పంచాయతీ రాజ్ వ్యవస్థ దేశ సమగ్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందించాలంటే పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యావేత్త బి. రాజు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నిబద్ధతతో, సేవాభావంతో పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిలోవ చానల్ వైస్ చైర్మన్ ముదిలి చిన్నయ్య పాత్రుడు, కూరాకుల రమేష్, నాగరాజు, అముజూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో ప్రతిభకు గుర్తింపు

-మల్కాపురం సీఐ గొలగాని అప్పారావుకు రివార్డు

గాజువాక,ఏప్రిల్ 24,ప్రభాతవార్త

విధినిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన మల్కాపురం సీఐ గొలగాని అప్పారావును నగర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు. శుక్రవారం నగర పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఏప్రిల్ నెల నేర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుందన్నారు.

నెలవారీ నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో చురుకైన పాత్ర పోషించినందుకు గాను సీఐ అప్పారావుకు సీపీ చేతుల మీదుగా నగదు రివార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలువురు ఉన్నత పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

కలెక్టర్ అభిషిక్త కిషోర్

గోపాలపట్నం, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

చదువుతో పాటు వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యం సంపాదించి తద్వారా యువత సైతం చిన్న అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని విశాఖ కలెక్టర్ ఎం.అభిషిక్త కిషోర్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ పి.గణబాబు నేతృత్వంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. 68 సంస్థలు ఈ జాబ్ మెలలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించగా సుమారుగా 1700 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. వీరిలో 785 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు దిశా నిర్దేశం చేసుకొని అంకితభావంతో సాధన చేస్తే తప్పకుండా సత్ఫలితాలను సాధించగలుగుతారని అన్నారు. గణబాబు మాట్లాడుతూ ఈరోజు అర్హత సాధించలేని విద్యార్థులు నిరుత్సాహ పడకుండా లోపాలను సరిదిద్దుకొని తద్వారా భవిష్యత్తులో విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారులు చాముండేశ్వరరావు, రమేష్, జోనల్ కమిషనర్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు, డిప్యూటీ ఎంపిడిఓ ఆర్ కె నాయుడు గతంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా ఎటువంటి అభివృద్ధి పనులు జరిగాయి, ఎన్ని శాఖలు పనిచేసేవి అని యువ ఉద్యోగులకు వివరించారు.ముందుగా జాతిపిత గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బాందేవుపురం మాజీ ఎంపీటీసీ సిమ్మప్ప,సన్యాసినాయుడు దంపతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జయుమ, అధికారులు పాల్గొన్నారు.

అమెజాన్ ఇండియా భారీ పెట్టుబడులు

ఆరిలోవ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా తన సంస్థలో పనిచేసే అసోసియేట్ల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సు కోసం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా భారతదేశంలో అత్యంత సురక్షితమైన, వేగవంతమైన, అత్యంత నమ్మకమైన ఆపరేషన్స్ నెట్‌వర్క్‌ను నిర్మించే లక్ష్యంతో సుమారు ఐఎన్ఆర్ 2800 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటలైజేషన్, దేశీయ ఉత్పత్తుల ఎగుమతుల వృద్ధి, పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాల కల్పన. దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు తమకు కావాల్సిన వస్తువులను నిమిషాలు, గంటలు, రోజుల వ్యవధిలోనే అత్యంత వేగంగా చేరవేసేందుకు వీలుగా అమెజాన్ తన కోర్ బిజినెస్‌తో పాటు క్విక్ కామర్స్ విభాగాలను నిరంతరం విస్తరిస్తూనే ఉండటం అని, ఈ ప్రయత్నాలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో, ఈ ఏడాది మేము ఐఎన్ఆర్ 2800 కోట్లు భారీ పెట్టుబడిని కేటాయిస్తున్నామని, ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన వంటి ప్రతిష్టాత్మక పథకాల స్ఫూర్తితో, మా అసోసియేట్లకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంతో పాటు వారిని ఆర్థిక సమ్మిళిత వ్యవస్థలో భాగస్వాములను చేయడానికి ఈ నిర్ణయాలు ఎంతగానో తోడ్పడతాయి" అని అమెజాన్ ఇండియా మరియు ఆస్ట్రేలియా, ఆపరేషన్స్ – వైస్ ప్రెసిడెంట్, అభినవ్ సింగ్ వివరించారు.

కష్టపడే కార్యకర్తలకు వైకాపాలో గుర్తింపు

ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరదేశికి సన్మానం-మాజీ మంత్రి బాలరాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవన్ రెడ్డి

గాజువాక,ఏప్రిల్ 24,ప్రభాతవార్త

పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని మాజీ మంత్రి బాలరాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో 75వ వార్డు అధ్యక్షుడు గొందేసి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మారేడు పూడి పరదేశిని వారు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీ స్థాపన నుంచి కష్టపడుతున్న వారికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తగిన గుర్తింపునిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవులు బాధ్యతను పెంచుతాయని, పరదేశి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, గొందేసి వెంకటరమణారెడ్డి, సుమన్ రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్‌వర్తీ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ రిపోర్టును విడుదల చేసిన అమెజాన్

ఆరిలోవ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

అమెజాన్ తన మొట్టమొదటి ట్రస్ట్‌వర్తీ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ రిపోర్టును విడుదల చేసింది. పార్టనర్లు వివిధ బ్రాండ్ల ప్రయోజ నకిలీ ఉత్పత్తుల నియంత్రణ, ఉత్పత్తుల భద్రత, స్కామ్‌ల నివారణ, నమ్మదగిన రివ్యూలు ఆర్గనైజ్డ్ రిటైల్ క్రైమ్ వంటి అంశాలపై అమెజాన్ చేస్తున్న కృషిని ఈ నివేదిక మొదటిసారిగా ఏకీకృతం చేసింది. ఈ సందర్భంగా వరల్డ్ వైడ్ కస్టమర్ అండ్ పార్ట్‌నర్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ రోహన్ ఉమెన్ ఈ నివేదికపై మాట్లాడుతూ.. వినియోగదారులు, బ్రాండ్లు, విక్రేతలందరికీ తమ స్టోర్‌ను అత్యంత సురక్షితంగా ఉంచడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే అమెజాన్ అకౌంట్ హెల్త్ డ్యాష్‌బోర్డ్ వంటి అత్యాధునిక సాధనాల్లో పెట్టుబడులు పెట్టామని, ఇది విక్రేతలకు తమ పాలసీలు, పనితీరు లక్ష్యాలు నిబంధనల పాటించడంలో పారదర్శకతను, నియంత్రణను కల్పిస్తుందని వివరించారు. నిజాయతీగా వ్యాపారం చేసే భాగస్వాములు అమెజాన్‌లో విజయవంతంగా రాణించేలా చూడటమే తమ మిషన్ అని, ఈ నివేదిక తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆరిలోవ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డు వెటర్నరీ కాలనీలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి టెంపుల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలగపూడి ప్రతాపరుద్ర, వార్డు మాజీ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, 38వ వార్డు మాజీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో రోగికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి రోగికి తగ్గట్టుగా మందులను అందజేశారు. అదేవిధంగా సుందర్ నగర్ లో విఎమ్ఆర్ మార్ట్ ఉ ఆయిల్స్ అండ్ జనరల్స్ ఉ ఐస్క్రీమ్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాదు అప్పలనాయుడు, వేమల వెంకట రావు, యువత అధ్యక్షులు కర్రి ప్రకాష్ రావు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్స్, చనుమూల్ శ్రీనివాసరావు, కర్రి వెంకట్రామారావు బుగత తాతారావు, కాళ్ళ శ్రీనివాస్, బోలె రమణ, ధనలక్ష్మి , గురునాథరావు తోపాటు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఎం.డి నజీర్‌కు ముస్లిం సోదరులు ఘన సత్కారం

ఆరిలోవ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు గా నియమితులైన ఎం.డి నజీర్‌కు ఆరిలోవ ముస్తఫా మసీద్ కమిటీ సభ్యులు, ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. మైనారిటీకి చెందిన ఎండి నజీర్‌ను జాతీయ ఉపాధ్యక్షునిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రభుత్వ పరంగా ముస్లిం సోదరులకు అన్నివిధాల అండదండలు అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నజీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ యాసిన్ బాబా, సెక్రట్రీ మహ్మద్ తాజ్, షేక్ శుభాని, అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ ఖాలేషా, సెక్రటరీ అక్బర్ అలీ, కమల్ భాషా,షేక్ సర్దార్,షేక్ భాషా, మసీద్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారాన్ని సందర్శించిన ఆల్ సైన్స్ లా కాలేజ్ విద్యార్థులు

ఆరిలోవ, ఏప్రిల్24, ప్రభాతవార్త

అల్ సెయింట్స్ క్రిస్టియన్ లా కాలేజ్ న్యాయ విద్యార్థులు శుక్రవారం విశాఖ కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. వీరికి జైల్ ఉప పర్యవేక్ష ణాధికారి సిహెచ్ రాజశేఖర్ జైల్ వాతావరణాన్ని, వారికి అందించే సదుపాయాలను, భోజన వసతులు, బేరాక్స్ వివరాలు లా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా లా విద్యా ర్థులు అడిగిన సందేహాలకు సమాధానమిచ్చారు. జైల్ అనే సినిమాలలో చూపించేలా ఫనిష్మెంట్ కు కాదని, ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకురావడానికి మాత్రమేనని తెలియజేశారు. జైలు సందర్శన ద్వారా న్యాయ పరమైన, ఖైదీల జీవన ప్రమాణాలను క్షుణ్ణంగా తెలుసుకున్నామని లా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో లా కళాశాల ప్రిన్సిపల్ నీరజ, వైస్ ప్రిన్సిపల్ గణేష్, ప్రొఫెసర్ విక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ.. న్యాయ విద్యార్థులకు జైలు విజిట్ ..జైలు విజిట్ అద్భుతమన్న విద్యార్థులు..

మనం సినిమాలో చూసిన జైలు వేరు..నిజ జీవితంలో ఉండే జైలు వేరని డిప్యూటీ జైలర్ సి హెచ్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్ సెయింట్స్ క్రిస్టియన్ లా కాలేజ్ న్యాయ విద్యార్థులకు జైలు విసిట్ సందర్భంగా జైలు అంతా కూడా విద్యార్థులకు చూపించారు.. జైల్లో ఉండే ఖైదీలకు సంబంధించి వారు ప్రవర్తించే విధానం, జైల్లో ఖైదీలకు పెట్టే భోజనం, ఖైదీలు ఉండే బ్లాక్ వారు తయారు చేసే వస్తువులు వీటిపై పూర్తి విషయాలను క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ జైలులో ఉన్న బ్లాకులు తదితర విషయాలకు సంబంధించి క్షుణ్ణంగా చెప్పటం జరిగింది. జైలు అంటే కేవలం సినిమాల్లో చూపినట్టు పనిష్మెంట్ కాదని ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకు రావటమే తమ ప్రధాన విధి నిర్వహమని రాజశేఖర్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఖైదీలకు వడ్డించే భోజనాన్ని రుచి చూసి దానిపైన ఫీడ్బ్యాక్ ను సైతం బుక్కులో రికార్డు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ సైన్స్ లా కాలేజ్ విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ నీరజ, వైస్ ప్రిన్సిపల్ గణేష్,ప్రొఫెసర్ విక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

గాజువాక,ఏప్రిల్ 24,ప్రభాతవార్త

గాజువాక పోలిస్టేషన్ పరిధి సుందరయ్య కాలనీలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగిన ఓ వ్యక్తి రోడ్డు పక్కన పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు శుక్రవారం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, వివరాల కోసం ఆరా తీశారు. మృతుడి ఆచూకీ లభించకపోవడంతో పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు గాజువాక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింహాచలం నాయుడ్ను అన్ని విధాలుగా ఆదుకుంటాం

మాధవధార, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎల్. సింహాచలం నాయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గురువారం అర్ధరాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా తాటిచెట్లపాలెం–కప్పరాడ రహదారిపై, ఎన్ ఎ డి జంక్షన్ సమీపంలో వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన ఆయనను తక్షణమే అంబులెన్స్ ద్వారా కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఉదయం 4 గంటల ప్రాంతంలో ఆయన మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎక్సైజ్ మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి రూ.50,000 వ్యక్తిగత సహాయం ప్రకటించారు. అదేవిధంగా అంత్యక్రియలు, కాంపాషనేట్ ఉద్యోగం, పెన్షన్ ప్రయోజనాలు త్వరితగతిన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ కూడా సంతాపం వ్యక్తం చేస్తూ తలో రూ.30,000 చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. అదనంగా ఉద్యోగుల సంఘాలు కూడా స్వచ్ఛందంగా సహాయం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. బీమా పథకాలు, ఎస్బీఐ జీత ప్యాకేజీ ద్వారా లభించే ప్రయోజనాలను త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా హెల్మెట్‌ను సరిగ్గా ఉపయోగించాలని అధికారులు సూచించారు. హెల్మెట్ ధరించినప్పటికీ ఈ ప్రమాదం ప్రాణాంతకమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సింహాచలం నాయుడు కర్తవ్యనిరతితో పనిచేసే అధికారి అని సహచరులు గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో శాఖ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు.

న్యాయవిద్యలో విలువలతో ముందుకు..సమిష్టి కృషితో విజయ శిఖరాలు

ఎన్.బి.ఎం న్యాయ కళాశాల డీన్ డా.డీ.వి. రమణ - పూర్వుల పునాది..భవిష్యత్‌కు బలమైన దిశగా ఎన్‌బీఎం ప్రస్థానం - ప్రిన్సిపాల్ డా. బి. గాయత్రి -ఎన్‌బీఎం న్యాయ కళాశాల ఘన విజయోత్సవం -ఐదు ప్రతిష్టాత్మక అవార్డులతో మెరిసిన విద్యాసంస్థ -ఏయూ శతాబ్ది వేడుకల్లో ఉత్తమ అనుబంధ కళాశాలగా గుర్తింపు

విశాఖపట్నం,ఏప్రిల్ 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో న్యాయ విద్యకు దిక్సూచి అయిన ఎన్‌బీఎం న్యాయ కళాశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్తమ అనుబంధ కళాశాలగా ఎంపిక కావడంతో పాటు మొత్తం ఐదు ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకోవడం విశేషంగా నిలిచింది.1985లో విశాఖపట్నంలో స్థాపించబడిన ఈ కళాశాల, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో న్యాయ విద్యాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తూ వేలాది మంది విద్యార్థులను న్యాయవేత్తలుగా తీర్చిదిద్దుతోంది. శతాబ్ది వేడుకలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల డీన్ డా. డీ.వి. రమణకు దీర్ఘకాలం ప్రిన్సిపాల్‌గా సేవలందించినందుకు ప్రత్యేక అవార్డు లభించగా, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డా.ఎం. సత్యసాగర్‌కు ప్రతిభావంత ఉపాధ్యాయ అవార్డు దక్కింది. విదేశాంగ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీగా సేవలందిస్తున్న డా.వై.ఉమాశంకర్‌కు విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డు, తుది సంవత్సరం విద్యార్థిని జి.హిమబిందుకు ప్రతిభా విద్యార్థి అవార్డు ప్రదానం చేశారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని సీతమ్మ ధారలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా. బి. గాయత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో అవార్డు గ్రహీతలతో పాటు కళాశాల అభివృద్ధికి పునాది వేసిన పూర్వ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.సన్మానితులలో డా.ఎస్.వి. జోగారావు, డా. కేసవరావు, డా.భవానీ ప్రసాద్ పాండా, డా.ఆర్. అనితారావు, డా.పి. శ్రీదేవి, డా.రాఘవయ్య, డా.కె. సీతా మణిక్యం, శైలజ, డా.కె. బాబ్జీ, డా.ఏ.అంజనేయులు, డా.ఏ.వెంకటరావు ఉన్నారు. డీన్ డా.డీ.వి.రమణ మాట్లాడుతూ, "ఎన్‌బీఎం న్యాయ కళాశాల గత 40 సంవత్సరాలుగా న్యాయ విద్యలో విశిష్ట స్థానాన్ని సంపాదించింది. పూర్వ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల సమిష్టి కృషి, విద్యార్థుల ప్రతిభతో ఈ విజయాలను అందుకున్నాం. న్యాయవిద్యలో విలువలు, నైతికత అత్యంత కీలకం. సమాజానికి న్యాయం చేయగల న్యాయవాదులుగా విద్యార్థులు ఎదగాలి" అని అన్నారు.అలాగే కళాశాల 1985--2026 మధ్య సాధించిన ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, "3 సంవత్సరాల ఎల్.ఎల్.బి., 5 సంవత్సరాల ఎల్.ఎల్.బి. కోర్సుల ద్వారా 5000కు పైగా న్యాయవాదులను తయారు చేశాం. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో 5 గురు పూర్వ విద్యార్థులు న్యాయ మూర్తులుగా సేవలందిస్తున్నారు. 50కి పైగా పూర్వ విద్యార్థులు న్యాయమూర్తులు, ప్రాసిక్యూటర్లు, న్యాయ వేత్తలుగా కీలక స్థానాల్లో ఉన్నారు. క్రిమినల్ లా, ఇంటర్నేషనల్ లా విభాగాల్లో ఎల్.ఎల్.ఎం. పూర్తి చేసిన 30కి పైగా పూర్వ విద్యార్థులు దేశవ్యాప్తంగా న్యాయ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు" అని వివరించారు.ప్రిన్సిపాల్ డా.బి.గాయత్రి మాట్లాడుతూ "కళాశాల అభివృద్ధికి పునాది వేసిన పూర్వుల కృషి వల్లే ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నాం. ఈ విజయాన్ని మరింత బాధ్యతగా భావించి భవిష్యత్తులో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాం" అని తెలిపారు. న్యాయవేత్తలు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల విజయాన్ని హర్షాతిరేకంతో అభినందించారు.

మునగపాకలో అంగరంగ వైభవంగా కొత్త మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునఃనిర్మాణం

విశాఖపట్నం–ప్రభాతవార్త

వేసవి సెలవుల్లో దొంగతనాలపై ప్రత్యేక నిఘా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

వేసవి సెలవుల సమయంలో అనేక కుటుంబాలు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లే నేపథ్యంలో, ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న కొన్ని దొంగతన ఘటనలను దృష్టిలో ఉంచుకుని, పోలీసులు ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే దొంగతనాలను పూర్తిగా నివారించవచ్చని ఆయన సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా సూచనలు చేశారు. ఇళ్లలో నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు ఉంచకుండా, బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి. ఊరికి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే, మీ ఇంటి వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడుతుంది అన్నారు. ఇంటి తలుపులు, కిటికీలు సరిగా లాక్ చేశారో లేదో నిర్ధారించుకోవాలని, అవసరమైతే ఆటోమేటిక్ లాకింగ్ సిస్టమ్ లేదా అలారం వ్యవస్థలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇంటి బయట నిద్రించే వారు ఆభరణాలు ధరించకుండా ఉండటం మంచిదన్నారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని, మీ అప్రమత్తతే మీ ఆస్తికి రక్షణని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

అనకాపల్లి ఏప్రిల్ 24,ప్రభాతవార్త

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక మండల సమావేశ హాల్లో ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని గ్రామీణ పరిపాలనకి సంబంధించిన పంచాయితీరాజ్ వ్యవస్థకి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ బద్ధత లభించిన ఏప్రిల్ 24న ప్రతి సంవత్సరం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటారు. అందులో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, పంచాయితీ పరిపాలనలో ప్రతిభ కనబరచిన అధికారులను, కార్యాలయ సిబ్బందిని, గ్రామాలలోని ప్రజల ఆరోగ్యాల సంరక్షణలో కీలకమైన పాత్ర పోషించే పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. జిల్లా గ్రామ పంచాయితీ అధికారి ఇ.సందీప్ , డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ అధికారిణి యస్.మంజులా వాణి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఆశాజ్యోతి ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తదుపరి భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం మాట్లాడిన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఆశాజ్యోతి అందరికి జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, సత్కారం అందుకోబోతున్న వారందరికి అభినందనలు తెలిపారు. డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ అధికారిణి . మంజులా వాణి మాట్లాడుతూ పంచాయితిరాజ్ వ్యవస్తలో వస్తున్న సంస్కరణలను తెలుపుతూ, వనరుల యొక్క ప్రాధాన్యతను తెలిపారు. జిల్లా గ్రామ పంచాయితీ అధికారి ఇ.సందీప్ మాట్లాడుతూ పంచాయితీరాజ్ యొక్క ఆవిర్భావాన్ని, ప్రాధాన్యతని తెలియజేస్తూ, అందులో అధికారుల నుండి పారిశుధ్య కార్మికుల వరకు గల ప్రాధాన్యాలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తర్వాత స్థానికంగా ఉండే గ్రామీణ ప్రభుత్వాలుగా పంచాయితీలు మనకు ఎలా సేవ చేస్తున్నాయో వివరించారు. ప్రసంగాల అనంతరం అనకాపల్లి మండలం నకు చెందిన పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్లు ఈశ్వరరావుని, నాగేశ్వరరావుని, జగదీశ్‌ని, నాగలక్ష్మిని, సంతోషిని సత్కరించారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

కసింకోట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర రావు, డిప్యూటీ ఎంపీడీవో తోటరావ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎనర్జీఎస్ ఏపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జెడ్పిరెడ్డి తుని పంచాయతీలో డిప్యూటీ ఎంపీడీవో తోటారావు ఆధ్వర్యంలో, అచ్చర్ల గ్రామపంచాయతీలో మండల వ్యవసాయ అధికారిని స్వప్న ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నయనం శెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం : డి.ఎస్.పి ఎం శ్రావణి

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 25, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎందుకు ప్రజలు కూడా సహకరించాలని డిఎస్పి ఎం శ్రావణి అన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో ముందడుగు వేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలక ప్రాంతాల్లో అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి , ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట నారాయణ , మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ లీలా ప్రసాద్ , నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సంయుక్తంగా పాల్గొన్నారు. ?అధికారుల బృందం ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. నూకాంబిక ఆలయ ఆర్చి జంక్షన్, ?శారదా నది బ్రిడ్జి ప్రాంతం కొత్తూరు జంక్షన్ తదితరు ప్రాంతాలను పరిశీలించారు. గతంలో జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, ఆయా జంక్షన్ల వద్ద ఉన్న లోపాలను అధికారులు గుర్తించారు. జంక్షన్ల వద్ద సిగ్నల్ వ్యవస్థ, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటుపై అధికారులకు డీఎస్పీ పలు సూచనలు చేశారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పాదచారుల భద్రత కోసం తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేశారు. డీఎస్పీ శ్రావణి మాట్లాడుతూ ప్రజల ప్రాణరక్షణే ధ్యేయంగా ఎస్పీ సూచనల మేరకు ఈ తనిఖీలు చేపట్టామని, హైవేపై ప్రయాణించే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

శ్రీ సత్య సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

గొలుగొండ ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఏ ఎల్ పురం ఇండియన్ బ్యాంక్ సమీపంలో శ్రీ సత్యసాయి సేవాదళ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ.. పులిహోర పంపిణీ నిర్వహించారు. సత్యసాయి బాబా వారి ప్రత్యేక పూజ అనంతరం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో పాదచారులకు ఈ వితరణ కార్యక్రమం ద్వారా మజ్జిగ పులిహోర అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

గొలుగొండ ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలకు అందే సేవలు పై వివరించారు. జాతీయ పంచాయతీరాజ్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత అమలు జరిగే విధానంపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. ఈ సందర్భంగా క్లాత్ మిత్రాలను సత్కరించి నిత్యవసర సరుకులను అందజేశారు. మండల మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులను సత్కరించారు. ఈ సందర్భంగా 19 పంచాయతీలకు చెత్త సేకరణకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. మహిళలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఐకెపి ఏపీఎం కరుణానిధి, ఏపీ సూర్య మణి, మండల పరిషత్ టైపిస్ట్, పంచాయతీ డెవలప్మెంట్ అధికారి, గుండుపాల కార్యదర్శి లను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి,ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, ఏవో మహేష్, డిప్యూటీ ఎంపీడీవో రమణమూర్తి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ , జన సేన మండల అధ్యక్షులు గండెం దొరబాబు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, క్లాప్ మిత్రాలు పాల్గొని యున్నారు.

బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌తో ఎంవిఆర్ భేటీ

అనకాపల్లి ఏప్రిల్ 24, ప్రభాతవార్త

బీజేపీ అగ్రనేతలను కలిసే క్రమం లో భాగంగా, అనకాపల్లి జిల్లా బీజేపీ ముఖ్య నాయకులు ఎంవిఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఢిల్లీలో బీహార్ గవర్నర్, ప్రముఖ జాతీయ నాయకులు ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీ సందర్భంగా, ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు ఎంవిఆర్ శాలువా కప్పి, ఘనంగా సత్కరించారు. దేశ రాజకీయాల్లో రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఖాన్ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.దీనిలో భాగంగా, ప్రస్తుత రాజ కీయ పరిణామాలు, పార్టీ అభివృద్ధిపై వీరిద్దరి మధ్య సుదీర్ఘ చర్చలు జరిపారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం.ప్రజల వద్దకు పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లే విధానాలు వంటివి చర్చించారు. రాబోయే సుదీర్ఘ పార్టీ కార్యక్రమాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చిం చారు.ఈ మేరకు ఎం వి ఆర్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రత్యేకంగా కొనియాడారు. నిజాయితీగా పని చేసే నాయకులకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని ఎం.వి.ఆర్ ను ఖాన్ అభినందించారు.దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం శ్రమిస్తున్న అగ్రనేతల మార్గదర్శకత్వంలో పనిచేయడం నా అదృష్టమని ఎం వి ఆర్ తెలియజేసారు.రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధికి మరింత శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ భేటీతో ఎం.వి.ఆర్ అనుచరుల్లో బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

అచ్చుతాపురం మండలంలో అభివృద్ధి జోరు

-ఎమ్మెల్యే చేతుల మీదుగా పనుల ప్రారంభం

అచ్చుతాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలంలోని రామన్నపాలెం పంచాయతీ పరిధిలోని చోడపల్లి రెవెన్యూ గ్రామాలలో అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ (ఎమ్ఐజీ) లే అవుట్‌లో రూ.7.30 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ డ్రైన్లు, కల్వర్టులు, క్వారీ రోడ్ల నిర్మాణానికి నియోజక వర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యేగా తనకు కల్పించిన అవకాశాన్ని ప్రజల అభ్యున్నతికి వినియోగిస్తూ, నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. చోడపల్లి రెవెన్యూ గ్రామాలలో చేపడుతున్న ఈ సీసీ డ్రైన్లు, కల్వర్టులు, క్వారీ రోడ్ల నిర్మాణ పనులు ప్రాంతీయ మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రూ.7.30 కోట్లతో ఈ పనులకు శ్రీకారం చుట్టడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు గౌరవం..

కీలక పదవులు ఇచ్చి గౌరవించిన ఘనత టీడీపీదే : బీసీ నేతలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

బీసీలను గుర్తించి వారికి కీలకమైన పదవుల్లో కూర్చుండి పెట్టిన ఘనత టిడిపికే దక్కుతుందని ఈ విషయాన్ని ప్రతిపక్షాలు తెలుసుకోవాలని పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి ఎప్పటినుంచో కట్టుబడి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. బీసీలను గుర్తించి ఎమ్మెల్యే, ఎంపీ వంటి కీలక పదవులు ఇచ్చి గౌరవించిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే బీసీలకు రాజకీయంగా 33 శాతం రిజర్వేషన్లు కల్పించి, రాజ్యాధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించిందని తెలిపారు. ఆధరణ పథకం ద్వారా బీసీ వర్గాల సంప్రదాయ వృత్తులకు అవసరమైన పనిముట్లు అందజేసినట్లు చెప్పారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు, శెట్టిబలిజలకు 50 ఏళ్లకే పెన్షన్ ప్రవేశపెట్టడం టీడీపీ పాలనలోనే సాధ్యమైందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడంతో పాటు, మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో "మత్స్యకార భరోసా" కింద రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. యాదవులకు గొర్రెలు, మేకల పెంపకం కోసం 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. బీసీలకు పార్టీ పరంగా మాత్రమే కాకుండా, వివిధ నామినేటెడ్ పదవుల్లో కూడా పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించిన పార్టీ టీడీపీ అని దేవర సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, గోసల తాతారావు, మెరుగు నాగేశ్వరరావు , గోసల శ్రీకాంత్, ఎరుపల్లి అప్పలరాజు, పిక్కి సత్తియ్య , గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి కోదండరావు, వాసుపల్లి సత్యం, శివాజీ మడత రాంబాబు, కొరిమి సూర్య గణేష్, తదితరులు ఉన్నారు.

ఆరోగ్యశ్రీ అందని అభాగ్యులకు భరోసా..

ఎమ్మెల్యేకు ఆకుల ఫౌండేషన్ వినతి

బుచ్చయ్యపేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శాసన సభ్యుడు కె ఎస్ ఎన్ రాజు ను ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. ఈ సంద ర్భంగా చోడవరం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఫౌండేషన్ సభ్యులు పలు ముఖ్య విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బుచ్చియపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కొంతమంది పేద ప్రజలు ఇటీవల తీవ్రమైన అనారోగ్యానికి గురై శస్త్రచికిత్సలు చేయించుకున్నప్పటికీ, వారికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించకపోవడంతో స్వంత ఖర్చులతోనే చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ఈ నేపథ్యంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రాలు సమర్పించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఖూమీ రాజు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

పేద విద్యార్థులకు డాక్టర్ కె కె వి ఏ సేవలు అభినందనీయం

అనకాపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విద్యాబివృద్ధికి డాక్టర్ కె కె వి ఏ నారాయణ రావు అందిస్తున్న సేవలు అబినందనీయమని ఏపి పైనాన్స్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కొనియాడారు. స్థానిక కళ్యాణి నర్సింగ్ హోమ్‌లో పౌర్ణమి సేవా సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఉచిత శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ గడచిన దశాబ్దంన్నర కాలంగా పౌర్ణమి సంస్థ వేదికగా డాక్టర్ నారాయణ రావు ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల తో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ నిర్వహించడం అబినందనీయమన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వందలాది మంది అత్యుత్తమ ర్యాంకులు సాధించి దేశ విదేశాలలో వివిధ అత్యున్నత హోదాలో స్థిరపడటం విశేషమన్నారు. అనకాపల్లి జిల్లాలో రానున్న కాలంలో పలు పరిశ్రమలు వస్తున్నాయని బాగా చదువుకున్నవారు స్తానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పలువురు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ పౌర్ణమి సంస్థ సేవాకార్యక్రమాలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సామాజిక వేత్తల కృషిని కొనియాడారు. ట్రాఫిక్ సి ఐ వెంకట నారాయణ, ప్రముఖ బెల్లం వర్తకులు కర్రి సన్యాశినాయుడు. పౌర్ణమి సంస్థ ప్రధాన కార్యదర్శి ఆదికోటి, బుద్ధ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అతిథులను పౌర్ణమి సంస్థ తరుపున ఘనంగా సత్కరించారు.



అభివృద్ధిలో జీవీఎంసీ అనకాపల్లి జోన్‌కి అన్యాయం

అనకాపల్లి ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)

అనకాపల్లి రూరల్ జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉన్న నేపథ్యంలో విశాఖ దీటుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయవలసి ఉండగా విశాఖ జీవీఎంసీ ప్రధాన కమిషనర్ అనకాపల్లి జోన్ అభివృద్ధి పట్ల అన్యాయం చేస్తున్నారని ఉమ్మడి విశాఖ జిల్లా టెలికాం అడ్వర్టైజర్ కమిటీ మెంబర్ బుద్ధ రాజేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అనకాపల్లి జీవీఎంసీ 94 వార్డుల నుంచి 120 వార్డులు పెరుగుదల అనకాపల్లి జోనుకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాటే ఇప్పుడున్న అధికారులు కూడా మళ్లీ అనకాపల్లి జోన్ మీద చేస్తున్నారని ఆరోపించారు. 2021 జనాభా ప్రకారం వార్డులు విభజన చేయాలని, లేదంటే రాష్ట్ర ప్రభుత్వం జనగణమన కార్యక్రమం నిర్వహిస్తుంది . ఈ కార్యక్రమం అయ్యాక వార్డులు డివిజన్ చేయాలన్నారు. ఇప్పుడు అంత తొందరగా డివిజన్ చేయవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు . 2011 జనాభా ప్రకారం 1,05000 మంది అనకాపల్లి జోన్ లో ఉంటే 2025 వచ్చాక జనాభా పెరుగుతుందన్నారు. ఈ 15 సంవత్సరాల్లో అనకాపల్లి ఇల్లు నిర్మాణ రంగంలో ఎన్నో విప్లాత్మకంగా అపార్ట్మెంట్లు వచ్చాయి. అనకాపల్లి జిల్లా ఏర్పడింది. ఎక్కడినుంచో వలసలు వచ్చి ఇక్కడ స్థిరపడి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అనకాపల్లి జోన్ జనాభా పెరుగుదల ఉంటుంది. అభివృద్ధిలో మిగతా జోన్లు చూసుకుంటే అనకాపల్లి జోన్ కి తీవ్ర అన్యాయం జరిగింది. గ్రేటర్ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనగణమన కార్యక్రమం అయ్యాకే వార్డులు డివిజన్ చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ బుద్ధ రాజేష్ విజ్ఞప్తి చేశారు.

ఆలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి ఆలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటయింది. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు గల గ్రంధి కన్నయ్య పంతులు ఏసి హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 2026-27 సంవత్సరం గాను ఎన్నిక జరిగి ప్రమాణ స్వీకారం జరిగింది. ఆలయాన్స్ క్లబ్ కార్యవర్గం ఒక సంవత్సరం కాల పరిమితి కి గాను కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ కెవి సత్యనారాయణ, సెక్రటరీ ఆళ్ల నాగేశ్వరరావు, కోశాధికారి పలుకూరి శంకర్ మరో 12 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సౌత్ జోన్ విశాఖపట్నం 105 గవర్నర్ ఎస్ ఉమామహేశ్వరరావు హాజరై నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మిగతా సభ్యులను అభినందించారు. ఈ సంవత్సరకాలంలో సభ్యులందరూ సహకారంతో మరెన్నో సమాజసేవ కార్యక్రమాలు చేయాలని కొత్త కార్యవర్గ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 100 మంది ఆలియన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

త్రాగునీటికై బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

నక్కపల్లి ,ప్రభాతవార్త

త్రాగడానికి మంచినీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే వేసవి కాలాన్నిదృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా మా గ్రామానికి చర్యలు చేపట్టాలని కోరుతూ చందనాడకు చెందిన మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ వీసం రామకృష్ణ నాయకత్వంలో శుక్రవారం ఖాళీ బిందెలతో గ్రామీణ మంచినీటి సరఫరా కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. మాజీ సర్పంచ్ తల్లా భార్గవ్, ఎంపిటిసి గంట తిరుపతిరావు ల నాయకత్వంలో మండలంలోని చందనాడ గ్రామానికి చెందిన మహిళలు ఊరికి దూరంగా ఉన్న జగనన్న కాలనీకి పైప్లైన్ ద్వారా మంచినీరు రావడంలేదని, చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నామని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఒకపక్క ఆవేదన వ్యక్తం చేస్తూ మరోపక్కఆరోపిస్తూ నిరసన తెలిపారు.

ఐదు సంవత్సరాల క్రితం నూతనంగా ఏర్పడిన కాలనీకి ఒక బోరు మాత్రం ఉందని, ఆ బోరు నుంచి వచ్చే నీరు సరిపోవడంలేదని, గొట్టువాడ నుంచి వచ్చే ప్రాజెక్టు మంచినీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ నుంచి వచ్చే నీరు రాక చందనాడ గ్రామానికి కాలినడకన వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్నామని మహిళలు అధికారుల ఎదుట మొరపెట్టుకున్నారు.

చందనాడ, తమ్మయ్యపేట, బట్టీలు ప్రాంతాల్లో నివసిస్తున్న వారందరికీ ప్రాజెక్టు నుంచి నీరు వచ్చినట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు వీసం రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని మంచినీటి సమస్య తో ప్రజల ఇబ్బంది పడుతున్నారని ప్రధానంగా చందనాడ గ్రామమే కాకుండా ఉపమాక, నక్కపల్లి పట్టణంలో సాయి నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో సమస్య అధికంగా ఉందని, అధికారులు దృష్టి పెట్టకపోవడం దారుణమని ఎంపీడీవో కే. చలపతిరావుకు తెలిపార

గంజాయి నిందితుడికి 10 ఏళ్లు కఠిన కారాగార శిక్ష... లక్ష జరిమాన

పాడేరు ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా అల్లూరి సీతారామరాజు ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, గంజాయి స్మగ్లర్లకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో రాజీ పడేది లేదని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ అర్. గౌరిఈశ్వరరావు స్పష్టం చేశారు. పాడేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2014లో 360 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులో పట్టుబడి ననిందితుడికి శిక్ష పడటంపై ఎక్సైజ్ ఆఫీసర్ గౌరిఈశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఆఫీసర్ తెలియజేసారు. పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2014 మే 30 వ తేదీన ఒక ఐచర్ గూడ్స్ వ్యాన్ తిశి 37 టి వి 3713. సుమారు 360 కిలోల గంజాయి, అక్రమ రవాణా చేస్తూ రాజమండ్రి ప్రాంతానికి చెందిన నాయుడు శ్రీనివాస్ (30) పట్టుబడ్డాడని దీంతో ఈ గంజాయి అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి గంజాయి, వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించి నిందితుడిపై అప్పటి ఇన్స్పెక్టర్ పిన్నిటి శ్రీనివాసరావు, ఎస్ఐ డి.గంగాధర్,ఏం జ్ఞానేశ్వరి చార్జ్‌షీట్ దాఖలు చేశారన్నారు. దీంతో ఈ అక్రమ గంజాయి కేసుపై కోర్టులో సాక్ష్యాధా రాలతో నిరూపించడంతో చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం. హరినారా యణ నిందితుడైన ఎ2 రాజమండ్రి ప్రాంతానికి చెందిన నాయుడు శ్రీనివాస్ (30) అనే వ్యక్తికి 10 సంవత్సరాలు ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ గౌరిఈశ్వర రావు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అర్. గౌరిఈశ్వరరావు మాట్లాడుతూ, పక్కా ఆధారాలతో పట్టుకుని చార్జ్ షీట్ దాఖలు చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ పిన్నిటి శ్రీనివాసరావు, ఎస్ఐ గంగాధర్, ఏం.జ్ఞానేశ్వరి వారి సిబ్బందిని ప్రత్యేకంగా ఆయన అభినందించారు. అలాగే ఫోరెన్సిక్ రిపోర్టులు, సాక్ష్యాధారాలను కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.హెచ్.సూర్యనారాయణని, ప్రస్తుత పాడేరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టివివిఎస్ఎన్ ఆచారినీ, కోర్టు మోనిటరింగ్ సెల్ సిబ్బంది హెచ్సీ ఏం.ఏం నాయుడుని జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ అభినందించారు.

అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, బాకూరు పాండురాజు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు భోనంగి వెంకటరమణ, దన్నేటి పలాస రాము, చంద్రమోహన్ కుమార్, లకే రత్నబయి, గూడెపు సూర్యా ప్రకాష్, పాలసీ రమణమ్మ, జంపరంగి సత్తిబాబు, మోద స్వరూప, దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్పం, చైతన్యం , అభ్యుదయం 2.0 పై మానవహారం

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గోపినాథ్ జెట్టి,అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు సంకల్పం, చైతన్యం, అభ్యుదయం 2.0.. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాడేరు డీగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో గంజాయికి వ్యతిరేకంగా మానవ హారం అంబేద్కర్ జంక్షన్ వద్ద సిఐ దీనబందు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ గంజాయికి వ్యతిరేకంగా అందరం కలిసి కట్టుగా పోరాడాలని, గంజాయికి దూరంగా విద్యార్థులు ఉండి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐ పాపినాయుడు పాల్గొన్నారు.ఏదైనా గంజాయి సమాచారం ఉంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని నేరుగా గాని పోలీసులకు తెలియజేయాలని సిఐ దీనబందు కోరారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు వంజంగి గ్రామ పంచాయతీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా నాగరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్వాలంబన అధికారం గ్రామ ప్రజల చేతుల్లోనే ఉందని అది సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పంచాయతీ ప్రత్యేక అధికార, ఎంపీడీవో తేజరతన్‌ని, పంచాయతీ అభివృద్ధి అధికారి వి.చిన్నిని హరిత, తదితరులను ఘనంగా సత్కరించారు.

మహిళల భద్రత మన బాధ్యత : సీఐ హిమగిరి

డుంబ్రిగూడ, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త): మహిళల భద్రత మన బాధ్యతని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి చెప్పారు. అరకు వారపు సంత మండల కేంద్రంలో శుక్రవారం మహిళల భద్రత మన బాధ్యత అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మహిళల భద్రత మన బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దురాచారాలను అరికట్టడంలో ప్రతిఒక్కరు మానవత్వ దృక్పథం కలిగి ఉండాలని సిఐ కోరారు. డుంబ్రిగూడ ఎస్సై సురేష్, అరకులోయ ఎస్సై మల్లేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు కృష్ణారావు, రామదాసు మాజీ ఎంపిటిసిలు, పోలీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

ఐటీడీఏ పసుపు ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా వడ్డాది మాడుగుల నియోజకవర్గం తాటిపర్తి గ్రామ పంచాయతీ కాశీపురం గ్రామంలో ఉన్న పసుపు ప్రాసెసింగ్ యూనిట్ను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన రైతుల వద్ద నుండి ఎండిన పసుపు దళారులు కేజీ 130 రూపాయలకు కొనుగోలు చేసి,ఆ తరువాత ఎండిన పసుపుని శుద్ధి చేసి బయట మార్కెట్లో 170 రూపాయ లకు అమ్ముతున్నారని,మరల మార్కెట్లో అదే పసుపు మనం కిలో ..250 రూపాయలు కొనుగోలు చేస్తున్నామన్నారు... ఇక్కడ కేవలం పాడేరు ఐటిడిఏ, జిసిసి సంస్థ అలసత్వం స్పష్టంగా కనపడుతుందన్నారు... దీనివలన గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గత 15 ఏళ్లుగా ఇదే విధంగా పసుపు పండిస్తున్న గిరిజన రైతుల యొక్క రెండు సంవత్సరాల శ్రమను దళారులు చాలా ఏళ్లుగా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పసుపు పండిస్తున్న రైతులకు ఆసరాగా పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో పసుపు ప్రోసెసింగ్ మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్లను నెలకొల్పి, బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు... అందుకుగాను జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ పిఓ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు... లేదంటే గిరిజనులతో తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం ఐటిడిఏ, జిసిసి సంస్థ ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పిఓ, జిసిసిఅధికారులు మేల్కొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించి,న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త): జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను జీకేవీధిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ బోయినకుమారి, ఎంపీడీవో రమణబాబు, వైస్ ఎంపీపీలు ఆనందరావు, దేముడు ఆధ్వర్యంలో శుక్రవా రం ఈ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించా రు. గ్రామాలు అభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ మూల స్తంభంగా ఉందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. అందుకు పాటుపడుతున్న జీకే వీధి మండల పంచాయతీరాజ్ సిబ్బందికి అధికారులకు అభినందించారు. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం ఏపీఓ చల్లంగి రాంప్రసాద్, కార్యాలయం సిబ్బంది కనకం, రేణుక లను ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీ సభ్యులు రీమల రాజేశ్వరి, రాజులమ్మ, మండల పరిషత్ పరిపాలన అధికారి ఇమ్మానుయేల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏబులంలో సచివాలయం, రైతు సేవా కేంద్రం ప్రారంభించాలి

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త): మండలంలో రింతాడ-2 పరిధిలోని ఏబులం గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం తక్షణమే ప్రారంభించాలని కోరుతూ జనసేన పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ డిమాండ్ చేశారు.రింతాడలో శుక్రవారం పంచాయతీ అభివృద్ధి అధికారి అరుణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్‌బీకే, సచివాలయ భవనాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం అవి వినియోగంలో లేక మూసివేయ బడి ఉన్నాయని తెలిపారు. దీనివల్ల రైతులు విత్తనాలు, వ్యవసాయానికి సంబంధించిన అవసరమైన సామగ్రి, ఇతర సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా ప్రజలకు అన్ని సేవలు అందుబాటులో ఉండేలా సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని విద్యుత్, ఫర్నిచర్ వంటి మౌలిక సదుపాయాలతో సిద్ధం చేసి వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు కొయ్యం ఇమ్మానుయేల్, నాయకుడు సాగిన బ్రాహ్మజీ పడల్, టీడీపీ మార్కెట్ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర, తదితరులు పాల్గొన్నారు.

అడ్డంగా పడిన చెట్టు తొలగింపు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త): రింతాడ పంచాయతీ పరిధిలోని టేకుల వీధి-ముల్లుమెట్ట గ్రామాల మధ్య రహదారిపై భారీ వర్షాల కారణంగా చెట్టు కూలి వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారింది.ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర స్వయంగా ముందుకు వచ్చి చెట్టును తొలగించారు. టిడిపి నాయకుడు సంజీవరావుతో కలిసి రహదారిపై పడిన చెట్టును తొలగించి మార్గాన్ని సాఫీ చేశారు.ఈ సందర్భంగా శరబన్న దొర మాట్లాడుతూ,మూడు వారాల క్రితం ఇదే ప్రాంతంలో ద్విచక్రవాహనం, బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటనను గుర్తుచేశారు. రోడ్డుకు అడ్డంగా చెట్టు ఉండటం ప్రమాదాలకు దారితీసే అవకాశముండడంతో స్వచ్ఛందంగా చెట్టును తొలగించామని తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఇలాంటి అడ్డంకులను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను కోరారు.

గ్రామ స్వరాజ్యం ద్వారానే నవభారత నిర్మాణం సాధ్యం : కలెక్టర్

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా పాడేరులో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మోదకొండమ్మ అమ్మవారి ఆడిటోరి యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా కలెక్టర్ టి.నిశాంతి పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్వరాజ్యం ద్వారానే వికసిత్‌భారత్ 2047 సాధించవచ్చని, నిజమైన ప్రజాస్వామ్యం మన గ్రామాల్లోనే వెల్లివిరుస్తుందని తెలిపారు. గ్రామప్రజల కనీస అవసరాలు తీర్చడంతోపాటు, మౌళిక వసతుల కల్పన, సుస్థిర అభివృద్ధి లక్ష్యా సాధనలో స్థానిక సంస్థలు కృషిని జిల్లా కలెక్టర్ అభినందించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ స్థాయి నుండి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, గ్రామాలను స్వయం సమృద్ధిగా మార్చడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి మాట్లాడారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ మాట్లాడుతూ 1993 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధత కల్పించినట్లు, ఫలితంగా స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికల నిర్వహణ, యస్.సి/యస్.టీలకు తగిన ప్రాతినిధ్యం, పదవులలో మహిళలకు రిజర్వేషన్ ద్వారా 50 సీట్లు కేటాయింపులో సాధ్యపడినట్లు ఆయన వివరించారు. అనంతరం పన్నుల వసూళ్లు మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రతిభ చూపిన ఉద్యోగులను దుస్సాల్వతో కలెక్టర్ సత్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి. సుబ్బారావు, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, పి.ఏ.సి. యస్ అధ్యక్షులు వెంకటరమణ, మార్కెటింగ్ డైరెక్టర్స్ సుబ్బలక్ష్మి, కుమారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, యం.పి.డి.ఓ తేజారత్నం, డిప్యూటీ యం.పి.డి.ఓలు రమేష్, రామకృష్ణ గ్రామస్తులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు 84 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో కలెక్టర్ టి.నిశాంతి జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, ఇంచార్జ్ డిఆర్వో ఎమ్ వి ఎస్ లోకేశ్వరరావు, కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులను ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీదారులకు తెలిపారు. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి ఆ శాఖ సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్‌లో అధికారి మాత్రమే ఉండాలి, అర్జీదారుని నమోదు కౌంటర్ దగ్గర కింద స్థాయి శాఖ అధికారి ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల స్థాయిలోనే పరిశీలించినట్లయితే, జిల్లా స్థాయిలో ఎక్కువ మంది ప్రజా ఫిర్యాదులు చేసేందుకు రారని, అలాగే ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. గ్రీవెన్స్‌లో ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు,తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎమ్ఆర్ఎస్)కు చెందిన విద్యార్థి కిల్లో ప్రవీణ్, జేఈఈ (మెయిన్స్)2026 ఫలితాల్లో అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగ కిల్లో ప్రవీణ్ కు జిల్లా కలెక్టర్ నిశాంతి పాఠశాల యాజమాన్యం ఆయనను అభినందించి మెమొంటోను అందజేశారు. ప్రవీణ్ అల్లూరి జిల్లా, డుంబ్రిగుడ మండలం, సింధుపుట్టు గ్రామానికి చెందిన శ్రీ కె. మోహన్ రావు కుమారుడు. ప్రవీణ్ ఈ పరీక్షలో 77.26 పర్సంటైజ్ సాధించడమే కాకుండా, ఎస్టీ కేటగిరీలో 6431వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 28 ఈఎమ్ఆర్ఎస్ సంస్థలలో కిల్లో ప్రవీణ్ అత్యధిక పర్సంటైజ్ సాధించి, తన పాఠశాలకు, జిల్లాకు గొప్ప కీర్తిని తెచ్చిపెట్టారు. ప్రవీణ్ కనబరిచిన పట్టుదల, కష్టపడేతత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్,పాఠశాల ప్రతినిధులు కొనియాడారు. విద్యార్థి అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ప్రవీణ్ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జోన్1 కొనసాగింపునకు ఉద్యోగ జేఏసీ పోరుబాట

పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల వివిధ సంఘాలతో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం పాడేరు ఏపీ ఎన్జీజీవో భవన్, అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్, ఎల్. రవీంద్రబాబు పాత్రుడు మాట్లాడుతూ అల్లూరి జిల్లా జోన్ 1 లోనే కొనసాగింపు కొరకు సుదీర్ఘమైన చర్చలు జరిపాటు.ఈ చర్చల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గెజిట్ ఆదేశాల ప్రకారం, జి.ఓ నం. 45, ఈ నెల 20 వ తేదీ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ క్యాడర్స్‌ను మల్టీ జోనల్ క్యాడర్ గా మార్పు చేసి, కొత్త జోనల్స్ అమలు చేయడం జరిగిందని, దాని ప్రకారం అల్లూరి జిల్లా జోన్ 2 లో చేర్చబడిందని ప్రకటించారు. ఈ మార్పు వల్ల జిల్లా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు మరియు విద్యార్థులు అనేక సమస్యలు, నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ అంశంపై జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమగ్రంగా చర్చించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారనీ, గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలో ఐక్య పోరాటం చేయాలని నిర్ణయించారు. పాడేరు డివిజన్ కు చెందిన 11 మండలాలు విశాఖపట్నం జిల్లా భాగంగా ఉంటూ, ఈ ప్రాంతంలో గిరిజన విద్యార్థులు విశాఖపట్నం నుండి ఉన్నత విద్యాభ్యసిస్తుంటారు, దీని వలన విద్యార్థులు నాన్ లోకల్ గా వెళ్ళి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతారన్నారు. జోన్ 2 సుమారు గా 300 కిలోమీటరులు దూరం కావడం తో ప్రజలు ఇబ్బంది పడతారన్నారు. ఈ ప్రాంతం జోన్ 1లో తిరిగి చేర్చడం సముచితం అని పేర్కొన్నారు. అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వారిని కలిసి జోన్ 2 లో చేర్చడం వలన అల్లూరి జిల్లా ప్రజలకు జరుగు నష్టాలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. సమావేశంలో లకే. రవీంద్రబాబు పాత్రుడు (జేఏసీ చైర్మన్), యు. వెంకట గిరి (కార్యదర్శి), గిరిజన ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు మసాడ ఈశ్వరరావు, ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు రొబ్బ నాగభూషణ్, కుడుముల కాంతారావు, రావుల జగన్ మోహన్, వల్ల సలీం, కే వెంకట రమణ, గుల్లేలి సింహాద్రి, కుందూరు సురేష్, ఎస్ నాగరాజు, ఎస్ సంజీవరాజు, రఘునాథ్, మహేశ్వరరావు, సుబ్రహ్మణ్యం జేఏసీ అరకు, పాడేరు, చింతపల్లి యూనిట్ల అధ్యక్షులు కే సుబ్రమణ్యం, భద్రయ్య కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదంలో

ఆరుగురికి గాయాలు ... ముగ్గురి పరిస్థితి విషమం

అరకు రూరల్, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : అరకులోయ మండలం లో శుక్రవారం జరిగిన రెండు వేరు వేరు ప్రమాదంలో ఆరుగురు గాయపడగా , వారిలో మండలంలోని భీముడివలస దగ్గర జరిగిన ద్విచక్ర వాహనాల ఢీకొన్న సంఘటనలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో అరకులోయ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి తదుపరి పాడేరు ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు .వివరాల్లోకి వెళితే ..... అరకులోయ మండలంలోని భీముడు వలస గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు డీ ఢీకొన్నాయి. ఈ సంఘటనలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. భీముడు వలస గ్రామములో జరిగిన ఓ ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఎదురుగా మరో ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు డికోవడంతో ఈ సంఘటన జరిగింది. దీంతో హుటాహుటిన అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఇందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో పాడేరు ఆసుపత్రికి తరలించారు. హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ దిగువ సల్లంగి గ్రామానికి చెందిన

పాలిసెట్ హాల్ టికెట్ల పంపిణీ

ఎస్.రాయవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండలంలో పెద్ద గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పి ఆర్‌టి యు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు శుక్రవారం పాలీసెట్ హాల్ టికెట్లను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రామకృష్ణ చేతుల మీదగా అందజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులు దీవిస్తూ ఆయన కొన్ని సూచనలు, సలహాలు విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు బాలు, ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ సీతారామరాజు, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు సమన్వయకర్త సత్యనారాయణ, కార్యక్రమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఘనంగా శివాలయ, సుబ్రహ్మణ్యేశ్వర, విగ్రహాల ప్రతిష్ట

నూతన ఆలయాలను సందర్శించిన స్పీకర్ అయ్యన్న

మాకవరపాలెం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాలయం, శివాలయాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సందర్శించిన అయ్యన్నపాత్రుడు నూతన ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ మేరకు శుక్రవారం మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో మూకల బాలకృష్ణ గ్రామ పెద్దల సహకారంతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ సుబ్రహ్మణ్యేశ్వరనూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా మండలంలోని కె.తూటిపాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సందర్శించి దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో రెండు గ్రామాల్లో నూతన దేవాలయాలను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నట్లు అయ్యన్న తెలిపారు గ్రామాలలో మరిన్ని దేవాలయాలు,దేవతల ఆలయాల నిర్మాణం వలన ప్రజలు ఆధ్యాత్మిక చింతన వైపు మల్లేందుకు ఎంతో దోహదపడు తుందన్నారు దైవభక్తి ప్రజల్లో పెంపొందడం వలన మానవ విలువలు పెంపొంది, మంచి మార్గం అనుసరించేందుకు అవకాశం ఉందన్నారు ఆలయాలు దర్శించడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ప్రజలలో ఐకమత్యం బలపడుతుందని అయ్యన్న అభిప్రాయపడ్డారు గిడుతూరులో సువిశాల ప్రాంగణంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ నిర్మించడం ఈప్రాంత ప్రజలకు ఎంతో ఆధ్యాత్మిక కేంద్రంగా యశస్సాంతం చెందుతుదన్నారు రాజకీయాలకు, వర్గాలకు మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఆలయ సందర్శన చేసుకోవాలని,తద్వారా ఐక్యమత్యం మరింత పెరిగి అభివృద్ధికి దోహదపడు తుందన్నారు కొత్త తూటిపాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయాన్ని, సందర్శించిన అయ్యన్నపాత్రుడు ఆలయాన్ని నిర్మించిన విధానంపై స్థానిక పెద్దలను అభినందించారు మారుమూల ప్రాంతాల సైతం ఆధ్యాత్మికత మరింత పెరిగేందుకు ఇటువంటి ఆలయాల నిర్మాణం శుభ పరిణామం అన్నారు గిడుతూరుసుబ్రహ్మణ్యేశ్వరాలయాన్ని సందర్శించిన అయ్యన్నపాత్రుడుకు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూకల బాలకృష్ణ, సంధ్యారాణి దంపతులు స్వాగతం పలికారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దాట్ల సూర్యనారాయణ రాజు, రాయల్ పార్క్ కృష్ణా ప్యాలెస్ అధినేత బంగారురాజు, పిఎసిఎస్ అధ్యక్షులు శీంరెడ్డి చినబాబు, టిడిపి నాయకులు చింతజీవి రాజు, పాల్గొనగా కె.తూటిపాల శివాలయం ప్రారంభోత్సవంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, మాజీ వైస్ ఎంపీపీ వబ్బలరెడ్డి గోవింద, టిడిపి నాయకులు అల్లు రామునాయుడు, యర్తల నందకిషోర్, అడిగర్ల శ్రీనివాసరావు, తూటిపాల టిడిపి నాయకులు నూకరాజు, రామారావు, తదితరులు పాల్గొన్నారు

బుచ్చయ్యపేట వాసులకు 'విద్యుత్' సెగ

మూడు రోజులు కరెంట్ కోతలు

బుచ్చయ్య పేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాబోయే మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. పవర్ గ్రిడ్‌లో ఏర్పడిన సాంకేతిక లోపాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు మండలంలోని వడ్డాది, పోలేపల్లి, రాజాం సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు ఈ ప్రభావం ఉండనుంది. ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటల నుంచి రాత్రి 11.00 గంటల మధ్యలో 2 నుంచి 3 గంటల పాటు ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ చర్యల భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు అనివార్య పరిస్థితుల్లో తీసుకున్న ఈ చర్యకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

రైతులకు నష్టపరిహారం చెల్లించకుండానే శంకుస్థాపనపై విమర్శలు

(రాంబిల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలంలో జెడ్ చింతవ, ఎం.చింతువ, వెంకయ్య పాలెం,గజిరెడ్డి పాలెం, కుండల దేవుని పాలెం,కొండవారి పాలెం, లోవపాలెం గ్రామాలలో 130 ఎకరాల్లో 6.5 గిగావాట్లు రెన్యూ సోలార్ ఇన్ గాట్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం శంఖుస్థాపన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు ప్రత్యేక ఆర్థిక మండలి రెండో విడత లో మొత్తం 300 ఎకరాలు భూములలో రైతులు సాగులో ఉన్న ఇంకా 120 ఎకరాలు కు పైగా నష్ట పరిహారం చెల్లించాలి,ఆ భూములలో గల కొబ్బరి, జీడి, మామిడి,సరుగుడు, యూకలిప్టస్ తోటలకు, తాటి,ఈత చెట్లు కు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంది అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి అవేమీ పట్టించుకోకుండా కంచే చేను మేసిన సందంగా 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించి నష్ట పరిహారం చెల్లించకుండా శంఖుస్థాపన చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు వెంటనే రైతులు సాగు భూములకు, తోటలకు నష్ట పరిహారం చెల్లించాలి, అనంతరం మాత్రమే ప్లాంట్ నిర్మించాలి.భూములు, ఇళ్లు, ఉపాధి కోల్పోయిన వారికి ఆర్ కార్డులు ఇచ్చి ఏర్పాటు చేసే కంపెనీలో పర్మినెంట్ ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు జూన్ నాటికి సుజల స్రవంతి నీరు అనకాపల్లి జిల్లా కు తీసుకువస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం చాలా ఆస్యాస్పదంగా ఉంది ప్రస్తుతం ఏప్రిల్ నెల చివర్లో ఉన్నాము, మధ్యలో మే నెల ఒకటి మాత్రమే ఉంది ప్రస్తుతానికి పోలవరం ప్రాజెక్టే పూర్తి కాలేదు, అలాంటిది సుజల స్రవంతి ప్రోజెక్ట్ ద్వారా నీరు ఎలా తీసుకువస్తారు ముఖ్యమంత్రి స్థాయిలో ఈ విధంగా అవాస్తవాలు మాట్లాడటం భావ్యం కాదని తెలిపారు వెంటనే రైతులు అభ్యర్థన మేరకు సుజల స్రవంతి ప్రోజెక్ట్ ఎలైన్ మెంట్ మార్పు చేసి,2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేసి భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన నష్ట పరిహారం చెల్లించాలి. అనంతరం సుజల స్రవంతి ప్రోజెక్ట్ పనులు ప్రారంభించాలి, బడ్జెట్ లో నిధులు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు అనకాపల్లి జిల్లాను నంగారెడ్డి జిల్లాగా మార్చాలనని ముఖ్యమంత్రి చెప్పడం చూస్తే రాబోయే కాలంలో జిల్లాలో రైతుల సాగులో ఉన్న భూములు మొత్తం స్వాధీనం చేసుకుని జిల్లాలో వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసి, భూములు మొత్తం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని కి రాష్ట్ర ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నారు ఈవిషయాన్ని జిల్లా రైతాంగం మొత్తం గుర్తించాలని కోరారు ప్రభుత్వం బలవంతపు భూసేకరణ కు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.అప్పలరాజు,డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము,జీ.దేముడునాయుడు, ఈ.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గెడ్డం బుజ్జి

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి శుక్రవారం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరుగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన మా నాయకుడు, జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్, సీఎం నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, కూటమి పార్టీలోని ప్రభుత్వ పెద్దలకు, జనసేన నాయకులకు, తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని చెప్పారు భక్తుల సౌకర్యాలు, క్షేత్ర అభివృద్ధి కోసం నా శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేసారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డుమెంబర్ జ్యోతుల నెహ్రూ, పత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, పిఠాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి ఎస్‌వి ఎస్‌ఎన్ వర్మ పత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ బాబి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

ఎర్రవరం వార్డులో ప్రజల మనిషిగా ఎదుగుతున్న నాయకుడిగా తులసీరామ్

ఎలమంచిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం వార్డ్‌లోని తెలుగుదేశం పార్టీ చెందిన సేనాపతి తులసీరామ్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా విశేషంగా కృషి చేస్తున్నారు వార్డులోనే ప్రజలకు ఏ సమస్య వచ్చినా తానే స్వయంగా వారి దగ్గరికి వెళ్లి ఆ సమస్యను పరిష్కరించే జట్టుగా చర్యలు చేపడుతున్నారు ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాంబిల్లి పర్యటన నిమిత్తం ఎర్రవరం వార్డు నుండి భారీ స్థాయికిలో ప్రజలను తరలించే కార్యక్రమా చేపట్టారు ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సభకు వార్డునుండి ప్రజలను తీసుకువెళ్లడమే కాకుండా వారిని తిరిగి గమ్యస్థానానికి చేరెందుకు తులసీరామ్ ప్రత్యేక బాధ్యతలు తీసుకున్నారు ఎర్రవరం వార్డులో తులసిరాం తన ప్రత్యేకతను చాటుకునే విధంగా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు

సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొనడంతో మృతి

రాంబిల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని ట్రాక్టర్ ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందారు దిమిలి గ్రామ రహదారిపై శుక్రవారం ఉదయం హోంరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. థెయిపుపల్లి గ్రామానికి చెందిన గల్లా శేషగిరిరావు (43), వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు దిమిలి గ్రామంలో వ్యవసాయ భూమి ఉండటంతో ప్రతిరోజూ సైకిల్‌పై వెళ్తూ ఉంటాడు. ఉదయం సుమారు 10.00గంటలకు వ్యవసాయ పనుల నిమిత్తం సైకిల్‌పై దిమిలి గ్రామానికి బయలుదేరిన శేషగిరిరావు, దిమిలి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోకి చేరుకున్న సమయంలో, ఎదురుగా ధాన్యం లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా నడుపుతూ అతడిని ఢీకొట్టాడు. దీంతో శేషగిరిరావు రోడ్డుపై పడిపోగా, ట్రాక్టర్ వెనుక చక్రం ఆయన నడుము ఎడమ భాగంపై వెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్రమైన గాయాలు కాగా, అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఈ ఘటనను గ్రామ పెద్ద సినిశెట్టి బుచ్చిరాజు మృతుడి భార్యగల్లా వరలక్ష్మికి తెలియజేశారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఆమె, భర్త ఆటోలో ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఉదయం సుమారు 11 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్యగల్లా వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సీహెచ్ నర్సింగరావు తెలిపారు

ఘనంగా ఆల్ ఇండియా మెజర్ పోర్ట్స్ బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్ ముగింపు వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 44వ ఆల్ ఇండియా మెజర్ పోర్ట్స్ బాడీ బిల్డింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్ 2025-26 ఏప్రిల్ 24, 2026న సాలిగ్రాంపురంలోని సాగరమాల కన్వెన్షన్ సెంటర్‌లో విజయవంతంగా ముగిశాయి. క్రీడోత్సవ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముగింపు కార్యక్రమంలో పోర్ట్ అథారిటీ చీఫ్విజిలెన్స్ ఆఫీసర్ అంకం ప్రసాద్, ఐఆఎస్ మరియు విభాగాధిపతులు పాల్గొన్నారు విజేతలను అభినందిస్తూ, పతకాలను అందజేశారు దేశంలోని ఆరు మెజర్ పోర్ట్ అథారిటీల నుంచి జట్లు పాల్గొని తమ శక్తి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి. 100 కేజీల విభాగంలో బంగారు పతకం, చెన్నై పోర్ట్ అథారిటీ, వెండి పతకం, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, కాంస్య పతకం, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, 100 కేజీలకు పైబడిన విభాగంలో బంగారు పతకం, చెన్నై పోర్ట్ అథారిటీ, వెండి పతకం, ముంబై పోర్ట్ అథారిటీ, కాంస్య పతకం, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, 56 కేజీల విభాగంలో బంగారు పతకం, చెన్నై పోర్ట్ అథారిటీ, వెండి పతకం, జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ, కాంస్య పతకం, దీన్‌దయాల్ పోర్ట్ అథారిటీ 67.5 కేజీల విభాగంలో బంగారు పతకం, ముంబై పోర్ట్ అథారిటీ, వెండి పతకం, జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ, కాంస్య పతకం, చెన్నై పోర్ట్ అథారిటీ, 82.5 కేజీల విభాగంలో బంగారు పతకం, చెన్నై పోర్ట్ అథారిటీ, వెండి పతకం, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, కాంస్య పతకం, ముంబై పోర్ట్ అథారిటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మాట్లాడుతూ విజేతలను అభినందించారు పోటీలో పాల్గొన్న అందరు క్రీడాస్ఫూర్తితో మంచి ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసించారు

పార్కుల్లో, స్టేడియంల్లో నడకపై పన్ను అసత్య ప్రచారం

ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీ పెర్వాన్) నడకపై అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కులు, స్టేడియంలలో నడకపై పన్ను వసూలు చేస్తున్నారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు విశాఖలో ప్రజల ఆరోగ్యం కోసం కోట్ల రూపాయల తో పార్కులు, క్రీడా మైదానాలను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్న ఆయన, ఎక్కడా వాకింగ్ ఫీజు వసూలు చేయడం లేదని తెలిపారు సుమారు 180 పార్కులను జీవీఎంసీ ప్రత్యక్షంగా లేదా నివాసితుల సంఘాలతో కలిసి నిర్వహిస్తోందని చెప్పారు ఇటీవల సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న "నడకపై పన్ను" అనే ప్రచారం తప్పుడు దుష్ప్రచారమని పేర్కొంటూ, ప్రజలు, వాకర్లు వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు ఇదే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కూడా ఖండించినట్లు తెలిపారు అసత్య ప్రచారాలను తిప్పికొట్టి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ పౌరులకు పిలుపునిచ్చారు

వీఎంఆర్‌డీఏ ఆస్తుల అద్దెకు టెండర్లు ఆహ్వానం

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం మహానగరప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన వాణిజ్య సముదాయాలు, షాపులు, ఆడిటోరియంలు, కార్యాలయాలు, ఖాళీ స్థలాలను అద్దెకు ఇవ్వడానికి టెండర్లు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు ఈ ఆస్తులను 3 సంవత్సరాల కాలానికి నెలసరి లేదా వార్షిక అద్దె ప్రాతిపదికపై కేటాయించనున్నారు ఆసక్తిగల అభ్యర్థులు వీఎంఆర్‌డీఏ వెబ్‌సైట్ లేదా కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చు. దరఖాస్తు రుసుము రూ.2,000గా నిర్ణయించగా, ఈఎండి గా వాణిజ్య సముదాయాలు, ఆడిటోరియంలకు రూ.1 లక్ష, షాపులకు రూ.50 వేలుగా నిర్ణయించారు దరఖాస్తులను ఏప్రిల్ 24 నుంచి మే 10 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని అధికారులు సూచించారు

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై ఎమ్మెల్యే వంశీకృష్ణ సందేశం

పోషణ పక్వాడ ఘన ముగింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు జగదాంబ జంక్షన్ సమీపంలో వున్న అంబికా బాగ్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు చిరుధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు కార్యక్రమం అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పాల్గొన్నారు

యువత కష్టం... అవకాశం కలిసినప్పుడే విజయం సాధ్యం...

గోపాలపట్నంలో నిర్వహించిన జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ -ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి అవకాశాలు, ఉపాధి: గణబాబు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నిరుద్యోగ యువత కష్టం.. దానికి తగ్గ అవకాశాలు కలిసి వచ్చినప్పుడే విజయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందని గుర్తుచేశారు వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమవడం అభినందనీయమన్నారు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు గోపాలపట్నంలో తొలి మేళాకు సుమారు 3,000 మంది హాజరయ్యారు, 50కి పైగా కంపెనీలు పాల్గొన్నాయని చెప్పారు ఐటీఐ జంక్షన్‌లో జరిగిన మేళాలో 2,108 మంది హాజరై 839 మంది ఎంపిక కాగా, తదుపరి మేళాలో 605 మందిలో 227 మంది ఎంపికయ్యారు వివరించారు మల్కాపురంలో నిర్వహించిన మేళాలో 1,035 మంది హాజరై 419 మంది ఉద్యోగాలు పొందారు తెలిపారు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఛాముండేశ్వరరావు, జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి అరుణ, పాల్గొన్నారు

అపాయంలో ఆశాకిరణం...

గాయపడిన వారికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గంటా

ఆనందపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఒక్క క్షణంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల జీవితాలను తారుమారు చేసింది. నీళ్ల కుండీల జంక్షన్ వద్ద శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో, బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి ప్రాణాలతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పద్మనాభం మండలం కృష్ణాపురానికి చెందిన జగదీష్, రమేష్ తమ పనుల కోసం బయలుదేరిన సమయంలో, వారి రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌ను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో రోడ్డుపై పడిపోయి బాధతో విలవిలలాడారు అదే సమయంలో అక్కడుగా వెళ్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ ఘటనను గమనించి వెంటనే స్పందించారు క్షణం ఆలస్యం చేయకుండా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించేలా ఏర్పాట్లు చేసి, వారికి తక్షణ వైద్య సహాయం అందేలా చూసారు "ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదు" అన్న భావనతో స్పందించిన ఆయన, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు ఈ ఘటన స్థానికంగా మానవీయ స్పందనకు ఉదాహరణగా నిలిచింది. ఈ ప్రమాదం మరోసారి రోడ్డు భద్రతపై అవగాహన అవసరాన్ని గుర్తుచేస్తోంది.

జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 20 వినతులు

-జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 20 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకారరావు తెలిపారు శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో వున్న తన ఛాంబర్ లో సిపిలు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 03, ఈస్ట్ జోన్ కు 03, నార్త్ జోన్ కు 08, వెస్ట్ జోన్ కు 01, పెందుర్తి జోన్ కు 04, గాజువాక జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు

సింహాచలం భూముల లీజ్‌పై రాజకీయ వివాదం

గూగుల్ ఒప్పందానికి మద్దతు

పి. ఎం. పాలెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నంలో సింహాచలం దేవస్థానం భూముల లీజ్ అంశం రాజకీయంగా చర్చనీయాంశమైంది. సుమారు 161 ఎకరాల భూమిని గూగుల్కు లీజ్ ఇవ్వడం ద్వారా 11 ఏళ్లలో రూ.300 కోట్ల ఆదాయం వచ్చేలా తీసుకున్న నిర్ణయాన్ని మాజీ సర్పంచ్ పాశర్లపూడి ప్రసాద్ స్వాగతించారు ఈ నిర్ణయంపై విమర్శలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు గతంలో దేవస్థానం భూముల ఆక్రమణలను అడ్డుకున్నామని పేర్కొన్నారు ప్రస్తుతం లీజుకు ఇస్తున్న భూమి

25skl13:25skl13.qxd 24-04-2026 22:54 Page 1

ఉత్తమ అధికారులకు అవార్డులు

కంచిలి, ఏప్రిల్24, ప్రభాతవార్త : ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు అవార్డులు అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండర్కర్ చేతుల మీదుగా కంచిలి డిప్యూటీ ఎండిఓ జి.వీరభద్రస్వామి, తలతంపర పంచాయతీ అభివృద్ధి అధికారిణి వి.విజయలక్ష్మి అవార్డులు అందుకున్నారు. వీరికి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

పేదలకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : నిమ్మక

సీతంపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : పేదలకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన సీతంపేటలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కడుపునిండా మూడు పూటలా ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అన్న క్యాంటీన్లు ప్రారంభించారని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రాన్ని సందర్శించి డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నిల్ జగన్నాథ్, టిడిపి ఇంచార్జ్ పడాల భూదేవి, ఏఎంసీ చైర్మన్ సంధ్యారాణి, ఇమరక పవన్, టిడిపి మండల అధ్యక్షులు సవర తోట ముఖలింగం, కర్నాన అప్పలనాయుడు, జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే అశోక్

కవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : దేవాలయాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శుక్రవారం మండలం శ్రీ చక్ర పెరిమాత స్వామి ఆలయ ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న మండపానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గల ఆలయాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని ఘంటాపదంగా తెలిపారు.ఆలయ ధర్మకర్తలు పి.కృష్ణారావు, రాంబాబు నాయుడు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, బార్ల జగన్నాథం, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించాలి : కలెక్టర్

వీరఘట్టం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందించే సేవలు పారదర్శకంగా ఉండాలని తహశీల్దార్ సిబ్బంది కి జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. శుక్రవారం పాలకొండ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. మండల కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ సేవలు, విధుల్లో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని హాజరు పట్టికతో పాటు భూమి రికార్డులు, రీసర్వే పురోగతి మరియు పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ సేవల పనితీరును మెరుగుపరచాలని, డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. తనిఖీలో తహసీల్దార్‌తో పాటు కార్యాలయ రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ తిరువీధి, కుంకుమ పూజ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం భాగంగా శుక్రవారం అంజనేయస్వామికి తీరువీధి, కుంకుమపూజలు వేదపండితులు సుసరాపు చంద్రశేఖరశర్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు మెండ అప్పన్న, నేతింటి సింహాచలం దంపతులచే వేద పండితులు చంద్రశేఖర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ ప్రవచనకారులు సనపల కరుణ్‌కుమార్ భక్తులను ఉద్దేశించి పలు సందేశాలు వివరించారు. తీరువీధిలో సుమారు 150 మంది చేసిన కోలాటం భక్తులకు అకట్టుకుంది. అలాగే ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మహాఅన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హజరు కావాలని ఆలయ ధర్మకర్తలు అప్పన్న, సింహాచలం కోరారు.

ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం : కూన

ఆమదాలవలస, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం శాంతినగర్ కాలనీ ఎమ్మెల్యే రవికుమార్ నివాసములో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. వచ్చిన సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల ప్రగతితోనే దేశాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలుగా ఉన్న పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్పష్టం చేశారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నడుకుదిటి రజని ఎన్ఇఆర్‌తో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే నిజమైన పురోగతి సాధ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని కొనియాడారు. విప్లవాత్మక సంస్కరణలు, నూతన పథకాల ద్వారా గ్రామాల్లో సమగ్ర మార్పునకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు రజని ఎన్ఇఆర్ మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ ద్వారా లభించిన స్వయం పరిపాలన హక్కులు ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు దిశానిర్దేశం చేశాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి భానోజీనాయుడు, మాజీ సర్పంచ్‌లు పిసిని జగన్నాథం నాయుడు, రౌతు శ్రీనివాసరావు, బాలి శ్రీనివాసరావు, సన్యాసప్పల నాయుడు, కొత్తకోట్ల సత్యం అప్పుడు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

రాజాం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు దాహం తీర్చే విధంగా మున్సిపల్ కార్యాలయం ముందు పురపాలక సంఘం తరుపున చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్, మున్సిపల్ కమీషనర్ ఆకురాతి రామచంద్రరావు, అసిస్టెంట్ ఇంజినీర్ పి.వెంకట రామరాజ్, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంధిపేటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం సంధిపేట గ్రామంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జర్జాన ప్రవీణ్ కుమార్ 62 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా వెన్ను మోకాళ్ళ నొప్పులు, డయాబెటిస్, శ్వాస సమస్యలు, చర్మ రోగాలు, ఇతర దీర్ఘకాలిక సమస్యలకు మందులు పంపిణీ చేసి యోగ విశిష్టత జీవన శైలి మార్పుల వల్ల కలిగే ఉపయోగాలు తెలుపుతూ ఆసుపత్రిలోని ఆయుర్వేద వైద్య సేవలు ఉచిత యోగ శిక్షణ వంటి సేవలు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వైద్యులతో పాటు యోగ గురువులు చంద్రశేఖర్, ఉషారాణి, ఆసుపత్రి సిబ్బంది పద్మావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

కవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కవిటి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఉత్సవాలను దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో హెల్త్ త్రినాథ్, ఏవో శ్రీనివాస్ రెడ్డి సంయుక్తంగా ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, మండల కోసం పాండవ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కర్రి గోపయ్యలతోపాటు ఎంపీటీసీ పూడి నీలాచలం అలానే పలువురు ఎంపీటీసీలకు ఘనంగా సన్మానించే కార్యక్రమం చేపట్టారు.

మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు ఐదుగురుకి స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా సన్మానించారు. వీరిలో కల్లి లక్ష్మణరెడ్డి, బోయిన గోవింద రాజులు, ఆయన సతీమణి బోయిన శారదాంబ, లొట్టి రామారావు, దేవాది సింహాద్రమ్మలు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కలింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లకు ఇలా సన్మానించటం ఎంతో సంతోషకర విషయమన్నారు. దేశాభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ఇంకా బలోపేతం అయితే సత్ఫలితాలు పొందవచ్చునని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లు సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ కల్లి నాగయ్యరెడ్డి, వార్డు మెంబర్లు మంచాల వెంకటరావు, నొగాపు నాగరాజు, పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసి, గ్రామ పెద్దలు కోరాడ పెద్ద గోవింద, చిన్న గోవింద, తదితరులు ఉన్నారు.

ఉపరాష్ట్రపతి ప్రతిపాదిత పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

శ్రీకాకుళం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ సోమవారం జిల్లాకు విచ్చేయనున్న పర్యటనకు యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. పర్యటనలో భాగంగా ఆయన ప్రయాణించే హెలికాప్టర్ల ల్యాండింగ్ కోసం డచ్‌బంగ్లా, పోలీసు క్వార్టర్స్ మైదానాల్లో ఉన్న హెలిప్యాడ్‌లను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేపీ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. వీవీఐపీ భద్రతా నిబంధనల ప్రకారం ప్రధాన హెలిప్యాడ్‌కు అనుబంధంగా మరొకటి ఉండాలన్న నిబంధన మేరకు, డచ్‌బంగ్లా వద్ద ప్రస్తుతం ఉన్న దాని పక్కనే మరో కొత్త హెలిప్యాడ్‌ను నిర్మించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీసు క్వార్టర్స్‌లోనూ అదనపు హెలిప్యాడ్ నిర్మాణానికి స్థలాన్ని ఖరారు చేస్తూ, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు స్పష్టం చేశారు.అనంతరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పర్యటనలో ఎక్కడా ఎటువంటి ప్రోటోకాల్ లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాల వద్ద భద్రత, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎస్పీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భద్రతా వలయం పకడ్బందీగా ఉండాలని, కాన్వాయ్ మార్గంలో ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. ఆర్ అండ్ బీ, రెవెన్యూ, పోలీస్, ఇతర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ఆమదాలవలస, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త): సమాజంలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీ యమని కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ (వెంకటేష్) అన్నారు. సరుబుజ్జిలి మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన ఎడ్ల రమ్య పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సేవా గుణం కలవారు ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యడ్ల శ్రీనివాసరావు వర్ధంతి సందర్భంగా అతని భార్య రమ్య సుమారు 50 మంది అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టి కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగిబేరి ఆనంద్, బొడ్డేపల్లి చంద్రశేఖర్, బైరి రాము, రోనంకి దినేష్, సంతోష్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా

పలాస, ఏప్రిల్ 24 ప్రభాతవార్త: అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. పలాస ఆర్‌డిఓ కార్యాలయం వద్ద గురువారం తమ సమస్యలు పరిష్కారించాలంటూ అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయం ఎఓ ప్రకాష్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్స్‌గా మార్చాలని, ఆయాలకు ప్రమోషన్ గైడ్ లైన్స్‌లో మార్పులు చేయాలని కోరారు. పింఛన్‌తో కూడిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన అంగన్వాడీల మట్టి ఖర్చులు అమలు సరళతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బి.సునీత, బి.ఈశ్వరమ్మ, బి.శ్రీదేవి, గీతాదేవి, పార్వతి, లక్ష్మి, కళ్యాణి, శ్రీదేవి, యాదవతి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

బోండిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

సీతంపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : బోండిలో క్రికెట్ టోర్నమెంట్‌ను సీతంపేట ఎస్సై వై.ఆమన్నరావు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో యువత క్రీడల పట్ల మంచి ప్రతిభా కనబరుస్తున్నారని అన్నారు. క్రికెట్ ఇరు జట్లు ఆడేటప్పుడు ఓడిపోయిన జట్టు స్పోర్టివ్‌గా తీసుకోవాలని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి : డీఎస్పీ భవాని

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కాశీబుగ్గ డిఎస్‌పి టి.భవాని ఆదేశించారు. ఆమె బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఇచ్ఛాపురంలో పర్యటించారు. వికేపేట రోడ్డు, దాసన్నపేట ఇతర ట్రాఫిక్ పాయింట్‌లను తనిఖీ చేశారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని చెప్పారు. రోడ్డుపై ఆక్రమణలు లేకుండా చూడాలని ఆదేశించారు. కొలిగాం రోడ్డులో ఇప్పటికే భారీ వాహనాలు రాకపోకలపై ఆంక్షలు ఉన్నాయని టౌన్ ఎస్ఐ ఎం.ముకుందరావు డిఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.

జిల్లా ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా ఉత్తమ డెప్యూటీ ఎంపీడీఓగా దుంపల శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్.వెంకటరావు చేతులమీదుగా శుక్రవారం ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. మండలంలో పారిశుధ్యం మెరుగు పరిచడం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు విషయంలో కీలక పాత్ర పోషించడం వల్ల సీఈఓ పేర్కొన్నారు. అలాగే తాళ్లవలస గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.విజయకుమార్ వర్మ ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్నారు.

శ్రీకాకుళం వార్త

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

రణస్థలం, ఏప్రిల్ 34 ప్రభాతవార్త : గ్రామ స్వరాజ్యమే దేశాభివృద్ధికి మూలమని, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు లభించిన స్వయం పాలనాధికారం ప్రజల సాధికారతకు నాంది అని మండల అధికారులు పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జె.ఆర్.పురం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మేస్త్రి పాణికుమార్‌కు ఘన సత్కారం మండల స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో ఈశ్వరరావు, మండల ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోనే పారిశుద్ధ్య నిర్వహణలో జె.ఆర్.పురం పంచాయతీని ప్రథమ స్థానంలో నిలిపినందుకు గాను, శానిటేషన్ మేస్త్రి వడ్డాది పాణికుమార్‌ను అధికారులు ఘనంగా సత్కరించారు. సాయికుమార్ చేతుల మీదుగా పాణికుమార్‌కు శాలువా కప్పి, దేవుని చిత్రపటాన్ని బహుకరించారు. ఈ వేడుకలో ఎల్.అప్పన్న ఇంజనీరింగ్ ఏఈఈ, ఎ.మార్కండేయ రావు, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీల కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు మరియు సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జ్ఞానేశ్వరి

పాతపట్నం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని మండలంలోని తిడ్డిమి పంచాయతీ కార్యదర్శి ఆర్ జ్ఞానేశ్వరి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డును అందుకున్నారు. పంచాయతీ అభివృద్ధిలో ఆమె కనబరిచిన ప్రతిభకు, అంకితభావానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ మరియు డి.ఎల్.డి.ఓ చేతుల మీదుగా జ్ఞానేశ్వరి ఈ అవార్డును అందుకున్నారు. జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సహకరించిన ఉన్నతాధికారులకు, గ్రామ ప్రజలకు, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమెకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా గఘుధసుని అమ్మవారి ఆలయ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : కొలిగాం గ్రామ దేవత మా గఘుధ సుని అమ్మవారి ఆలయ ప్రతిష్ట వైభవంగా జరుగుతుంది. పూజల్లో ఎమ్మెల్సీ నర్తు రామా రావు చామంతి దంపతులు, ఎంపిపి బోర పుష్ప, లోపింటి దీనభందు రెడ్డి, సంతోస్ మండలో, లోపింటి దుర్యోధన పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

పాతపట్నం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి, నాణ్యత లేని రహదారి మరమ్మత్తులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి.నారాయణమూర్తి విమర్శించారు. ఇటీవల పాతపట్నం, తెంబూరు రహదారి మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల విస్తరణతో పాటు, గ్రామీణ రోడ్లను నాణ్యతతో నిర్మిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే గోవిందరావు, నేడు నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత లేని పనులతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. పాతపట్నం నుండి టెక్కలి వరకు ఉన్న రహదారి జాతీయ రహదారి తర్వాత అత్యంత కీలకమైనదని, దీనిపై వందలాది గ్రామాల ప్రజలు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఆధారపడి ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మరమ్మత్తులు అత్యంత దారుణంగా ఉన్నాయని, ఇవి పాతపట్నం, మెళియాపుట్టి రహదారిలాగే మరమత్తులు చేపట్టిన కొద్ది రోజుల్లోనే పాడైపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం నాటి అవసరాలకు అనుగుణంగా నిర్మించిన ఈ రహదారులు ప్రస్తుత రద్దీకి సరిపోవడం లేదని, వీటిని విస్తరించాల్సింది పోయి, కేవలం కంకరతో కప్పడం, అరకొర మరమ్మత్తులు చేయడం దేనికి సంకేతం? అని నారాయణమూర్తి ప్రశ్నించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు, అధికార పార్టీ నేతలకు పట్టింపు లేదని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక రహదారుల నిర్మాణాలకు హడావుడిగా శిలాఫలకాలు వేసి, శంకుస్థాపనలు చేసినా ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు క్షేత్రస్థాయిలో నిలదీయకముందే పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రహదారుల నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, నాణ్యతా లోపాలపై ఉన్నత

25-4-9th cheli.qxd OK:25-4-9th cheli.qxd 1/1/02 6:54 AM Page 1

ఆంధ్రావని న్యాయపీఠంపై తొలి వనిత

భారతీయత అంటేనే మహిళల ఔన్నత్యానికి పెట్టింది పేరు. ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా వేసిన ముందడుగులో జస్టిస్ లీసా గిల్ శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. మహిళా లోకానికే మణిదీపంగా రాణించిన ఆమెకు న్యాయం పట్ల వున్న నిబద్ధత ఇతరులకు స్ఫూర్తిదాయకం.

కొత్త విధానం, కొత్తగా సర్వోన్నత పదవి, కొత్త హైకోర్టు, కొత్త ప్రాంతం, నవ్యాంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితురాలై జస్టిస్ లీసా గిల్ చరిత్ర సృష్టించారు.

రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళ ప్రధాన న్యాయమూర్తిగా లీసా గిల్ నియమితులవడం ఆ రాష్ట్రానికే వన్నె తెచ్చింది. పంజాబ్ హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసి.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీ చేసిన కారణం కొలీజియం కొత్త వరవడి సృష్టించింది. ఆమెను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పట్టాకట్టాలని తలబోసి ఇక్కడికి పంపింది.

గత నెలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్యూస్నే జడ్జిగా నియమితులైన జస్టిస్ గిల్, ఏప్రిల్ 25న ఆ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు.

కొత్త విధానం ప్రకారం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోయే న్యాయమూర్తిని, ఆ ఖాళీ ఏర్పడటానికి ప్రాధాన్యంగా రెండు నెలల ముందే బదిలీ చేయవచ్చు. దీనివల్ల, కొత్తగా బాధ్యతలు స్వీకరించే ప్రధాన న్యాయమూర్తి అధికారికంగా బాధ్యతలు చేపట్టే ముందే హైకోర్టు పనితీరు, పరిపాలనా వ్యవహారాలపై అవగాహన పెంచుకోగలుగుతారు.

తద్వారా కొత్తగా వచ్చే న్యాయమూర్తి ఆయా హైకోర్టు పనితీరుతో పరిచయం పెంచుకోవడానికి వీలవుతుంది. జస్టిస్ గిల్‌ను మొదట బదిలీ చేసి, ఆ తర్వాత పదోన్నతి కల్పించాలన్న నిర్ణయాన్ని కొలీజియం తీసుకుంది.

జస్టిస్ గిల్ పంజాబ్ విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగం పూర్వ విద్యార్థిని. ఆమె అక్కడి నుంచే బీఏ ఎల్ఎల్బీ (మూడేళ్లు), ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. ఆమె 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, పంజాబ్, హర్యానా హైకోర్టులో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. సంవత్సరాలుగా, ఆమె చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి, అనేక ప్రభుత్వ రంగ బోర్డులు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు..

ఆమె 2014 మార్చి 31న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.. అక్కడ ఆమె సీనియారిటీలో మూడవ స్థానంలో ఉన్నారు.

మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్‌ఫూల్ సింగ్ బ్రార్ కుమార్తె అయిన జస్టిస్ గిల్, న్యాయశాస్త్రపు పద్ధతులకు దగ్గరగా పెరిగారు.

ఈ సాన్నిహిత్యమే ఆ తర్వాత ఆమెకు స్థిరమైన, విస్తృతమైన న్యాయవాద వృత్తిని అందించింది. చండీగఢ్ వాస్తవ్యురాలైన ఆమె, కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసి, ప్రభుత్వ మహిళా కళాశాల నుండి హ్యుమానిటీస్‌లో డిగ్రీని పొందారు. ఆ తర్వాత పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి., ఎల్.ఎల్.ఎం. డిగ్రీలను అందుకున్నారు.

మార్చి 2014లో న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన ఆమె, గత నెలలో ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ అయ్యే ముందు దశాబ్దానికి పైగా న్యాయమూర్తిగా పనిచేశారు.

ఈ ముందస్తు మార్పు ఇప్పుడు ఆమెను ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నత స్థాయికి సజావుగా నడిపిస్తోంది.

భారతీయత అంటేనే మహిళల ఔన్నత్యానికి పెట్టింది పేరు. ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా వేసిన ముందడుగులో జస్టిస్ లీసా గిల్ శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు.

న్యాయ రంగంలో దాదాపు 36 సంవత్సరాల అనుభవం, అందులో 11 సంవత్సరాలకు పైగా న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవంతో, జస్టిస్ గిల్ ఇప్పుడు తన కొత్త పాత్రలోకి అడుగుపెడుతున్నారు. ■

తరవాని

వేసవి కాలానికి ఎంతో సానుకూలమైన ద్రవ ఆహారం ఏదైనా ఉంటే అది తరవానియే. వంటికి చలువ చేస్తుంది. పూర్వీకుల నుండి వస్తున్న ఒక సాంప్రదాయ వంటకం గోదావరి జిల్లాలలో, తెలంగాణలోని కొన్ని మారుమూల ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన ఈ తరవాని లేని పల్లెటూరు లేదంటే నమ్మండి. దీనిని కొన్ని ప్రాంతాల్లో లక్ష్మీ ్మ చారు అని కూడా అంటారు. దీని కోసం ప్రతి ఇంట్లో వంటగదిలో ఒక మట్టి కుండను ఉంచుతారు. బియ్యం వండటానికి ముందు, బియ్యం కడిగిన గంజి నీటిని పక్కన పెట్టండి. ఆ నీటిని కుండలో రెండు మూడు రోజుల పాటు నిల్వ ఉంచండి. పులియబెట్టే ప్రక్రియలో, నీటిలో అప్పటికే ఉన్న విటమిన్ బి, కి ప్రోటీన్ కలుస్తుంది. ఇప్పుడు ఆ నీరు ప్రోటీన్లు, విటమిన్లతో సమృద్ధిగా ఉంటుంది.

కావలసినంత నీరు (తర్వానీ) తీసుకుని, వంకాయ, సొరకాయ వంటి కూరగాయ ముక్కలను వేయండి. కూరగాయలు మెత్తబడే వరకు కొద్దిసేపు ఉడకనివ్వండి. తరువాత పచ్చిమిర్చి, కారం, చింతపండు గుజ్జు, కొద్దిగా పంచదార లేదా బెల్లం, రుచి కోసం సరిపడా ఉప్పు వేయండి. దీనిని మళ్ళీ 2 నుండి 3 నిమిషాల పాటు ఉడకబెట్టండి. స్టవ్ ఆపివేయండి. దీనిలో పోపు కలపండి.

ఇది వేసవిలో బాగా పులుస్తుంది. ఎక్కువగా దీనిని వేసవి కాలంలోనే తయారు చేస్తారు. దీనిని వేడి వేడి అన్నంతో పాటు ముద్ద పప్పు, అప్పడాల మేళవింపుతో వడ్డించండి. ఇంతకన్నా రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారం మరో విధంగా కానీ, మరో రూపంలో కానీ లేదండి. ■

చిక్కుముడులు.. జీవన సత్యాలు..

చిన్నప్పుడు.. పరికిణీతో ఉన్నప్పుడు అమ్మ జడ వేస్తుంది. చింపిరి తలకు చిక్కు తీసి ప్రేమతో కమ్మని కబుర్లు చెప్పుకుంటూ కుదురుగా ఉండని చిట్టి తలను వెనక్కి లాక్కుంటూ అందంగా అలంకరిస్తుందని అందరికీ తెలిసిందే! అప్పుడు కూడా తల్లి తన కూతుర్ని ప్రేమతో ప్రేమగా మాట్లాడుతూనే వారి జుట్టు దువ్వెనతో దువ్వెటప్పుడు అలవోకగా నోటంట వచ్చే నీతి కథలను చెపుతుంటుంది. పిల్లలకు ఈ సమయంలో సున్నితమైన ప్రేమ కబుర్లు అవసరం.

జుట్టును మృదువుగా శుభ్రం చేయడమే కాదు. జీవితంలో ఎన్ని చిక్కులొచ్చిన ఒద్దికగా సమస్యల్ని కుదుట పరచుకునేలా కుదుళ్లను గట్టిగా కట్టుకోవడ్లని చెబుతుంది. పాపిట తీస్తూ మంచి జీవితానికి పాపిట కలబోతాను గురించి వివరిస్తుంది. జుట్టును మృదువుగా కుంచే లేదా చిన్న దువ్వెనతో సున్నితంగా బ్రష్ చేస్తుంది. జుట్టు విపరీతంగా చిక్కుముడులు లేకుండా సున్నితంగా సరి చేస్తుంది. కండిషనర్‌తో జుట్టును చేతుల్లోకి తీసుకుని ఒకటికి రెండు సార్లు దువ్వుతుంది.

ఇలా కేశాల విషయంలో తీసుకునే జాగ్రత్తలే ముందు ముందు అమ్మాయికి సొంతంగా జడ వేసే స్థాయికి నేర్పరితనం అబ్బుతుంది. పాప జుట్టును కాంబ్ చేసే సమయంలో, జుట్టును నాజూకుగా పిల్లల కోసం మరింత జాగ్రత్తగా దువ్వుతుంది. ఇలా చేసెటపుడు జీవన సత్యాలను రంగరించి చెప్పే కబుర్లు పాప మనసును తేలిక పరుస్తాయి. జుట్టులో చెవులు కప్పబడి ఉండకుండా, నీట్‌గా జడ వేయాలి. జుట్టు రేగకుండా గట్టిగా కట్టాలి. దువ్వే సమయంలో మెరుగైన హెయిర్ కేర్ నిర్వహణ అవసరం. ఆ సమయంలో ప్రేమ చూపిస్తూ జీవిత సత్యాలను కలగలుపు మాటలతో బోధిస్తూ ఉంటే మరీ మంచిది. ఇప్పుడు వాళ్లంతా ఆధునికంగా, కాస్త సింపుల్‌గా జడ వేసుకోవాలని అనుకుంటున్నారు. జారుముడితోనైనా పర్వాలేదని ధోరణికి వచ్చారు.

శారీరక సౌందర్యం మీద వారికి పెద్దగా జిజ్ఞాస ఉండడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో.. అలా ఎందుకు తయారవకూడదో, నలుగురిలోకి వెళ్లేటప్పుడు ఎలా మసలుకోవాలో తొలి గురువు అమ్మే చెబుతుంది. జీవితంలోని చిక్కుముడులకు అమ్మ చెప్పే మొదటి పాఠం పసి వయసు నుంచే మొదలవుతుంది.

– ఎస్.వి.జ్యోతి

దానగుణం

అంగ దేశానికి రాజైన కర్ణుడు, మహాభారతంలో అత్యంత ఉదాత్తమైన గుణాలున్న వీరుడిగా ప్రసిద్ధి పొందాడు. అతని జీవితం పరీక్షలతో నిండిపోయినా, అతని హృదయం దయ, దానం, నిజాయితీతో ఎల్లప్పుడూ ప్రకాశించింది. ఒకసారి, ఉదయం సూర్యోదయ సమయంలో కర్ణుడు తన నిత్య దాన ధర్మాలను ఆచరిస్తూ ఉండేవాడు. అతని వ్రతం ఏమిటంటే తన దగ్గరకు వచ్చిన యాచకుడిని ఖాళీ చేతులతో పంపించకూడదు. అదే సమయంలో ఒక వృద్ధ బ్రాహ్మణుడు అతని ముందుకు వచ్చాడు. అతను బలహీనంగా కనిపించినా, అతని కళ్లలో ఒక విశేషమైన ప్రకాశం కనిపించింది. "మహారాజా, నాకు మీ సహాయం కావాలి" అని బ్రాహ్మణుడు అన్నాడు. కర్ణుడు సంతోషంగా,"మీరు కోరింది ఏమైతే అది నేను ఇస్తాను," అని సమాధానమిచ్చాడు.

బ్రాహ్మణుడు ఆలోచించి, "నాకు మీ కవచ కుండలాలు కావాలి" అన్నాడు.

ఇది సాధారణ అభ్యర్థన కాదు. కవచం, కుండలాలు కర్ణుడికి జన్మతః వచ్చినవి. అవి అతన్ని అజేయుడిగా కాపాడేవి. అవి లేకపోతే యుద్ధంలో అతనికి ప్రాణాపాయం ఉండేది.

అయినా, కర్ణుడు క్షణం కూడా ఆలోచించలేదు. "దానం అంటే త్యాగం. అది మనస్ఫూర్తిగా ఉండాలి" అని చెప్పి, తన కవచం, కుండలాలను తీసి బ్రాహ్మణునికి ఇచ్చాడు. ఆ బ్రాహ్మణుడు వాస్తవానికి దేవేంద్రుడు. కర్ణుని దానగుణాన్ని పరీక్షి ంచడానికి వచ్చాడు. కర్ణుని త్యాగం చూసి అతను ఆశ్చర్యపోయాడు. వెంటనే తన అసలు రూపాన్ని చూపించి, "నీ దాన గుణం అపారమైనది. నీకు ప్రతిఫలంగా ఈ శక్తివంతమైన ఆయుధాన్ని ఇస్తున్నాను" అని వరం ఇచ్చాడు. కర్ణుడు ఆ వరాన్ని కూడా వినయంగా స్వీకరించాడు. అతనికి దానం చేయడం వల్ల ఏ నష్టం వచ్చినా పట్టించుకోలేదు. ఎందుకంటే అతని విశ్వాసం. "ధర్మం ఎప్పటికీ మనతో ఉంటుంది" అనే దానిలో ఉంది. ■

చిట్కా..

అందానికి మరింత అందాన్నిచ్చేది దుస్తులు. మీ శరీర లావణ్యం ఎత్తు, లావును అనుసరించి దుస్తులు ఎంపిక చేసుకోండి.

– ఒకటి/రెండు బీట్‌రూట్ స్లైసులను ఉడికించి టొమాటో సూప్‌లో కలిపితే మంచి రంగు వస్తుంది. ■

జెట్లీ షూటింగ్ అంతా ఫ్లైట్ లోనే చేశాం

మునుపెన్నడూ చూడని వినూత్నమైన కాన్సెప్టులతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు రితేష్ రానా, ఇప్పుడు జెట్లీతో మరో క్రేజీ ఎక్స్‌పెరిమెంట్‌కు సిద్ధమయ్యారు. కమెడియన్ సత్యను పూర్తిస్థాయి హీరోగా ఆవిష్కరిస్తూ, 80 శాతం షూటింగ్‌ను విమానంలోనే జరుపుకున్న ఈ చిత్రం.. హైవోల్టేజ్ సస్పెన్స్, కడుపుబ్బ నవ్వించే హ్యూమర్ కలయికగా రాబోతోంది. మే 1న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న తరుణంలో, సినిమాలోని ఊహించని మలుపులు ఆడియన్స్‌ను థ్రిల్‌కు గురిచేస్తాయని రితేష్ రానా ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వివరాలు ఆయన మాటల్లోనే..

దర్శకుడు రితేష్ రానా

'నిజానికి ఇది ఒక పెద్ద హీరోతో చేయాల్సిన ఇంటెన్స్ థ్రిల్లర్. కానీ, ఒకే లొకేషన్ (ఫ్లైట్)లో సినిమా అంటే రిస్క్ అనిపించింది. అదే సత్య అయితే హ్యూమర్ పండుతుంది. మార్కెట్ కూడా బాగుంటుందని తనని ఎంచుకున్నాను. తను మొదట షాక్ అయినా, కథ విన్నాక చాలా ఎక్సైట్ అయ్యాడు. కథ మొత్తం జెట్ (విమానం)లో జరుగుతుంది. అలాగే మనందరికీ తెలిసిన ఫేమస్ నటుడు జెట్ లీ పేరు కలిసొచ్చేలా ఉంటుందని ఈ టైటిల్ ఫిక్స్ చేశాం. షూటింగ్ అంతా ఫ్లైట్ లోనే చేయడం నిజానికి చాలా కష్టం. దీని కోసం ఒకే ఫ్లోర్ మీద ఎకానమీ, బిజినెస్ క్లాస్, కార్గో, కాక్పిట్ అని ఐదు రకాల సెట్స్ వేశాం. నా కెరీర్ లోనే ఇది టెక్నికల్ గా చాలా టఫ్ మూవీ. వెన్నెల కిషోర్ ఇందులో సుడోకు పిచ్చి ఉన్న వ్యక్తిగా కనిపిస్తారు. ఆయన చేసే కామెడీ చాలా కొత్తగా ఉంటుంది. ఇక అజయ్ గారు ప్రజాపతి అనే బ్యాంక్ స్కామ్ క్రిమినల్ పాత్రలో కనిపిస్తారు. ఆయన్ని పట్టుకోవడమే సినిమాలో మెయిన్ థ్రిల్. ఇందులో హ్యూమర్, సస్పెన్స్, థ్రిల్.. ఈ మూడు సమపాళ్లలో ఉంటాయి. ముఖ్యంగా సీజీ వర్క్ చేసిన రెండు యాక్షన్ సీక్వెన్సులు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయి. ఇదొక కంప్లీట్ ఎంటర్‌టైనర్. నాకు హారర్ జానర్ అంటే చాలా ఇష్టం. నా నెక్స్ట్ సినిమా కచ్చితంగా హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది.

కమల్‌కు రాని అదృష్టం నాకు దక్కింది

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించే తరుణ్ భాస్కర్, రైటర్, డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ గాయపడ్డ సింహం. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్ మరియు జీ స్టూడియోస్ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందింది. మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో, చిత్రంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి విలేకరులతో ముచ్చటించి సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాలో నేను బ్రూటల్ ధర్మ అనే పాత్రను పోషించాను. క్యారెక్టర్ ఆర్క్‌లో ఏదైనా ఛాలెంజ్ ఉంటే నటుడిగా నాకు చాలా ఎక్సైటింగ్‌గా ఉంటుంది. కమల్ హాసన్ వంటి మహానటులు కూడా చేయని ఒక విభిన్నమైన పాత్ర చేసే అదృష్టం ఈ సినిమా ద్వారా నాకు కలిగింది.

ఒకే గెటప్‌లో ఉంటూ ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్‌లో రెండు వేర్వేరు షేడ్స్ చూపించడం ఈ పాత్రలోని ప్రత్యేకత అని తెలిపారు.

సినిమా శైలి గురించి వివరిస్తూ, ఇది పూర్తిగా రియలిస్టిక్, హిలేరియస్ హ్యూమర్‌తో సాగే ఎంటర్‌టైనర్ అని పేర్కొన్నారు. పాత్ర పేరు బ్రూటల్‌గా ఉన్నప్పటికీ, స్క్రీన్‌పై తాను చేసే పనులు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయని జేడీ ధీమా వ్యక్తం చేశారు.

తన

ప్రేమకి పులిహోర కలిపేశారు

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తరుణ్ భాస్కర్ హీరోగా, రైటర్, డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎంటర్టైనర్ గాయపడ్డ సింహం. పవన్ సదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుండి ప్రేమకి పులిహోర అనే ఫోర్త్ సింగిల్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాట సాధారణ మెలోడీలా కాకుండా, నేటి తరం యువతకు కనెక్ట్ అయ్యేలా ప్రేమకి పులిహోర పేరుతో చాలా ఫన్నీగా సాగుతుంది. మోడరన్ లవ్‌లో ఉండే అటుపోటులు, కన్ఫ్యూజన్, మరియు సరదా అంశాలను ఈ పాటలో హ్యూమరస్‌గా చూపించారు. ముఖ్యంగా నచ్చిన అమ్మాయిని ఇంప్రెస్ చేయడానికి హీరో చేసే ప్రయత్నాలు, ఆ క్రమంలో ఎదురయ్యే చిన్న చిన్న అడ్డంకులు రిలేటబుల్‌గా ఉన్నాయి. స్వీకర్ అగస్తి ఈ పాటకు లైట్ అండ్ బ్రీజీ ట్యూన్ అందించారు. అర్బన్ టచ్‌తో కూడిన ఈ స్టైలిష్ మ్యూజిక్ శ్రోతలను వెంటనే ఆకట్టుకునేలా ఉంది.

చివరి దశలో పురుష చిత్రీకరణ

సరస్వతి బత్తుల సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల కోటేశ్వరరావు నిర్మిస్తున్న తాజా చిత్రం పురుష. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయమవుతున్నారు. వీరు వులవల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతూ తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ మరియు గ్లింప్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను నెలకొల్పాయి. ముఖ్యంగా శ్రవణ్ భరద్వాజ్ అందించిన పాటలు యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉండటం సినిమాపై ఉన్న క్రేజ్‌ను మరింత పెంచింది. ఈ చిత్రంలో సప్తగిరి, వెన్నెల కిషోర్, కసిరెడ్డి రాజ్‌కుమార్, అనంత్ శ్రీరామ్ వంటి భారీ తారాగణం నటిస్తుండటంతో, వినోదానికి లోటుండదని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. సతీష్ ముత్యాల విజువల్స్, కోటి ఎడిటింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

రావణుడు వర్సెస్ కుబేరుడు

ఇండియన్ సినిమా నుంచి రాబోతున్న అవైటెడ్ భారీ సినిమాల్లో పాన్ వరల్డ్ లెవెల్లో ప్రెజెంట్ చేస్తున్న సినిమా రామాయణ కూడా ఒకటి. ఇందులో రణబీర్ కపూర్ రామునిగా, సీతగా సాయి పల్లవి అలానే రావణ పాత్రలో కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్నారు. యష్ ఎంట్రీ కోసం ఒక అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేశారని సమాచారం. రావణుడు తన సోదరుడైన కుబేరుడిని ఓడించి లంకను ఎలా కైవసం చేసుకున్నాడు అనే అంశంపై ఒక భారీ యుద్ధ సన్నివేశాన్ని షూట్ చేయబోతున్నారు. ఇది యష్ ఇమేజ్‌కు తగ్గట్టుగా చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. రావణుడికి పది తలలు ఉండటాన్ని గ్రాఫిక్స్‌లో రొటీన్‌గా చూపించకుండా, ఒక వినూత్నమైన టెక్నాలజీతో చూపించబోతున్నారట. ఇది సినిమాలోనే అత్యంత ఆసక్తికరమైన అంశమని స్వయంగా యష్ పేర్కొన్నారు. దర్శకుడు నితీష్ తివారీ ఈ సినిమాలో రావణుడిని కేవలం ఒక క్రూరమైన విలన్‌గా కాకుండా, ఒక మల్టీడైమెన్షనల్ క్యారెక్టరిస్టిక్స్‌తో, అతనిలోని పాజిటివ్ కోణాలను కూడా సినిమాలో చూపించబోతున్నాం చూపిస్తున్నారు.

మాస్ జాతరకు ముహూర్తం

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరో భారీ కాంబినేషన్ సెట్ అయింది. నటసింహం నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో ఓ క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతోంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో సినిమా (ఎన్‌బీకే 111) సెట్స్‌పై ఉండగానే, బాలయ్య తన తదుపరి చిత్రాన్ని కొరటాల శివతో ఖరారు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ చిత్రాన్ని మే 1వ తేదీన ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించనున్నారు. జూన్ నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గతంలో బాలయ్య సూపర్ హిట్ చిత్రం సింహాకి రచయితగా పనిచేసిన కొరటాల శివ, ఇప్పుడు దర్శకుడిగా ఆయనను ఎలా ఎలివేట్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. దేవరతో గ్లోబల్ హిట్ అందుకున్న కొరటాల, బాలయ్య మార్క్ పవర్ ఫుల్ మాస్ ఎలిమెంట్స్‌కు తనదైన శైలిలో సామాజిక సందేశాన్ని జోడించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌పై త్వరలోనే స్పష్టత రానుంది.

జూన్ నుంచి షూటింగ్ షురూ..

దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న తాజా మల్టీస్టారర్ చిత్రంలో విక్టరీ వెంకటేష్ నందమూరి కల్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేష్ సరసన కీర్తి సురేష్, కల్యాణ్ రామ్ సరసన కృతి శెట్టి కథానాయికలుగా ఎంపికయ్యారు. వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న 5వ సినిమా ఇది. కల్యాణ్ రామ్‌ను పటాస్ సినిమాతో దర్శకుడిగా పరిచయం చేసిన అనిల్ రావిపూడి, దాదాపు 10 ఏళ్ల తర్వాత మళ్లీ ఆయనతో కలిసి పనిచేస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ నెల నుంచి ప్రారంభం కానుంది. మొదటి షెడ్యూల్‌లో వెంకటేష్, కీర్తి సురేష్ పాల్గొంటారని సమాచారం. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఇది అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, యాక్షన్, ఫ్యామిలీ డ్రామాతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. ప్రస్తుతం వెంకటేష్ తన తదుపరి చిత్రం (త్రివిక్రమ్ దర్శకత్వంలో లేదా ఏకే 47/ఆదర్శ కుటుంబం అనే ప్రచారంలో ఉన్న చిత్రాలు) పూర్తి చేసిన వెంటనే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది.

కరసామి గర్జన



వెర్సటైల్ స్టార్ ధనుష్ హీరోగా, మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా కర. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డా. ఇషారి కె. గణేష్ నిర్మించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన తెలుగు టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'పంటో.. గడ్డో.. పాపమో.. పుణ్యమో.. తను నాటింది తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోతకొచ్చింది. అంతకంటే ముందు నా మీద పడ్డ మచ్చని తుడిచేయాలి అంటూ ధనుష్ చెప్పిన డైలాగ్స్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచాయి. కరసామి అనే యువకుడు తనపై పడ్డ నిందను ఎలా ఎదుర్కొన్నాడు? తనను నమ్ముకున్న వారి కోసం ఎలా పోరాడాడు? అనే అంశాలను టీజర్‌లో చాలా ఇంటెన్స్‌గా చూపించారు.

ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ బ్యానర్లపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర భారీ స్థాయిలో విడుదల చేస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం, థేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న కర చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

త్వరలోనే చిత్ర యూనిట్ ట్రైలర్‌ను కూడా విడుదల చేయనుంది.

మెక్సికోలో వారణాసి ప్రచారం

దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం వారణాసి. గ్లోబల్ అడ్వెంచరస్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా ప్రచారానికి సంబంధించి ఒక భారీ అప్డేట్ బయటకు వచ్చింది. సినిమాను కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ప్రమోట్ చేయడంలో మాస్టర్ అనిపించుకున్న రాజమౌళి, వారణాసి కోసం గ్లోబల్ స్కెచ్ సిద్ధం చేశారు. మెక్సికోలో శుక్రవారం నుంచి 26 వరకు జరగనున్న ప్రతిష్టాత్మక కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్ ఈవెంట్‌లో ఈ సినిమా ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించబోతున్నారు. ఇందులో సినిమా మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్ క్లిప్పింగ్స్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాల గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ ఈవెంట్‌కు చిత్ర నిర్మాతల్లో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ స్వయంగా హాజరుకానున్నారు. దర్శకుడు రాజమౌళి ఒక ప్రత్యేక వీడియో సందేశం ద్వారా అక్కడి ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడనున్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన సత్కారం

గరివిడి, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు నిర్వహించి శుక్రవారం రిటైర్ అయిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు గరివిడికి చెందిన హైకోర్టు న్యాయవాది, భారత ఆహార సంస్థ న్యాయ సలహాదారు డాక్టర్ మజ్జి సూరిబాబు దుస్సాలువతో సత్కరించి ఆయన సేవలను కీర్తించారు. పుష్పగుచ్ఛం తోపాటు సన్మానపత్రాన్ని అందించి ఆయన సేవలను కొనియాడారు. హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా ధీరజ్ సింగ్ ఠాకూర్ చేసిన సేవలను ఈ సందర్భంగా సూరిబాబుతో పాటు న్యాయవాదులు శ్లాఘనీయమన్నారు. న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్ సత్కార కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు హరిత,రచన,రామకృష్ణ, సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ తిల్హరి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సూరిబాబు సత్కరించటం పట్ల పలువురు సూరిబాబు ని అభినందించారు.

బస్సు షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

పాచిపెంట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : కర్రివలస జంక్షన్ వద్ద సాలూరు, పాచిపెంటకు అనేక అవసరాల మేరకు వెళ్లడానికి ప్రయాణికులు కర్రివలస జంక్షన్ వద్ద ఎండకి ఇబ్బంది పడుతూ వానకు తడుస్తూ ప్రయాణికులు వాహనాల కోసము నిరీక్షిస్తుంటారు. పాచిపెంట మండలం కర్రివలస పంచాయతీలో కర్రివలస గ్రామంలో సచివాలయంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండడంతో ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం విద్యార్థులు కళాశాలకు ప్రజలు అనేక అవసరాల నిమిత్తం ఆ జంక్షన్ వద్ద ప్రయాణికులు బస్సు షెల్టర్ లేకపోవడం వర్షాకాలంలో ఎండాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలిపారు. వృద్ధులు చంటి పిల్లల తల్లులు వేసవి కాలంలో ఉష్ణోగ్రతల పెరగడం వల్ల పాచిపెంట సాలూరు వెళ్ళినందుకుబస్సులు ఆటోలు కొరకు గంటలు తరబడి కర్రి వల్ల జంక్షన్ వద్ద నిరీక్షించవలసి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే కర్రివలస జంక్షన్ వద్ద బస్సు షెల్టర్ నిర్మాణం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

గరివిడి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త : స్తానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధించారు. భోగాపురం అవంతీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ లో జరిగిన మెగా జాబ్ ఫెయిర్‌లో గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీ ల్లో ఉద్యోగాలు పొందారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అవంతీ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ మాజీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్తెంశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ చాటుకొని ఉద్యోగాలు పొందడం ముదావహం అన్నారు. అధ్యాపకుల మెరుగైన విద్యాబోధన విద్యార్థుల ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, కళాశాల పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, ప్లేస్ మెంట్ అధికారి కె.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించిన జనసేన నేతలు

సాలూరు, ఏప్రిల్ 24, ప్రభాత వార్త: సీనియర్ రాజకీయవేత్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు అనారోగ్యంతో కన్ను మూయడంతో జనసేన నేతలు ఆయన తనయుడు క్యాబినెట్ మినిస్టర్ నాదెండ్ల మనోహర్‌ను కలసి పరామర్శించి తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం పిపిఎం మణ్యం జిల్లా జనసేన పార్టీ ఇన్చార్జ్ ఆదాడ.మోహన్ ఇంకా జనసేన నాయకులు గుమ్మా.నాగార్జున హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్న నాదెండ్ల మనోహర్ నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తోటపల్లిలో విగ్రహావిష్కరణ

గరుగుబిల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : తోటపల్లిలోని జట్టు ట్రస్టు కార్యాలయంలో జరిగిన కీ.శే.పి.ఎస్.ప్రకాశరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్.ఎల్. సి. పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ ప్రకాశరావు మాస్టర్ ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన పోరాట యోధుడని కొనియాడారు. ముందుగా ప్రకాశరావు మాస్టర్ గారి విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలసి ఆవిష్కరించిన రఘు వర్మ ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఉండాల్సిన గురు శిష్య బంధాలను ప్రస్తావించారు. ప్రకాశరావు మాస్టర్ వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న అనేక మంది విద్యార్థులు ఇప్పుడు చాలా గొప్ప స్థాయిలో ఉన్నారనీ వారందరూ ఇప్పటికీ ప్రకాశరావు సేవలు మరువలేదన్నారు. ఉపాధ్యాయులకు ముఖ్యంగా వారు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడంలో చాలా విశేషమైన కృషి చేశారని తెలిపారు. మనందరం వారి ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు జోగినాయుడు గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ ఉపాధ్యాయులు కు అతను మార్గదర్శి అని, క్రమశిక్షణ గల వారు అని కొనియాడారు. జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ ప్రకాశరావు గారితో జట్టు ట్రస్టు కు మరియు వ్యక్తిగతంగా తనకు ఎంతో సహకారం అందించారని, తేజో అనే పేరుతో ఎంతో మంది గిరిజన నిరాశ్రయ పిల్లలకు ఆశ్రయం కల్పించారని, ఉపన్యాసాలతో వట్టి మాటలు మాటలు మాట్లాడకుండా చేతలతో పనులు చేసి చూపిన మహనీయుడన్నారు.. వారి సహాయార్థం ఉపాధ్యాయులను సంఘటితం చేసి ఫండ్ సమకూర్చారని, జట్టు ట్రస్టు కార్యాలయ నిర్మాణానికి కూడా కొంత సహాయం అందించారని అందువల్ల వారి పేరుమీద ఒక బ్లాక్ నిర్మించామని ఆభవంలోనే ప్రకృతి వ్యవసాయ శిక్షణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రౌతు వాసుదేవరావు మాట్లాడుతూ ప్రకాశరావు . కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాలతేరు శ్రీనివాస్. పాలతేరు కిరణ్, ఉపాధ్యాయులు, జట్టు ట్రస్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : మండుతున్న ఎండ వేడిమి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని నెల్లి మర్ల ఎస్ఐ బి. గణేష్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పాదచారులు, వాహన చోదకులను దృష్టిలో పెట్టుకొని కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఎస్ఐ గణేష్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు, తీవ్రవడగాల్పుల దృష్ట్యా ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటుతున్నదని దీనివల్ల ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని, తప్పనిసరి పరిస్థితుల్లో వస్తే శరీరం డిహైడ్రేషన్ కాకుండా ఎప్పటికప్పుడు మంచినీరు మజ్జిగ తీసుకోవాలని ఆయన సూచించారు. తొలి రోజు శుక్రవారం మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు అవగాహన నిమిత్తం డ్రగ్స్ ,మహిళల భద్రత ,రోడ్డు భద్రత నిమిత్తం ప్లెక్సీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు ఏ. సత్యనారాయణ (సతీష్), రమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఒడిశా సర్కారు దౌర్జన్యంపై ఏపీకి మౌనం సరికాదు

సీపీఎం జిల్లా కమిటీ ప్రకటన

సాలూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : కొటియా వివాస్పద సరిహద్దు గ్రామాల్లో గిరిజనుల ఇల్లకు ఒరిస్సా పోలీసులతో వచ్చి మందుస్తు సమాచారం లేకుండా స్థానిక గిరిజనులు వ్యతిరేకించిన జనాభా లెక్కలు సేకరిస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ ఖండించింది.శుక్రవారం జిల్లా కార్యదర్శి కొల్లి.గంగు నాయుడు మాట్లాడుతు ఒరిస్సా సర్కార్ సహకారంతో పోలీసులు దౌర్జన్యంగా గిరిజనులకు ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.అలాగే అనేక సందర్భాల్లో ఏపి రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక మంత్రికి సమస్యను పరిష్కారంచలని సీపీఎం పార్టీ ఇంకా గిరిజనులు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా కేంద్రం జోక్యం చేసుకొని రెండురాష్ట్రాలతో చర్చలు జరిపి సరిహద్దు గ్రామాల సమస్య పరిష్కారించలని అలాగే మంత్రి వొరవ చూపాలని కోరారు.లేనియెడల గిరిజనులను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు.పార్టీ నాయకులు ఎన్.వై.నాయుడు,కోరాడఈశ్వరరావు,మర్రి శ్రీను పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

లక్కవరపుకోట, ఏప్రిల్ 24, ప్రభాత వార్త: మండలంలోని శ్రీ రాంపురం గ్రామ కేంద్రం గా నడప బడుతున్న స్టీల్ ఏక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం కంపెనీ ఎండి తండ్రి అయిన బండి రామారావు 30 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం ఈ సందర్భంగా బండి రామారావు మనువడు మోహిత్ మనుమరాలు రమీలలు చుట్టు పక్కన గల శ్రీ రాంపురం కొత్త పాలెం గ్రామం లోని మహిళలకు అలాగే కంపెనీ లో పని చేసే మహిళలకు మొత్తం గా 450 చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ మాట్లాడుతు కంపెనీ ఏం డి లు అయిన బండి సురేష్ బండి రమేష్ ల తండ్రి అయిన బండి రామారావు ప్రోత్సాహం తో వ్యాపార రంగంలో ఉన్నత సిఖిరాలు అందుకున్నారు అని అయన తన జీవిత కాలం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు అని తండ్రి బాట లోనే కంపెనీ యాజమానులు అయిన సురేష్ మరియు రమేష్ లు కంపెనీ చుట్టూ ప్రక్కల గ్రామాలలో మోలిక సదుపాయాల కల్పనతో పాటు అనేక సేవా కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఎందరో నిరుద్యోగులు ఈ కంపెనీ లో పని చేస్తూ వారి కుటుంబాలను పోసించుకుంటున్నారు అని అలాగే జాతీయ అభివృద్ధి లో కంపెనీ తన ఉత్పత్తులు ద్వారా పాలు పంచుకుంటున్నది అన్నారు కంపెనీ ఉద్యోగులు అలాగే చుట్టూ వున్నా గ్రామాలలో గల ప్రజలు సంక్షేమము పట్ల కంపెనీ యాజమాన్యం సానుకూల దృక్పథంతో ఎప్పుడు వుంటుంది అన్నారు ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు మేనేజర్ లు శ్రీ రాం పురం కొత్త పాలెం గ్రామాల మాజీ సర్పంచ్లు సేశావతారం అర్జున రావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఒమ్మి విద్యార్థుల సత్తా

నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: సతివాడ ఆదర్శ పాఠశాల ఆరోతరగతి ప్రవేశపరీక్ష ఫలితాల్లో ఒమ్మి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని హెచ్ఎం అండలూరి సత్యానందం ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ప్రవేశ పరీక్షకు అన్ని పాఠశాలల నుండి మొత్తం 369 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, ఒక్క ఒమ్మి పాఠశాలకు ఐదు ర్యాంకులు దక్కాయన్నారు. మల్యాడ దేవిసౌమ్య 91 మార్కులు సాధించి రెండో ర్యాంక్ సాధించగా, అంబళ్ల జ్ఞానదీపు 90 మార్కులు సాధించి మూడో ర్యాంక్, పక్కి నిహారిక 85 తొమ్మిదో ర్యాంక్, అంబళ్ల దుర్గా ప్రణవి 84 మార్కులతో 12వ ర్యాంక్, పిన్నింటి సాహిత్య 76 మార్కులు సాధించి 33వ ర్యాంక్ సొంతం చేసుకున్నారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

ఎల్.కోట నూతన ఎస్ఐగా రామకృష్ణ

లక్క వరపు కోట, ఏప్రిల్ 24,ప్రభాత వార్త : లక్కవరపుకోట మండలంకి నూతన ఎస్ఐగా జె రామ కృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన నవీన్ పడాల్‌కు బొబ్బిలి బదిలీ కావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి జే రామకృష్ణ బదిలీ పైన ఇక్కడకి వచ్చారు ఈయన 2020 బ్యాచ్ కి చెందిన వారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ లక్కవరపు కోట పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్నానని, మండలంలో శాంతి భద్రతలు కాపాడటంలో అందరి సహాయ సహకారాలతో ముందుకు వెళతాను అన్నారు జిల్లా ఎస్పి, అలాగే ఇతర ఉన్నత అధికారుల సూచనలు మేరకులా ఆర్డర్ పరి రక్షణ కోసం కృషి చేస్తాను అన్నారు.

నేడు ప్రత్యేక గ్రీవెన్స్

మక్కువ,ఏప్రిల్ 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలనుండిరాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అర్జునరావు తెలిపారు.

కార్యదర్శులు సక్రమంగా పనిచేయాలి : డీఎల్‌పీవో

పాచిపెంట, ఏప్రిల్ 24: మండలం సచివాలయం పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు ప్రజలతో మమాకమై వారి సేవలో కార్యదర్శిలు పనిచేయాలని డిఎల్పిఓ నాగభూషణరావు అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఆయన కార్యదర్శి సమావేశం ఏర్పాటు చేశారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్యం పనులపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని కోరారు. సచివాలయం పరిధిలో ప్రజలు తీసుకొచ్చిన అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కార్యదర్శిలకు ఆదేశించారు. ఎంపీడీవో బివిజే పాత్రో, ఈ ఓ పి ఆర్ డి మల్లేశ్వరరావు కార్యదర్శులు పాల్గొన్నారు.

నాయుడువలసలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే

రామభద్రపురం, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : గ్రామ స్థాయిలో ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతాను బేబీనాయన సచివాలయంలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు.. నాయుడువలస, సోంపురం, ఇట్లామామిడిపల్లి పంచాయితీలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ అర్జీలను ఎమ్మెల్యే అందజేయగా, తక్షణమే సమబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం, ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఈరోజు వచ్చిన 59 అర్జీలను (పెన్షన్లు 18 12, పంచాయితీ రాజ్ 10, హౌసింగ్ 03, రెవిన్యూ 07, విద్యుత్ శాఖ 04, 03, ఆరోగ్యశాఖ . వాహనమిత్ర పథకం 02) పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. విజయనగరం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు , రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కరరావు , విజయనగరం పార్లమెంట్ టీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ, హౌసింగ్, పోలీసు శాఖ, ఇరిగేషన్ మొదలగు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .

ధర్మరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: ధర్మ రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నిష్కల్మషానంద తోంద్రంగి అప్పారావు ఆర్యులు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట లో విమలాంబ ఈశ్వరి మాత 5వ వార్షికారాధన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అచలానంద పోలుబోతు రామారావు ఆర్యులు ఆధ్వర్యంలో జరిగిన వేద వేదాన్తీత వైజ్ఞానిక మహాసభలో అప్పారావు మాట్లాడారు. ఇతరులకు హాని తలపెట్టకుండా, సహాయం చేసేందుకు నిరంతరం సిద్ధంగా ఉన్నప్పుడే మానవజన్మ సుకృతం అవుతుందని అన్నారు. జీవులను గౌరవించడమే ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. పెద్దలను గౌరవించడం, ఇతరులను ప్రేమించడం నిత్య కృత్యంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతాజీ నిత్య నిర్మలాంబ సీతా మహాలక్ష్మమ్మ, భావానంద కెళ్ల ఆదినారాయణ ఆర్యులు , నిర్మలానంద అద్దేపల్లి తాతబ్బాయి ఆర్యులు, విమలాంబ ఈశ్వరి మాత సమేత అచలానంద పూలు బూతు రామారావు ఆర్యులు ప్రసంగించారు. అనంతరం మహిళా సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కాళేశ్వరీ మాతాజీ, సమరస నిర్మలాంబ కొయ్యినేని సింహాచలాయమ్మ, పూర్ణాంభ అమ్మడమ్మ తదితరులు మహిళలను ఉద్దేశించి ప్రవచనం చేశారు. శుక్రవారం ఉదయం మేలుకొలుపు ప్రభాత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గురుభక్త శ్రేష్టానంద భాస్కరరావు ఆధ్వర్యంలో గురు గీతా పారాయణం జరిగింది. పోలుబోతు రామారావు ఆర్యులు పాదుకా పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విధిగా ఫొటోలు అప్లోడ్ చేయాలి

మక్కువ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: మండలంలో సంబర పంచాయతీలో సబ్బివాని చెరువు పనులను ఎంపీడీవో అర్జునరావు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. వేతనదారుల మాస్టర్ల ను వెరిఫై చేస్తూ ఎన్ఎంఎంఎస్ లో విధిగా ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్క వేతన దారుడు వారి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలను తవ్వించుకోవాలని వేసవి ఎండల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ శ్రీనివాసరావు బీఎఫ్టీ ఈశ్వరరావు ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

విజయనగరం 25
పార్వతీపురం మన్యం
వార్త

నేలబావిలో పడి ఒకరి మృతి

రామభద్రపురం, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : దాహార్తిని తీర్చుకోవడానికి వెళ్ళి ప్రమాద వశాత్తూ నేలబావిలో జారిపడి ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తారాపురం గ్రామానికి చెందిన పిల్ల లక్ష్మణ (77) శుక్రవారం ఉదయం పొలం పనికి వెళ్లి చాకిరేవు పొలంలో సామంతులు కొత్తయ్యకు చెందిన నేలబావిలో నీరు తాగడానికి దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై అతని కుమారుడు వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్సి సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు

రుణాలను వినియోగించుకోవాలి

కొత్తవలస (ప్రభాత వార్త) ఏప్రిల్ 24: గులివిందాడ గ్రామ సంఘంలో జరుగుచున్న సూక్ష్మ క్రెడిట్ ఋణ ప్రణాళిక (తిదిలిశి) ను జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (శ్రీనివాస్ పాణి (వెలుగు) పరిశీలించారు. ఈసందర్భమ్గా మాట్లాడుతూ సభ్యులకు అవసరమైన మేరకు జీవనోపాదులు కల్పనకు తిదిలిశి ను ఉపయోగించు కోవాలని తెలియజేశారు.ప్రభుత్వం సి.ఐ. ఎఫ,ఉన్నతి,స్త్రీనిధి, బ్యాంకు నుండి సభ్యులకు ఋణాలు జీవనోపాధులకు మంజూరు, గత సంవత్సరం జిల్లాలో 1500 కోట్లు మంజూరు చేయడం జరిగిందిని తెలిపారు. గ్రామంలో చదువుకొని ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందిని తెలియజేశార ఈ సంవత్సరంలో తీసుకుంటున్న ఋణాలు జీవనోపాదులకు తీసుకొంటున్నారో 100 దానికే వినియోగించాలన్నారు.. సమావేశంనకు కొత్తవలస మండలం ఎపిఎం ఎ.వెంకటరమణ, జిల్లా ఐబి ఎపిఎం వి. విశ్వేశ్వరరావు , గ్రామ సంఘం అధ్యక్షులు పి. లక్ష్మి, సిసి ఎం. భారతి , విఓఏ లు జి. ఎర్లమ్మ, జి. దేవి, ఈ నారీలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల మండలంలో ఆర్డీవో పర్యటన

నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. సుధాసాగర్ శుక్రవారం నెల్లిమర్ల మండలంలో పర్యటించారు. పినతరిమి గ్రామంలో సబ్‌స్టేషన్, హెలీప్యాడ్ కోసం ప్రతిపాదించిన భూమి, నెల్లిమర్లలో ప్రతిపాదించిన ఎస్ టి పి , సతివాడ గ్రామంలో ఎఫ్ పి ఓ కేంద్రం కోసం ప్రతిపాదించిన భూమి, నెల్లిమర్ల అర్బన్‌లో ఉన్న మార్కెట్ యార్డులో హెలీప్యాడ్ కోసం ప్రతిపాదించిన భూమిని ఆయన పరిశీలించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ కె. శ్రీకాంత్, మండల సర్వేయర్ వెంకట రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. సతీష్, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

రియాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

బొబ్బిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: పట్టణం చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యుడు రియాజ్ ఖాన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బొబ్బిలి మెయిన్ రోడ్‌లో తన షాప్ వద్ద వేసవి తాపాన్ని చల్లబరచడానికి చలివేంద్రాన్ని ప్రారంభించమని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేద్దాం

బొబ్బిలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : అంతర్జాతీయ రోటరీ బొబ్బిలి యూనిట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలను విస్తృతం చేయాలని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జె క్యూ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రోటరీ కార్యాలయంలో రోటరీ సభ్యులతో సమావేశాన్ని బొబ్బిలి క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గడచిన కాలంలో రోటరీ సంస్థద్వారా చేసిన సేవాకార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ రోటరీ సభ్యులు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తూ రోటరీ కి సమాజంలో మంచి గుర్తింపు ని తేవాలన్నారు. రోటరీ ద్వారా మహిళలకు లక్షా 50 వేల రూపాయల విలువచేసే కుట్టుమిషణులను త్వరలో పంపిణీ చేస్తామన్నారు. మున్సిపల్ అధికారులు అనుమతితో చర్చ్ సెంటర్ లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టే ఆలోచన చేస్తున్నామన్నారు. కాన్సర్ స్క్రీనింగ్ పాప్ స్మియెర్ పరీక్షలు బ్రెస్ట్ కాన్సర్ పరీక్షలు ఈ నెలాఖరున నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల విజయవాడ కె ఎల్ యూనివర్సిటీలోనిర్వహించే డిస్ట్రిక్ట్ లెర్నింగ్ సెమినార్ కు వివిధ విభాగాల చైర్మన్స్ ను హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ డైరెక్టర్ శ్రీనివాసన్ పూర్వ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సంకర రావు, కృష్ణ మోహన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు వాడిన వారిని కఠినంగా శిక్షిస్తాం

బొబ్బిలి, ఏప్రిల

25-04pg10exB.qxd:25-04pg10exB.qxd 1/1/02 6:21 AM Page 1

క్లైమాక్స్‌కు ప్లే ఆఫ్ రేస్

(వార్తా క్రీడా విభాగం)

ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్ రేసు ఉత్కంఠభరితంగా మారింది. పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ముందంజలో ఉండగా... చెన్నై, గుజరాత్ వంటి జట్లు పుంజుకుని రేసులో నిలుస్తున్నాయి. మరోవైపు ముంబై, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు తీవ్ర ఒత్తిడిలో ఉన్నాయి. లీగ్ తొలి దశలో నిరాశజనక ఆటతీరు కనబరిచాయి. ఇకపై ప్రతి మ్యాచ్ ప్లే ఆఫ్ సమీకరణాలను మార్చే కీలకఘట్టంగా మారనుంది.

దాదాపు ప్లే ఆఫ్ ఖాయం

పంజాబ్ కింగ్స్ స్థిరమైన ప్రదర్శనతో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో అజేయంగా కొనసాగుతోంది. అయిదు మ్యాచ్‌ల్లో గెలుపొందగా, ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయింది. 11 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుత ఫామ్ చూస్తే శ్రేయాస్ సేన ప్లే ఆఫ్ స్థానం గ్యారంటీగా మారింది. ఆడాల్సిన 8 మ్యాచ్‌ల్లో ఓ మూడు మ్యాచ్‌లు నెగ్గినా ప్లే ఆఫ్‌కు ఢోకా ఉండదు. 2025 సీజన్‌లోనూ టాప్ ప్లేస్‌తో ప్లే ఆఫ్ చేరిన పంజాబ్ కింగ్స్... ఈసారి కప్ అందుకోవడమే లక్ష్యంగా కొనసాగుతోంది.

రాయల్‌దీ అదే రూట్

స్వదేశీ యంగ్ గన్స్ రాజస్థాన్ రాయల్స్ ఆడే మ్యాచ్‌ల్లో 5 విజయాలు, 2 ఓటములు.. మొత్తం పది పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చక్కని నెట్‌రన్‌రేట్ కలిగి ఉంది. ప్రస్తుతం బెటర్ పొజిషన్‌లో ఉన్నా... లీగ్ రెండో స్టేజ్‌లో కూడా ఇదే తరహా ఆటతీరు కనబరిస్తే ప్లేఆఫ్‌కు చేరవచ్చు. వరుసగా నాలుగు విజయాల తర్వాత అనూహ్యంగా రెండు ఓటములు ఎదుర్కొన్న రాజస్థాన్ రాయల్స్... చివరి మ్యాచ్‌లో గెలిచి పుంజుకుంది.

కమాండింగ్ పోజిషన్‌లో ఆర్సీబీ

డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్... పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ప్లే ఆఫ్ రేసులో బలమైన కంటెండర్‌గా ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 2 ఓటములు.. మొత్తం 8 పాయింట్లతో ఉంది. టాప్ ఫేవరెట్‌గా ఐపీఎల్ ఆరంభించినా.. అనూహ్యంగా ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓడింది. ఎంతవేగంగా బౌన్స్ బ్యాక్ అవుతుందనడం పైనే ప్లే ఆఫ్ అవకాశాలు ఉంటాయి.

> కాసుల క్రికెట్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఉత్కంఠ దశకు చేరుకుంది. ఈ ఐపీఎల్ సీజన్ లీగ్ దశ సగానికి చేరుకుంది. దాదాపు అన్ని జట్లు ఏడేసి మ్యాచ్‌లు ఆడాయి. ఓవరాల్‌గా ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు ఆడుతుంది. అంటే మరో ఏడు మ్యాచ్‌లు మిగిలాయి. లీగ్ దశ సగం దాటడంతో ప్లే ఆఫ్ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. టాప్ ఫోర్‌లో చోటు కోసం జట్లు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇక్కడివరకు ఓ లెక్క.. ఇక ముందుంది మరో లెక్క అన్నట్లుగా ఐపీఎల్ లోని పది జట్లకు మారింది.

దూసుకొచ్చిన సన్‌రైజింగ్

సొంతగడ్డపై జోరు చూపిన సన్ రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాలతో ప్లే ఆఫ్ రేసులో దూసుకొచ్చింది. ఆడిన 7 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో 8 పాయింట్లతో టాప్-4లో ఉంది. లీగ్ రెండో స్టేజ్‌లో గెలుపు ట్రాక్ కొనసాగిస్తే ప్లే ఆఫ్ చేరుకోవడం ఖాయం. ఆడాల్సిన 7 మ్యాచ్‌ల్లో కనీసం 5 మ్యాచ్‌లు నెగ్గితే ఈజీ. లేదంటే సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

హాట్ రేస్.. ఒక్క ఓటమీ డేంజరే

అయిదు నుంచి 7 స్థానాల్లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్‌కు సెకండ్ స్టేజ్‌లో ప్రతి మ్యాచ్ డూ ఆర్ డై లాంటిదే. గెలిస్తేనే ప్లే ఆఫ్ రేసులో నిలుస్తారు. చెన్నై ఆరంభంలో వరుస పరాజయాలు వెక్కిరించినా సంజూ జోరుగా గెలుపు ట్రాక్‌లో పడింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలు అందుకుంది. ఇదే జోరు కొనసాగిసేనత ప్లే ఆఫ్ అవకాశాలుంటాయి. ఇక ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, మూడు పరాజయాలతో ఉన్నాయి. ప్లే ఆఫ్ రేసులో ఉండాలంటే మిగతా మ్యాచ్‌ల్లో మెరుగైన ఆటతీరు కనబరచాల్సి ఉంటుంది.

ఆ జట్లకు క్రిటికల్ స్టేజ్

ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లది క్రిటికల్ స్టేజ్. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో రెండేసి విజయాలతో దిగువన ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ రెండు జట్లు ప్లే ఆఫ్ చేరడం చాలా కష్టం. ప్లే ఆఫ్ చేరాలంటే 7 మ్యాచ్‌ల్లో కనీసం ఆరు మ్యాచ్‌ల్లో గెలవాలి. అలాగే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిన పరిస్థితి. హాట్ ఫెవరేట్‌గా దిగి తొలి మ్యాచ్‌లోనే గెలుపొందిన ముంబై ఆ తర్వాత వరుస విజయాలతో ఢీలా పడింది. లక్నోది కూడా ఇదే పరిస్థితి. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ పరిస్థితి మరీ దారుణం. ఆడిన 7 మ్యాచ్‌ల్లో ఒకే ఒక విజయంతో పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. ఇంచుమించు ప్లే ఆఫ్ రేసు నుంచి ఔటయినట్లే. అయితే కోల్‌కతా నెగ్గే మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్ల ప్లే ఆఫ్ ఆశలను గండిపడే ప్రమాదం ఉంది.

12 నుంచి 15 పాయింట్ల సాధించిన జట్లు ప్లే ఆఫ్‌కు చేరే అవకాశం ఎక్కువ. నెట్ రన్‌రేట్ కీలకపాత్ర పోషిస్తుంది. టాప్-2లో నిలిచే జట్లకు ఫైనల్ చేరేందుకు అదనపు ఛాన్స్ ఉంటుంది. సాంకేతికంగా చూస్తే ఐపీఎల్ లోని పది జట్లకూ ప్లే ఆఫ్ అవకాశాలు ఉన్నాయి. టాప్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లు నేరుగా సమీకరణాలను మార్చే అవకాశం ఉంది. మధ్యస్థ జట్లు ఒకదానితో ఒకటి ఆడే మ్యాచ్‌లు ఎలిమినేషనన తరహాలో మారనున్నాయి. దీంతో ఐపీఎల్ లీగ్ రెండో స్టేజ్ ఉత్కంఠగా మారింది. ముందంజలో ఉన్న జట్లు తమ ఆధిపత్యాన్ని కనబరుస్తాయా? లేక మధ్యలో ఉన్న జట్లు చివరి దశలో అద్భుతంగా రాణిస్తాయా? అన్నది ఆసక్తిగా మారింది.

POINTS TABLE

RANK	TEAM	P	W	L	PTS	NRR
1	PBKS	6	5	0	11	1.42
2	RR	7	5	2	10	0.79
3	RCB	6	4	2	8	1.17
4	SRH	7	4	3	8	0.82
5	CSK	7	3	4	6	0.12
6	DC	6	3	3	6	-0.13
7	GT	6	3	3	6	-0.82
8	MI	7	2	5	4	-0.74
9	LSG	7	2	5	4	-1.28
10	KKR	7	1	5	3	-0.88

డబుల్ ధమాకా
ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం	
పంజాబ్ కింగ్స్ V/S ఢిల్లీ క్యాపిటల్స్	మధ్యాహ్నం 3.30 గం.లకు
జైపూర్ మాన్‌సింగ్ స్టేడియం	
సన్‌రైజర్స్ హైదరాబాద్ V/S రాజస్థాన్ రాయల్స్	రాత్రి 7.30 గం.లకు

రాయల్స్‌పై సన్‌రైజర్స్ రిపీట్ చేసేనా?

జైపూర్: ఐపీఎల్‌లో నేడు మరో ఆసక్తికర్ పోరు జరగనుంది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడుతుంది. తమ అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించాలని ఉవ్విళ్లూరుతోంది.ముఖ్యంగా సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌పై నెగ్గిన ఆరెంజ్ ఆర్మీ... జైపూర్‌లోనూ రిపీట్ చేయాలని చేస్తోంది. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అన్ని విభాగాల్లోనూ నిలకడైన ప్రదర్శనలు ఇస్తూ అత్యుత్తమ జట్లలో ఒకటిగా నిలిచింది. వరుసగా మూడు మ్యాచ్‌లు నెగ్గింది. ముఖ్యంగా దాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌లోకి రావడం సన్‌రైజర్స్‌కు కలిసివచ్చే అంశం. ఇషాన్ కిషన్‌తో పాటు ట్రావిడ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితిష్ కుమార్ రెడ్డి పరుగుల వేటలో ఉన్నారు. పాట్ కమిన్స్ జట్టులోకి రావడంతో బౌలింగ్ మరింత పటిష్టంగా మారింది.

ఇక రాజస్థాన్ రాయల్స్‌కు వస్తే.. రెండు ఓటముల తర్వాత తిరిగి విజయాల గాడిలో పడింది. గత ఓటమికి రివేంజ్ తీర్చుకోవాలని చూస్తోంది. యువ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వీ జైశ్వాల్‌ల సంచలనాత్మక ఫామ్ బలాన్ని చేకూరుస్తోంది. అయితే మిగతా బ్యాట్స్‌మెన్ విఫలమవడం రాయల్స్‌ను ఆందోళన పరుస్తోంది. జోఫ్రా ఆర్చర్ నేతృత్వంలోని బౌలింగ్ దళం కీలక సమయాల్లో రాణించింది. లక్నో సూపర్ జెయింట్స్‌పై 40 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన రాజస్థాన్, తమ జోరును కొనసాగించగలమని ఆత్మవిశ్వాసంతో ఉంది. రెండుజట్లు మంచి ఫామ్‌లో ఉండి, పాయింట్ల పట్టికలో కీలక పాయింట్లపై కన్నేసి ఉండటంతో, జైపూర్‌లో జరిగే ఈమ్యాచ్ ఉత్కంఠరేపుతోంది.

రాజస్థాన్ రాయల్స్: యశస్వీ జైస్వాల్, ధృవ్ జురెల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్(కెప్టెన్), హెట్మైర్, ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, రవి బిష్ణోయ్, బ్రిజేష్ శర్మ, బర్గర్, సందీప్ శర్మ; **ఇంఫాక్ట్ ప్లేయర్:** వైభవ్ సూర్యవంశీ

సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్, హెడ్, ఇషాన్, క్లాసెన్, అంకిత్, నితిష్ కుమార్, కమిన్స్(కెప్టెన్), శివాంగ్, దూబే, సాకిబ్ హుస్సేన్, మలింగ; **ఇంఫాక్ట్ ప్లేయర్:** సలీల్ అరోరా

సాయి సుదర్శన్ సెంచరీ మోత

బెంగళూర్: చిన్నస్వామి స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్(58 బంతుల్లో 100) శతకంతో గర్జించాడు. గత మ్యాచ్‌లో గోల్డెన్ డక్ అయిన సుదర్శన్... ఆ కసినంతా ఆర్సీబీ బౌలర్లపై చూపెట్టాడు. ఎడాపెడా ఉతికేసిన సాయి ఈ ఐపీఎల్ సీజన్‌లో తొలి సెంచరీ, ఓవరాల్‌గా మూడోసెంచరీ సాధించాడు.తొలి ఫిఫ్టీకి 33బంతులు తీసుకున్న సాయి.. రెండో ఫిఫ్టీని 24 బంతుల్లోనే పూర్తిచేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 11ఫోర్లు, 5 సిక్స్‌లు ఉన్నాయి. సింగిల్‌తో ఖాతా మొదలు పెట్టిన సాయి... భువీ నాలుగో బంతికి బౌండరీ బాదాడు. ఇక అక్కడినుండి వేగం పెంచాడు.భువీ మరో ఓవర్లో రెండు ఫోర్లు.. రసిఖ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు.. హాజిల్‌వుడ్‌కైతే 4, 6, 4తో 14 రన్స్ ఇచ్చేసిన సాయి సుదర్శన్ షెఫర్డ్ బంతిని స్టాండ్స్‌లోకి పంపి ఫిఫ్టీ నమోదుచేశాడు. ఆ తర్వాత కృనాల్ ఓవర్లో రెండు సిక్స్‌లతో 16 రన్స్ పిండుకున్న సాయి.. ఎడాపెడా ఫోర్లు, సిక్స్‌లతో శతక్కొట్టాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(32)తో కలిసి తొలివికెట్‌కు 128రన్స్, బట్లర్(25)తో కలిసి రెండో వికెట్‌కు 32 రన్స్ అందించాడు. సాయి సుదర్శన్ తన ఇన్నింగ్స్‌తో ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 2వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. సుదర్శన్ శతకం.. ఈ ఐపీఎల్‌లో అయిదో సెంచరీ.

గుజరాత్ టైటాన్స్ 205/3 స్కోరు సాధించగా... లక్ష్య ఛేధనలో కోహ్లీ(44 బంతుల్లో 81), పడిక్కల్(27 బంతుల్లో 55) రాణించడంతో ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.

4 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి



నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి, ఏప్రిల్ 24: దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతపురోజు భారీ నష్టాల్లో ముగిసాయి. సుమారుగా నాలుగు లక్షలకోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి అయినట్లుట్రేడింగ్ ధోరణులు చెపుతున్నాయి. మూడురోజుల నష్టాల్లోనే సుమారు 8నుంచి రూ.10లక్షలకోట్లు ఆవిరి అయినట్లు డేటా స్పష్టం చేస్తోంది. బిఎస్ఇ సెన్సెక్స్ 9999.79పాయింట్లు క్షీణించి 76,664.21 పాయింట్లవద్దముగిస్తే నిఫ్టీ 50 సూచీ 275.10 పాయింట్లు క్షీణించి 23,897.95 పాయింట్ల వద్ద ముగిసింది. మూడు సెషన్లలోను సెన్సెక్స్ నిఫ్టీలు వరుసగా 3.29శాతం, 2.76శాతం చొప్పున నష్టపోయాయి. ఐటిస్టాక్స్‌లో అమ్మకాలజోరు సాగింది. అన్ని విభాగ సూచీలు కూడా ఎన్ఎస్ఇలో ప్రతికూలంగానే ముగిసాయి. ట్రేడర్లు నాలుగోత్రైమాసిక వివరాలను పరిశీలిస్తూ, మరోపక్క గ్లోబల్ ధోరణులపైనా నజర్ వేసారు. ముడిచమురు కూడా బ్యారెల్‌కు 107 డాలర్లకుపైబడింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్0.94శాతం,స్మాల్‌క్యాప్‌సూచీ 1.17శాతం క్షీణించాయి.మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1326 కంపెనీల షేర్లు పెరిగితే 2905 కంపెనీలషేర్లు క్షీణించాయి. 165 కంపెనీలషేర్లుమాత్రం యధాతథంగా కొనసాగాయి.

విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి దిగువస్థాయిలోనే ముగిసింది.94.23వద్ద ట్రేడింగ్ ముగించింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ ఐదోతేదీ సెటిల్‌మెంట్లు 0.20శాతం క్షీణించి రూ.151,450గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు రెండు డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 107.07 డాలర్లుగా కొనసాగింది. ఇక నిఫ్టీలో అయితే ఐటి సూచీ ఐదుశాతం దిగజారింది. ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్‌టెక్ సంస్థలషేర్లుకూడా క్షీణించాయి. బ్యాంకింగ్, ఆటోమొబైల్స్, ఎఫ్ఎంసిజి రంగాల్లో భారీ క్షీణతను ఎదుర్కొన్నట్లు ట్రేడర్లు వెల్లడించారు.

వారం మొత్తంగాచూస్తే సెన్సెక్స్,నిఫ్టీలు రెండూ కూడా నష్టాలే చవిచైసాయి. వచ్చేవారం కూడా కార్పొరేట్ ఫలితాలు, ముడి చమురుధరలు, భౌగోళిక ఉద్రిక్తతలు, డాలర్ రూపాయి మారకం విలువలు కూడా సెన్సెక్స్, నిఫ్టీలను ప్రభావితంచేస్తాయని ట్రేడింగ్ నిపుణులు అంచనావేస్తున్నారు.

ఒక్క యేడాదిలోనే 23.4 లక్షల కార్లు
మారుతి ఉత్పత్తి రికార్డు

ముంబయి, ఏప్రిల్ 24: భారత ఆటోమొబైల్ రంగంలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ రికార్డుసాధించింది. ప్రతి 14 నిమిషాలకు ఒక కారును ఉత్పత్తి చేస్తూ కొత్త రికార్డును నెలకొల్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఏకంగా 23.4 లక్షల కార్లను ఉత్పత్తి చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో డిజైర్, ఫ్రాంక్స్, స్విఫ్ట్, ఎర్టిగా, బాలెనో మోడల్స్ అత్యధికంగా ఉత్పత్తి అయ్యాయి. ఈ ఐదు మోడళ్లలో ప్రతి ఒక్కటీ 2 లక్షలకు పైగా యూనిట్లుగా తయారయ్యాయి. సుజుకి మోటార్ కార్పొరేషన్‌కు చెందిన ప్రపంచవ్యాప్త తయారీ కేంద్రాలలో కూడా ఈ స్థాయి ఉత్పత్తిని సాధించిన ఏకైక కంపెనీగా మారుతి సుజుకి నిలిచింది. ఈ అద్భుత రికార్డుపై మారుతి సుజుకి ఎండీ, సీఈఓ హిసాషి తకేయుచి స్పందించారు. ఒకే దేశంలో ఇంత పెద్ద సంఖ్యలో వాహనాలు తయారు చేయడం మాకు గర్వకారణం. నాలుగున్నర దశాబ్దాలుగా మేం నిర్మించిన ఆటోమొబైల్ పర్యావరణ వ్యవస్థ, మా ఉద్యోగులు, భాగస్వాముల సమష్టి కృషి, ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ 2.0 వంటి విధానాల వల్లే ఇది సాధ్యమైందని ఆయన వివరించారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని సుమారు 40 లక్షల యూనిట్లకు పెంచాలని, భారతదేశాన్ని కీలకమైన ఎగుమతి హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తకేయుచి తెలిపారు. ఈ విజయం మారుతి సుజుకి పటిష్ఠమైన సరఫరా వ్యవస్థ, డీలర్ నెట్‌వర్క్‌కు నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు.

దేశంలో చెలామణిలో రూ.41.6 లక్షల కోట్ల కరెన్సీ

ఎస్‌బిఐ రీసెర్చి నివేదిక

ముంబయి, ఏప్రిల్ 24: దేశంలో చెలామణిలో ఉన్న కరెన్సీ ఈ ఏడాది 11.9శాతం పెరిగి రూ.41.6 లక్షల కోట్లకు చేరిందని ఎస్‌బిఐ రీసెర్చి నివేదిక ప్రస్తావించింది. 2016లో పెద్దనోట్ల రద్దునుంచి శరవేగంగా కరెన్సీ చెలామణి పెరిగిందని నిర్ధారించింది. అలాగే డిజిటల్ చెల్లింపులు కూడా పెరిగాయి. యుపిఐ లావాదేవీల విలువలు 20.6 శాతం పెరిగి రూ.314 లక్షలకోట్లకు చేరాయి. లావాదేవీల సంఖ్య పరంగా కూడా 30శాతంపెరిగి 241.6 బిలియన్ లావాదేవీలు జరిగినట్లు వెల్లడించింది. యుపిఐల్లో ఎక్కువగా చిన్న మొత్తాల లావాదేవీలే అధికంగా న్నాయి. మొత్తం 86శాతం యుపిఐ లావాదేవీల్లో ఇవే ఉన్నాయి. పర్సన్‌టు మర్చంట్ అంటే పీ2ఎం 60శాతంగా ఉన్నాయి. అలాగే 500 లోపు అలాగే వ్యక్తులుక స్టమర్లు తమవద్ద కొంత నగదును కూడా స్థిరంగా ఉంచుకుంటున్నారు. తలసరి ఆదాయం తేడా కూడా 2024లో 1804నుంచి ప్రస్తుతం 9127కి పెరిగింది. ఎక్కువ మొత్తం ఉన్న కరెన్సీనోట్ల లావాదేవీలే 86శాతం వరకూ ఉన్నట్లు ఎస్‌బిఐ రీసెర్చి చేసింది. రూ.100 నోట్లు 2025లో 6.2శాతం ఉంటే ఈఏడాది మార్చి చివరినాటికి 8.2శాతానికి చెలామణీలో పెరిగింది. ఇక సెంట్రల్‌బ్యాంకు డిజిటల్ కరెన్సీ సిబిడిసి కూడా తొలిదశలోనే ఉంది. చెలామణి కేవలం రూ.1016 కోట్లుమాత్రమే ఉంది. మొత్తం చెలామణిలో ఉన్న కరెన్సీతో పోలిస్తే 0.02శాతం మాత్రమే. డిజిటల్ చెల్లింపులు శరవేగంగా విస్తరించినప్పటికీ నగదు నిల్వల వ్యవస్థ అనేది భారత ఆర్థిక వ్యవస్థకు కీలకంగానే మారింది.

భారత్, న్యూజిలాండ్ మధ్య
27న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: భారత్ న్యూజిలాండ్‌లమధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఇరువైపులా ప్రతినిధులు ప్రకటించారు. వాణిజ్య సంబంధాలు పెరగడంతోపాటుమరింతగా మార్కెట్లకు చేరువయ్యేందుకు ఈ వాణిజ్య ఒప్పందం తోడవుతుందని న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్ వెల్లడించారు. భారత్‌తో మేం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈనెల 27వ తేదీ సోమవారం సంతకాలు చేయనున్నట్లు తెలిపారు. న్యూజిలాండ్ ఎగుమతిదారులకు మెరైన్ జెట్ వ్యవస్థలు 70 దేశాలకు ఎగుమతిచేసేందుకు కూడా వీలవుతుందని ఆయన తెలిపారు.

ఈ ఒప్పందం వల్ల వాణిజ్యపరమైన అడ్డంకులన్నింటినీ అధిగమించడంతోపాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం మరింత పెరుగుతుందని అన్నారు. బిజినెస్ కార్యకలాపాలు పెరగడంతోపాటు ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని అన్నారు. ఎక్కువ వేతనాలతో మరిన్ని ఉపాధి కొలువులు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఎఫ్టీయేతో మరిన్ని అవకాశాలు, వాణిజ్య సంబంధాలు పటిష్టం అవుతాయన్నారు.

ఈనెల తొలివారంలోనే న్యాయపరంగా అన్నింటినీ పరిశీలన పూర్తిచేసారు. ఈనెల 27వ తేదీ న్యూజిలాండ్ ప్రతినిధి బృందంతోపాటు వాణిజ్య పెట్టుబడుల మంత్రి టాడ్ మెక్‌క్లే కూడా ఉంటారు. భౌగోళిక ఉద్రిక్తతలు ఒపక్క ఎక్కువ ఉన్నప్పటికీ వాణిజ్య ఒప్పందం ఖరారు అవుతుండటం గొప్ప విశేషమని, రెండు దేశాలకు అందివచ్చిన మంచి అవకాశంగా చెప్పారు. మెక్‌క్లే ఎఫ్‌టిఎకారణంగా న్యూజిలాండ్‌కు పార్లమెంటరీ ఒప్పంద పరిశీలన వీలవుతుందని దీనివల్ల రెండుదేశాలు కూడా ఎఫ్టీయేను స్క్రూటినీ చేసుకుంటాయని అన్నారు.

703.308 బిలియన్ డాలర్లకు పెరిగిన రిజర్వులు
విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

ముంబయి, ఏప్రిల్ 24:భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళలాడింది. ఈనెల 17వతేదీతో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ నిల్వలు 2.362 బిలియన్ డాలర్లుపెరిగి 703.308 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది అంతకుముందు వారంలో కూడా విదేశీ కరెన్సీ 3.825 బిలియన్ డాలర్లుపెరిగి 700.946 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీతోముగిసిన వారంలో ఒక్కసారిగా ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి పెరిగాయి. తొలిసారిగా ఈ ఏడాది 728.494 బిలియన్ డాలర్లవరకూ వచ్చాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలతో రానురాను క్షీణించాయి. ఫిబ్రవరి 28వ తేదీనుంచి ఇరాన్, అమెరికా ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీనివల్ల భారత రూపాయిపైనా భారంపడింది. దిగుమతులకు డాలర్ల చెల్లింపులు పెరిగి అటు డాలర్ పటిష్టం కావడం, ఇటు రూపాయి క్షీణించడం వంటివి జరిగాయి. ఇక ఈ వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులపరంగా చూస్తే 1.481 బిలియన్ డాలర్లుపెరిగి 557.463 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు అంటే యూరో, పౌండ్, యెన్ వంటి డాలరేతర ఆస్తుల మారకం విలువల్లో ఉన్న తేడాలను కరెన్సీ ఆస్తులుగా గుర్తిస్తారు. ఇక బంగారం రిజర్వులు 790 మిలియన్ డాలర్లుపెరిగి 122.133 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ అంటే ఎస్డీఆర్‌లు కూడా 78 మిలియన్ డాలర్లుపెరిగి 18.841 బిలియన్ డాలర్లకు చేరాయి.

మెటాలో 8వేలమందికి ఉద్వాసన

కాలిఫోర్నియా, ఏప్రిల్24: సోషల్ మీడియా దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా మరోసారి భారీ లేఆఫ్స్ తప్పవని ప్రకటించింది. మే 20న తమ ఉద్యోగుల్లో 10 శాతం మంది దాదాపు 8వేల మందిని తొలగించనున్నట్లు ప్రకటించింది.ప్రస్తుతం ఖాళీగా ఉన్న 6వేల పోస్టులను కూడా ఇకపై భర్తీ చేయబోమని వెల్లడించింది. కంపెనీ చీఫ్ పీపుల్ ఆఫీసర్ జానెల్ గేల్ ఉద్యోగులకు ఒక మెమో పంపారు. వాస్తవానికి ఈ లేఆఫ్స్ ప్రణాళికకు సంబంధించిన వివరాలు మీడియాకు లీక్ కావడంతో, తాము ముందుగానే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు ఆమె తెలిపారు. కంపెనీని మరింత సమర్థవంతంగా నడపడం, ఇతర పెట్టుబడులను భర్తీ చేసుకోవడం కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకుంటున్నట్లు వివరించారు. తొలగింపునకు గురయ్యే ఉద్యోగులకు అండగా ఉంటామని, వారికి భారీ సివరెన్స్ ప్యాకేజీ అందిస్తామని మెటా హామీ ఇచ్చింది. అమెరికాలోని ఉద్యోగులకు 16 వారాల బేసిక్ వేతనంతో పాటు, ప్రతి ఏడాది సర్వీస్‌కు రెండు వారాల చొప్పున అదనపు వేతనం, 18 నెలల పాటు ఆరోగ్య బీమా అందిస్తామని తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ భారీగా పెట్టుబడులు పెడుతున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడింది. కంపెనీని ఏఐ టెక్నాలజీ చుట్టూ పునర్నిర్మించే ప్రయత్నాల్లో భాగంగానే ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయని టెక్‌నిపుణుల అంచనా. వచ్చే మే 20న ప్రభావిత ఉద్యోగులందరికీ వారి వర్క్, వ్యక్తిగత ఈమెయిళ్లకు సమాచారం అందుతుందని కంపెనీ స్పష్టం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.